నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గురువారం | 24 ఆగస్టు 2017 | హైదరాబాద్ | సంపుటి 10 | సంచిక 295 | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : తదియ రా. 9.30, నక్షత్రం : ఉత్తర సా. 4.01, వర్జ్యం రా. 12.38 నుంచి రా.2.16 వరకు, రాహుకాలం: మ. 1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ. 9.59 నుంచి 10.50 వరకు, తిరిగి మ.3.05 నుంచి 3.57 వరకు సూర్యోదయం: ఉ. 6.04 గం; సూర్యాస్తమయం: సా. 6.33 గం.

పట్టాలు తప్పుతున్న మోడీ రైలు

వరుసగా రైలు ప్రమాదాలు - రాజీనామా చేస్తానన్న సురేష్ ప్రభు

అంగీకరించని నరేంద్ర మోడీ - రైల్వే బోర్డు చైర్మన్ అశోక్ రాజీనామాకు మాత్రం ఓకే

కొత్త చైర్మన్‌గా అశ్వని లోహని

- నాలుగు రోజుల్లో రెండు రైలు ప్రమాదాలు
- ఉత్తర ప్రదేశ్‌లో మరొక రైలు ప్రమాదం
- యూపీలో పట్టాలు తప్పిన రైలు • 70 మందికి పైగా గాయాలు • సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ దళాలు
- రాజీనామా చేసిన రైల్వే బోర్డు చైర్మన్ అశోక్ మిత్తల్
- వెంటనే ఆమోదించిన రైల్వే మంత్రిత్వశాఖ
- తానూ రాజీనామా చేస్తానన్న సురేష్ ప్రభు
- ససేమిరా అన్న ప్రధాని నరేంద్ర మోడీ







న్యూఢిల్లీ : వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల పట్ల రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభు కలత చెందారు. ప్రమాదాలకు బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమ య్యారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలి శారు. రాజీనామా చేయాలనుకుంటున్నానని ఈ సందర్భంగా ప్రధానికి ఆయన తెలిపారు. అయితే, అలాంటి నిర్ణయం తీసుకోవద్దని, వేచి చూడాలని ఆయనకు మోడీ సూచించారు. అనం తరం సురేష్ ప్రభు మీడియాతో మాట్లాడుతూ, రైలు ప్రమాదాలు ఎంతో దురదృష్టకరమని, తనకు ఎంతో బాధను కలిగించాయని చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లో కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండు రైలు ప్రమాదాలు సంభవించిన సంగతి తెలిసిందే. రైల్వే బోర్డు చైర్మన్ అశోక్ మిత్తల్ తన రాజీనామా లేఖను బుధవారం రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభుకు సమర్పించినట్లు తెలుస్తోంది. ఇటీవల జరుగుతున్న రైలు ప్రమాద ఘటనలే ఆయన రాజీనా మాకు కారణమని సమాచారం. ముఖ్యంగా బుధవారం తెల్లవారు జామున జరిగిన కైఫీయత్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం, నాలుగు రోజుల క్రితం జరిగిన ముజఫర్ నగర్ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదాల కారణంగా అశోక్ మిత్తల్ రాజీనామా చేసినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ రెండు ప్రమాదాల్లోనూ దాదాపు 95 మం ది మరణించారు. ఈ రెండు ప్రమాదాల్లోనూ విచారణ

మిగతా 6లో

ఉత్తర ప్రదేశ్‌లో మరో రైలు ప్రమాదం

70 మందికి పైగా గాయాలు - సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ దళాలు

6లో

ఒబిసి క్రీమీ లేయర్

రూ.8 లక్షలకు పెంపు

- ఇతర వెనుకబడిన తరగతుల ఉప వర్గీకరణపై కమిషన్ • బ్యాంకుల ఏకీకరణకు కార్యాచరణ
- విద్యా, ఉద్యోగాల్లో బెనిఫిట్స్ • కేబినెట్‌లో నిర్ణయం • వెల్లడించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ
- కొత్తగా నియమించబోయే కమిషన్ సిఫార్సుల ఆధారంగా కీలక నిర్ణయం తీసుకోనున్న మోడీ సర్కారు



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం ఓబీసీలపై ప్రభుత్వం దృష్టిసారించారు. కేంద్రంలో ఓబీసీల విద్యా, ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్లు అమలుపై కసరత్తు చేస్తున్నది, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీ) ఉపవర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరే ఓబీసీ నిరుద్యోగులకు ఉపవర్గీ కరణ వల్ల మేలు జరిగే అవకాశం ఉంది. ఓబీసీలో ఉన్న వివిధ కులాలకు అందాల్సిన బెనిఫిట్స్ను కొత్తగా నియమిం చబోయే కమిషన్ అంచనా వేయనున్నది. ఓబీసీ ఉప వర్గీకరణపై కమిషన్ ఏర్పాటు చేయాలని ఇవాళ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. ఆర్టికల్ 340 ప్రకారం ఉపవర్గీ కరణపై కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ చైర్మ న్‌ను నియమించిన తర్వాత 12 వారాల్లోగా దానిపై రిపోర్ట్ అందజేస్తారన్నారు. 11 రాష్ట్రాలు ఇప్పటికే ఓబీసీ ఉపవ ర్గీకరణ చేశాయన్నారు. ఉపవర్గీకరణ వల్ల అన్ని కులాలకు సమాంతరంగా లబ్ధి చేకూరుతుందన్నారు.

బ్యాంకుల ఏకీకరణకు కార్యాచరణ : ప్రభుత్వం రంగ బ్యాంకుల ఏకీకరణకు కార్యాచరణ చేపట్టినట్లు మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. ఏకీకరణకు సంబంధించిన ప్రక్రియలను చేపట్టేందుకు బ్యాంకులకు అనుమతి ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. సెబీ రూల్స్, చట్టానికి లోబడి బ్యాంకులు నిర్ణయం తీసుకుంటాయన్నారు. ఏకీకరణ

మిగతా 6లో



తెలంగాణలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన అఖిలపక్ష నేతలు

6లో

రెండు వారాల్లో రూ. 200 నోట్లు



• వెల్లడించిన ఆర్‌బీఐ

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

వివాదరహిత భూరికార్డులు

వివాదాల శాశ్వత పరిష్కారమే లక్ష్యం : కేసీఆర్

- భూ రికార్డులను ప్రక్షాళన చేయాలి • రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్లు పారదర్శంగా ఉండాలె • రికార్డులు సరిగ్గాఉంటే సమర్థవంతంగా పెట్టుబడి పథకం అమలు
- సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పర్యవేక్షణ • వచ్చే నెల 1 నుంచి 9 వరకు గ్రామ రైతు సమితుల ఏర్పాటు • 10 నుంచి 15 వరకు రైతు సమన్వయ సమితుల సదస్సులు • 15 నుంచి డిసెంబర్ వరకు రెవెన్యూ గ్రామం యూనిట్‌గా భూ రికార్డుల ప్రక్షాళన • అధికారులంతా విధిగా పాల్గొనాలి • ప్రజలు సహకరిస్తే భవిష్యత్తులో ఎటువంటి భూసమస్యలూ ఉండబోవు • సీఎం కే చంద్రశేఖరరావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా రాష్ట్రంలో భూ రికార్డులను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆదేశించారు. భూమి రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్ విధానం అత్యంత పారదర్శకంగా, సరళంగా ఉండాలని సూచించారు. భూ రికార్డుల ప్రక్షాళన, రిజిస్ట్రేషన్ల విధానంలో మార్పులు, భూ రికార్డుల నిర్వహణ, సమగ్ర భూ సర్వే నిర్వహణ తదితర అంశాలపై ప్రగతి భవన్ లో బుధవారంనాడు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జోగు రామన్న, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కార్పొరేషన్ల చైర్మన్లు భూమ్ రెడ్డి, కిషన్ రావు, సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్ రావు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు రాజీవ్ శర్మ, రమణా చారి, సీనియర్ అధికారులు బిఆర్ మీనా, బిపి ఆచార్య, పార్థసారథి, జగన్ మోహన్, ఎస్ నర్సింగ్ రావు, శాంతి కుమారి, వెంకట్రాం రెడ్డి, స్మితా సభర్వాల్, వాకాటి కరుణ, ప్రియదర్శిని, నదీమ్ అహ్మద్, భూపాల్ రెడ్డి, కలెక్టర్లు

మిగతా 6లో

వెల్లువెత్తిన ఓటరు

నంద్యాలలో రికార్డు స్థాయి పోలింగ్

- నంద్యాల ఉప ఎన్నికలలో 82 శాతం పోలింగ్ నమోదు
- చిన్న చిన్న ఘటనలు మినహా అంతా ప్రశాంతమే • రీ పోలింగ్ ఎక్కడా లేదు • పోలీసులు పెట్టిన కేసులపై చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్



హైదరాబాద్: నంద్యాల ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసిందని ఎలక్షన్ చీఫ్ భన్వర్‌లాల్ తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అత్యధికంగా పోలింగ్ నమోదైందని తెలిపారు. సా. 5 గంటల వరకు 77.66 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. 81 శాతం పోలింగ్ దాటే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తెలిపారు. గట్టి బందోబస్తు వల్ల ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేశామన్నారు. 28న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆయన మీడియాకు వివరించారు. 28న మధ్యాహ్నం కల్లా ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గవ్యాప్తంగా సాయంత్ర 5 గంటల వరకు 76 శాతానికి పైగా ఓటింగ్ నమోదయిందని సీఈసీ భన్వర్‌లాల్ చెప్పారు. ఆరు గంటల తర్వాత కూడా క్యూలైన్లలో నిల్చున్న వారికి ఓటు వేసే అవకాశం ఉంటుందికాబట్టి మొత్తం పోలింగ్ శాతం 82 శాతానికి చేరువ కావచ్చన్నారు. గడిచిన రెండు దశాబ్ధాల కాలంలో ఇది రికార్డు పోలింగ్ శాతమని ఆయన పేర్కొన్నారు.

సమస్యలను నివారించాం : సాధారణంగా పోలింగ్ రోజున

మిగతా 6లో

అంతే ఇంతే!



సార్, ఈలోపు మరో రైలు ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడాలి !

గాంధీ ఆసుపత్రిలో నరసింహన్‌కు చికిత్స



6లో

- ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకున్న తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ • ఓపీ విభాగానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు • సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంస
- చెప్పిన మాట నిలబెట్టుకున్న నరసింహన్ • పేదలకు ప్రభుత్వ వైద్యంపై భరోసానిచ్చిన గవర్నర్

పట్టణాభివృద్ధికి మహిళా సాయం

- అభివృద్ధిలో మహిళలు మరింతగా ముందడుగు వేయాలి • చెత్తను వేరు చేయడంలో వారిదే కీలక పాత్ర
- మహిళ పాత్రను పెంచేందుకు ప్రభుత్వం కృషి
- మెప్మా కింద మరింత చేయూతనిస్తామన్న కేటీఆర్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణాలో పట్టణాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో మహిళల పాత్రను మరింత పెంచేందుకు సర్కార్ నిర్ణయించిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. పట్టణాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళల పాత్రను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. బుధవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఉద్యోగులతో మంత్రి కేటీఆర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మెప్మా సంస్థ కింద పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లు, కమ్యూనిటీ ఆఫీసర్ల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.మెప్మా సంస్థ ద్వారా ఎలాంటి

మిగతా 6లో



సూర్య
హైదరాబాద్
గురువారం
24 ఆగస్టు 2017

మెరుగైన పని సామర్థ్యంతోనే ఉత్తమ ఫలితాలు : సోమారపు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మెరుగైన పనితీరు కనబరిచిన కార్మికులకు తప్పని సరిగా గుర్తింపు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. బుధవారం కళాభవన్‌లో జరిగిన హై మైలేజ్ అవార్డుల ప్రధానోత్సవంలో సంస్థ ఎండీ జీవి.రమణారావుతో కలిసి ఆయన మెకానిక్‌లకు, సూపర్ వైజర్లకు ప్రోత్సాహిక బహుమతుల్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమారపు మాట్లాడుతూ ఇంజన్ ఆయిల్ నిర్దేశించిన మైలేజీలో మార్చడం, ఎయిర్ క్లీనర్ మెయింటెనెన్స్, కూలింగ్ సిస్టమ్, ఫిల్టర్స్‌ను మార్చడం వంటి చర్యలను క్రమం తప్పకుండా చేయడంతోనే బస్సు ఇంజన్ జీవిత కాలం మెరుగుపడిందని చెప్పారు. మేజర్ ఓవర్ హాలింగ్ చేయకుండా అశోక్ లేలాండ్‌కు చెందిన 808 బస్సుల మైలేజ్ జీవిత కాలంను 10లక్షల నుంచి 12 లక్షల వరకు పెంచడం కార్మికుల కృషి ఫలితమే అని అభినందించారు. పని సామర్థ్యంతో బస్సుల మైలేజ్‌ను పెంచడంలో ప్రధానంగా మెకానిక్‌లు, శ్రామికులు, ఆర్టిజన్స్‌లు, సూపర్‌వైజర్ల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. సంస్థలో నడుపుతున్న 8600 బస్సుల్లో అధిక మొత్తం అశోక్ లేలాండ్ బస్సులే ఉండటం ప్రధానంగా చెప్పుకోవచ్చని అన్నారు. కార్మిక సిబ్బంది సమిష్టి కృషితోనే సంస్థ బలోపేతం అవుతుందని ఆయన చెప్పారు. సంస్థ ప్రగతికి కార్మికుల సహకారం ఎంతైనా అవసరమని ఎండీ రమణారావు అన్నారు. ఆయా రీజియన్ల స్థాయిలో తీసుకున్న చర్యల వల్ల బస్సు ఇంజన్‌లు హై మైలే జ్ సాధించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, అశోక్ లేలాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు. సభానంతరం ఆయా రీజియన్లలోని డిపోల వారీగా హై మైలేజ్ అవార్డులను ప్రధానం చేశారు.



నంద్యాలలో రికార్డు పోలింగ్

- అక్కడక్కడ ఘర్షణలు
- టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ
- మొత్తం 5గంటల సమయానికి 77.66 శాతం పోలింగ్
- పోలింగ్ ముగిసే సమయానికి 80 శాతం పోలింగ్

నంద్యాల, మేజర్‌న్యూస్: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ముగిసింది. అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నంద్యాలలో గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైంది. ఈ సాయంత్రం 5గంటల సమయానికి మొత్తం 77.66 శాతం పోలింగ్ నమోదైనట్టు సమాచారం. నంద్యాల రూరల్, గోస్పాడు మండలాల్లో అత్యధికంగా పోలింగ్ నమోదైంది. నంద్యాల అర్బన్‌లోనూ 70శాతం వరకు పోలింగ్ నమోదైనట్టు తెలుస్తోంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఇప్పటికే క్యూలైన్లలో వేచి ఉన్నవారికి ఓటుసేందుకు అనుతించారు. దీంతో మొత్తం పోలింగ్ 80శాతానికి పైగా ఉండవచ్చని భావిస్తున్నారు.

ఇరు వర్గాల ఘర్షణ: నంద్యాలలోని ఏడో వార్డు ఎన్టీఆర్ షాదీఖానా వద్ద దొంగ ఓట్లు వేస్తున్నా రంటూ వైసీపీ నేతలు ఫిర్యాదు చేయడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో టీడీపీ నుంచి ఏవీ సుబ్బారెడ్డి, భూమా నాగిరెడ్డి కుమార్తె కుమార్తె మౌనిక, అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి అక్కడకు చేరుకున్నారు. అలాగే వైసీపీ అభ్యర్థి సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి అక్కడకు రావడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రాయలసీమ రేంజ్ ఐజీ ఇక్బాల్ అక్కడకు చేరుకొని పరిస్థితిని అదుపుచేసేందుకు ప్రయత్నించారు. దాదాపు అరగంట పాటు హైడ్రామా కొనసాగింది. అలాగే బొగ్గు కాలనీలోనూ ఇరు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. భారీగా పోలీసు బలగాలను పహారా ఉంచడంతో మొత్తమ్మీద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండానే పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పోటెత్తారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఓటర్లలో చెతన్యం విరబూసిందనే చెప్పాలి. ఈ సాయంత్రం 5 గంటల వరకే 77.66 శాతం పోలింగ్ నమోదైన నేపథ్యంలో మొత్తం పోలింగ్ సుమారు 80శాతానికి పైగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా అధికారులు



పర్యవేక్షించారు. దీన్ని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. ఈ ఎన్నికను సీఈసీ కూడా పర్యవేక్షించింది. నియోజకవర్గంలో సుమారు 80 నుంచి 90 వరకు పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకంగా ఉండటంతో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పారా మిలటరీ బలగాలతో భద్రతను ఏర్పాటుచేశారు. నంద్యాల నియోజకవర్గంలో 25 పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యాత్మకంగా ఉండటంతో కేంద్ర బలగాలను రంగంలోకి దించి భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రత్యేకంగా నియోజకవర్గాన్ని 20 సెక్టార్లుగా విభజించి తహశీల్దారు స్థాయి వ్యక్తులతో సెక్టోరియల్ అధికారులను ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నారు. ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించాలన్న ప్రధాన రాజకీయ పార్టీల ప్రయత్నం ఫలించినట్టు కనబడుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు 1,57,401 ఓట్లు పోలైనట్టు అధికారులు వెల్లడించారు. ఈ నెల 28న ఫలితం వెల్లడి కానుంది

భూమా, శిల్పా కుటుంబ సభ్యుల ఘర్షణ.. రంగంలోకి పోలీసులు

నంద్యాలలో పోలింగ్ ముగిసింది. మధ్యాహ్నం వరకు నియోజకవర్గం వ్యాప్తంగా సాఫీగా సాగిన పోలింగ్ ఆ తరువాత కొన్ని చోట్ల టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మరోవైపు పోలింగ్ ముగిసిన తరువాత ఆత్మకూరు బస్టాండ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన అభ్యర్థులైన భూమా, శిల్పా కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. శిల్పా చక్రపాణిరెడ్డి, ఆయన కుమారుడు రవి, భూమా జగత్, మౌనిక మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేస్తున్నారు.

పోలింగ్ బూత్‌లోకి అనుచరులతో వెళ్లేందుకు శిల్పా ప్రయత్నం

నంద్యాల ఉపఎన్నిక ఇవాళ ఉదయం 7గంటల నుంచి ప్రారంభమైంది. అయితే చిన్నపాటి ఘటనలు మినహా ఇప్పటి వరకూ పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది. ఇరు పార్టీల అభ్యర్థుల అనుచరులు, కుటుంబీకులు దగ్గరుండి మరీ పోలింగ్ బూత్లను పరిశీలిస్తున్నారు. అయితే కొత్తపల్లిలోని బూత్‌లో దొంగ ఓటు వేసేందుకు ఓ వ్యక్తి ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు బూత్‌లోపలికెళ్లి అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉంటే నంద్యాల బస్టాండ్ దగ్గర బాలికల పాఠశాల పోలింగ్ బూత్‌లోకి తన అనుచరులతో వెళ్లేందుకు వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ప్రయత్నించారు. అయితే పోలీసులు అడ్డుకున్నారు. అనుచరులను అనుమతించేది లేదు అభ్యర్థిని మాత్రమే అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో శిల్పా మాత్రమే లోపలికి వెళ్లారు. బూత్‌లో పోలింగ్‌ను పరిశీలించిన అనంతరం తిరిగొచ్చేశారు.

టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ, పలువురికి గాయాలు

నంద్యాల గాంధీనగర్ పోలింగ్ బూత్ దగ్గర టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ నెలకొంది. తుది దశకు చేరుకునే సమయంలో ఈ ఘర్షణ చోటు చేసుకుంది. అయితే స్థానికులు మాత్రం ఇక్కడ ఏమీ జరగలేదని, పక్కన ఉన్న 30వ వార్డు పోలింగ్ బూత్ వద్ద జరిగి ఉండవచ్చునని, వాటర్లను పోలింగ్ బూత్‌కు తీసుకువెళ్లే విషయంలో జరిగి ఉండవచ్చునని చెబుతున్నారు. గాంధీనగర్‌లో ఏం జరగలేదని, ఊరికే ప్రచారం చేస్తున్నారని స్థానికులు తెలిపారు. కానీ ఆ సమయానికి గాంధీనగర్ పోలింగ్ బూత్ వద్ద పరిస్థితి ప్రశాంతంగానే కనిపించింది. అయితే టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరుగుతుందని ప్రచారం జరగడంతో స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐదు గంటల సమయానికి 75 శాతానికి పైగా పోలింగ్ నమోదు అయినట్లు సమాచారం. ఆరుగంటలకు పోలింగ్ ముగుస్తుంది. పోలింగ్ ముగిసే సమయానికి 80 శాతం పోలింగ్ జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా 6గంటలకు క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతి ఉంది.

రీడిజైన్ పేరిట భారీగా అంచనాల పెంపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాళేశ్వరం ప్రాజెక్టుపై అనేక అనుమానాలున్నాయని టీ-పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క అన్నారు. రీడిజైనింగ్ పేరుతో అంచనాలు భారీగా పెంచుతున్నారని ఆయన తెలిపారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ నేతల అరెస్టులను ఖండిస్తున్నామని ఆయన చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులపై టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు తమ అభిప్రాయాలను చెప్పుకునే స్వేచ్ఛలేకుండా పోయిందని భట్టివిక్రమార్క విమర్శించారు.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన : తమ్మినేని



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ పాలనపై పోరాటం చేసేందుకు టీమాస్ ఫోరం ఏర్పాటు చేశామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. కేసీఆర్‌పై విడివిడిగా పోరాటం చేయలేమని, బలమైన ప్రతిపక్షం ఏర్పాటు దిశగా యోచిస్తున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో విసుగెత్తిన ప్రజలే బలమైన ప్రతిపక్షంగా మారే రోజు దగ్గరలో ఉందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్ విఫలమయ్యారని ఆయన ధ్వజమెత్తారు. సామాజిక తెలంగాణ కోసం టీ మాస్ ఫోరం పోరాటం చేస్తుందని తమ్మినేని వీరభద్రం చెప్పారు.

ప్రజాభిప్రాయ సేకరణ పేరిట బలప్రదర్శనా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో టీఆర్ఎస్ బలప్రదర్శనకు దిగడం దురదృష్టకరమని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. పర్యావరణ అంశాలపై అభిప్రాయాలు తీసుకోకుండా ప్రతిపక్షాలను విమర్శించడమే అధికారపార్టీ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.10 లక్షలు అదనంగా ఇవ్వాలని కోరారు. బాధితులతో బలవంతంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రభుత్వం నిర్వాసితుల నష్టపరిహారాన్ని తగ్గిస్తోందన్నారు. . ఇది చాలా దారుణమన్నారు. కాంట్రాక్టర్లకు అంచనాలు పెంచుతున్న సర్కార్‌కు రైతులకు డబ్బులివ్వడానికి మాత్రం మనసు రావడం లేదని జీవన్‌రెడ్డి విమర్శించారు. త్రిపుల్ తలాక్‌కు పూర్తిగా వ్యతిరేకమైన తీర్పు కాదని జీవన్ రెడ్డి అన్నారు. తీర్పు ఇచ్చిన జడ్జిల మధ్యే భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రధాన న్యాయమూర్తే భిన్నంగా స్పందించారని ఆయన తెలిపారు. కామన్ సివిల్ కోడ్ అంత సులభం కాదని ఆయన చెప్పారు.

బీజేపీలోనే కొనసాగుతా : మంత్రి కామినేని



అమరావతి, మేజర్‌న్యూస్: తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఆంధ్రప్రదేశ్ వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఖండించారు. తనకు పార్టీ మారే యోచన లేదని చివరి వరకు బీజేపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి స్థాయికి ఎదడగానికి బీజేపీ, వెంకయ్యనాయుడు కూడా ప్రోత్సహించారని పేర్కొన్నారు. తన గెలుపు కోసం టీడీపీతో పాటు పవన్‌కల్యాణ్ కూడా కృషి చేశారని కామినేని శ్రీనివాస్ తెలిపారు. మంత్రి కామినేని శ్రీనివాస్ భాజపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో ఆయన టీడీపీ తరపునే పోటీ చేయనున్నారని వార్త హల్‌చల్ చేస్తోంది. దీనిపై మంత్రి స్పందిస్తూ ఆ ప్రచారానికి తెరదించారు.

తెలుగు రాష్ట్రాలలో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాలలోని లక్షలాది ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. తెలంగాణాలో 1.20 లక్షలు, ఆంధ్రప్రదేశ్ లో 1.50 ఉద్యోగాలు భర్తీ చేయాలనీ, ఏపీ లో ప్రశ్నల లీకేజీ, మాస్ కాపీయింగ్ పై నిరుద్యోగులకు న్యాయం చేయాలనే తదితర డిమాండ్లతో వందలాది మంది నిరుద్యోగులు బుధవారం ఏపీపీయస్సీని ముట్టడించారు. ఈ నేపథ్యంలో మొజంజాహి మార్కెట్ నుండి నాంపల్లి వరకు పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేసి రోడ్డుపై కనబడ్డ ప్రతి నిరుద్యోగిని అరెస్టు చేశారు. చివరకు బి.జె.పి ఆఫీసు, గాంధీభవన్‌లో తలదాచుకున్న నిరుద్యోగులను కూడా బలవంతంగా లోపలినుంచి ఈడ్చుకొచ్చి పోలీస్ వాహనాల్లో నెట్టేశారు. వందలాది మంది నిరుద్యోగులను బేగం బజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్ సంయుక్తాద్వర్యంలో నిర్వహించిన ముట్టడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఈ సందర్భంగా పోలిసుల దురుసు ప్రవర్తనపై అగ్రహం వ్యక్తం చేసూ...తఈ వ్యవహారం పై పోలీస్ కమిషనర్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీసులకు, నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ కు మద్య తీవ్ర తోపులాట వాగ్వాదం జరిగింది. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలు పరిష్కరించి, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేయాల్సిందిగా కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.మల్లేష్ యాదవ్, , బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వేముల రామకృష్ణ, గంగనబోయిన రాంబాబు, సి.రాజేందర్, రాంచందర్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి, నజీర్‌లతో పాటు రెండు రాష్ట్రాల నిరుద్యోగులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు బహుమతుల ప్రదానం

- అందజేసిన డీజీపి సాంబశివరావు
- పోలీసు ఉన్నతాధికారుల సమావేశం

విజయవాడ, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పరిస్థితులపై డీజీపీ నందూరి సాంబశివరావు పోలీసు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారంనాడు మంగళగిరి నూతన డి.జి.పి క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో డీజీపీ నందూరి సాంబశివరావు పాల్గొన్నారు. తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికార్లకు, సిబ్బందికి ఆయన అవార్డులు ప్రధానం చేశారు. మొదటిది బహుమతిగా గుంటూరు జిల్లా భట్టిప్రోలులో అపహరణ గురయిన బాలిక కేసును చేధించడంలో ప్రతిభ కనభరచిన పోలీసులకు మొదటి బహుమతిని శ్రీ నందూరి సాంబశివరావు ఇవ్వడం జరిగింది. 2017 ఏప్రిల్ 24న మైనర్ బాలిక తండ్రి వీరస్వామి ఇచ్చిన పిర్యాదు మేరకు ఆటోడ్రైవర్ శ్రీరామ నాగేశ్వర రావు మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడని స్టేషన్ లో పిర్యాదు ఇవ్వడమైనది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు డి.జి.పి శ్రీ నందూరి సాంబశివరావు ప్రత్యేకంగా ఈ కేసుపై దృష్టి సారించి ఈ కేసును చేధించడం జరిగింది. జిల్లా ఎస్పీ నారాయణ నాయక్ ఈ కిడ్నాప్ కేసును చేదించడానికి పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు రకాల సూచనలు మరియు సలహాలు అందిస్తూ కేసును చేధించారు. ఇందులో బాగంగా బాపట్ల సబ్ డివిజన్ డి.ఎస్.పి పి.మహేశ్ వీరి బృందం ఇద్దరు సి.ఐ లు మరియు ముగ్గురు ఎస్.ఐ ల ఆద్వర్యంలో దాదాపు 46 రోజులు డిల్లీలో వుండి ఈ కేసును పూర్తిగా దర్యాప్తు చేసి, కేసులో అవసరమైన చోట టెక్నాలజీని ఉపయోగిస్తూ నేరస్తుడిని చివరికి జమ్ములోని సాంభ సెక్టారులో ఆటోడ్రైవర్ శ్రీరామ నాగేశ్వర రావు ఇతన్ని అదుపులోకి తీసుకోవడమైనది. మైనర్ బాలికను క్షేమంగా అతని నుండి వారి తల్లిదండ్రులకు అప్పగించడమైనది.

ఈ కేసును చేధించినందుకు గాను డి.ఎస్.పి పి.మహేశ్ వీరి బృందానికి



2017 వ సంవత్సరంకు ఈ నేర పరిశోధనకు అవార్డులలో ప్రథమ బహుమతి లభించింది. రెండవది అవార్డుగా విశాకపట్నం సిటీలో మరియు రూరల్ ప్రాంతలలో ఒంటరిగా నివసించే మహిళల ఇళ్ళకు వెళ్ళి తాను కరెంటు లైన్‌మెన్ అని మాయ మాటలు చెప్పి మహిళ వద్ద బంగారు గోలుసులను కాజేస్తూన్న యళ్ళమల్లి కిశోర్ అను నేరస్తుడిపై దాదాపు 16 పోలీసు స్టేషన్లలో దాదాపు 31 కేసులు నమోదయ్యాయి. 2017 ఏప్రిల్ 3న పర్వడ పోలీసులు వారి పరిధిలోని దిబ్బలపాలెంలో జరిగిన నేరస్థలానికి వెళ్ళి పరిశీలించగా నేరస్థుడు వదిలిన హెల్మేట్ ఆధారంగా పర్వడ సి.ఐ శ్రీ పైడపు నాయుడు మరియు ఎస్.ఐ లుఎస్.కె షరీఫ్, పి.రవి కుమార్ లు నేరస్తున్ని చాకచక్యంతో అతన్ని పట్టుకోని కేసు చేధించినందుకు గాను వీరి టీమ్ రెండవ బహుమతి ఇవ్వడమైనది. మూడవది (1): కన్నూరు పాలెం మహిళ హత్య కేసును ఛేదించిన కశింకోట పోలీసులకు డి.జి.పి ఎన్.సాంబశివరావు మూడవ బహుమతి ఇవ్వడమైనది.

ఎన్నారై పాలసీ ఏమయింది?

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గల్ఫ్ ఎన్నారైల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శాసనసభా మాజీ స్పీకర్ సురేష్ రెడ్డి, టీ-పీసీసీ ఎన్నారై సెల్ ఛైర్మన్ వినోద్‌లు విమర్శించారు. గత ఏడాది జూలైలో ఎన్నారై పాలసీ తయారు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించగా ఎన్నారై ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. అయితే ఇంత వరకు ఆ పాలసీని అమలు చేయడం లేదన్నారు. మూడేళ్లలో 600 మంది గల్ఫ్‌లో చనిపోగా ప్రభుత్వం ఒక్క పైసా సాయం చెయ్యలేదని చెప్పారు. అక్కడ జైళ్లలో ఉన్న మనవారికి న్యాయ సాయం అందడం లేదని సురేష్ రెడ్డి, వినోద్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్నవారికి సహాయంగా ఎవరైనా వెళితే వంద రియాజ్‌లు పన్ను కట్టాల్సి వస్తోందన్నారు. గల్ఫ్ ఎన్నారైల నుంచి మన ప్రభుత్వానికి నెలకు రూ. 50 కోట్లు పన్ను రూపంలో వస్తోందని వివరించారు. ప్రభుత్వం తక్షణం పాలసీ ప్రకటించాలని, గత మూడేళ్లలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గల్ఫ్ ఎన్నారైల సమస్యలపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ పట్టుబడుతుందని సురేష్‌రెడ్డి, వినోద్‌లు తెలిపారు.

కేంద్ర వైఖరి మింగుడుపడని కేసీఆర్

- హవ్వా... నిర్మాణంలోని సాగునీటి ప్రాజెక్టులపై జీఎస్టీ అమలా?
- అది కూడా ఏకంగా 12 శాతాన్ని విధించడమా?
- 12 శాతం జీఎస్టీ విధింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపుభారం
- ఐటీఐఆర్‌కు నిధుల కేటాయింపులోను మొండిచెయ్యి
- మూడేళ్లలో కేటాయించింది నామమాత్రమే

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చేపట్టిన వివిధ పథకాలకు కేంద్రం మొండిచెయ్యి చూపుతుండటం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మింగుడుపడడం లేదు. కేంద్రం వైఖరిపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. జీఎస్టీ అమలులో తొలుత మోదీ ప్రభుత్వానికి సంపూర్ణమద్దతునిచ్చిన కేసీఆర్, తాజాగా నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి, సంక్షేమపథకాల అమలుపై 12 శాతం జీఎస్టీ విధించాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా విభేదిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి మొదట్లో ఒకే చెప్పిన కేసీఆర్, ఇప్పుడు జీఎస్టీ అమలుతీరును ప్రశ్నించడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. తొలుత జీఎస్టీకి మద్దతుచ్చినప్పుడు ఈవిషయం తెలియదా? అంటూ ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. జూలై ఒకటి నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ వల్ల నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై అదనంగా 19వేలకోట్ల మేర భారం పడనుందని గ్రహించిన టీఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభత్వంపై న్యాయ పోరాటానికి రెడీ అవుతోంది. ముందుగా నిర్ణయించిన 18శాతం జీఎస్టీని 12 శాతానికి తగ్గించినప్పటికీ తాము భారీగా నష్టపోతామని, దాన్ని ఐదు శాతానికి తగ్గించాలని ఆందోళన వ్యక్తం చేస్తోంది.

ఒక్క జీఎస్టీ విషయంలోనే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలకు కేంద్రం తమ వంతు నిధులు సమకూర్చాల్సి ఉండగా, ముఖ్యమంత్రి తోపాటు, రాష్ట్ర మంత్రులు పలుమార్లు ప్రధాని మోదీ, సంబంధిత శాఖల మంత్రులను కలిసి విన్నవించినా ఫలితం లేకుండాపోతోంది. కేంద్రం నుంచి ఎటువంటి సానుకూలత సంకేతాలు లభించడం లేదు . తాజాగా రాష్ట్రంలో ఐటీ పరిశ్రమకు మరింత ఊపునిచ్చే ఐటీఐఆర్ ప్రాజెక్టు విషయంలోనూ కేంద్రం తాత్సారం చేయడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కేటీఆర్



మండిపడుతున్నారు. గత నాలుగేళ్లుగా కేంద్రం నుంచి సరియైన సహకారం లేక ప్రతష్టాత్మక ఐటిఐఆర్ ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2013 లో ఐటీఐఆర్‌కు కేంద్రం అనుతించినిచ్చినప్పటికీ, ఇప్పటి వరకు నామమాత్రపు నిదులే మంజూరు చేసింది. వసతుల కల్పన కోసం .4,863 కోట్లరూపాయలు సాయం చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ కోరితే కేంద్రం రెండు దఫాలుగా 3,275 కోట్లను మాత్రమే మంజూరు చేసిందని అధికారులు తెలిపారు. తాము ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పూర్తిస్థాయి నిధుల విడుదల చేయలేదని ఇటీవల కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు రాసిన లేఖలో కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన 1250 కోట్ల రూపాయల ఐటీ నిధుల కోసం కేంద్రం చుట్టు ఎన్నిమార్లు తిరిగినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇప్పటికైనా ఐటీఐఆర్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని, అలాగే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై జీఎస్టీ భారం పడకుండా చూడాలని టీసర్కార్ డిమాండ్ చేస్తోంది. లేదంటే మరిన్ని రాష్ట్రాలకు కలువుకుని న్యాయపోరాటం చేస్తామని హెచ్చరికలు చేస్తోంది. మొత్తానికి జీఎస్టీ విషయంలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే అసెంబ్లీతో ఆమోద ముద్రవేయించిన కేసీఆర్ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ వైఖరితో ఏమిచేయాలో పాలుపోని పరిస్థితి ఎదుర్కొంటున్నారు.

కేసీఆర్ పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేని కాంగ్రెస్

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి, గత మూడేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమపథకాల్ని చూసి ప్రజలు కేసీఆర్ మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధమతున్నారన్నారు. అయితే ఈవాస్తవాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్‌నేతలు ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని చేస్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులపై ప్రజాభిప్రాయ సేకరణలో టీఆర్ఎస్ బలప్రదర్శనకు దిగుతోందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణల్లో పస లేదని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో ఎప్పుడైనా ఎకరాకు రూ.10 లక్షల పరిహారం ఇచ్చిన చరిత్ర ఉందా? అని ఆయన ప్రశ్నించారు. టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డిలకు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి గత ఎన్నికల మెజారిటీ తెచ్చుకోవాలని సవాల్ చేశారు.

సర్కార్‌ను అప్రతిష్ఠపాలు చేసే ప్రయత్నం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆరోపించారు. కోదండరాం ఢిల్లీలో అబద్ధాల చిట్టాతో సంచరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాన్ని అపత్రిష్టపాలు చేసే ప్రయత్నాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. విపక్షాలతో కలిసి ప్రభుత్వంపై కోదండరామ్ బురద చల్లేందుకు చేస్తున్న ప్రయత్నాలని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని కర్నె ప్రభాకర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం అప్పులు చేయనట్లు మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎఫ్ఆర్‌బీఎంకు లోబడే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెస్తోందని ఆయన వెల్లడించారు.బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు భారీగా అప్పులున్నాయని కర్నె ప్రభాకర్ గుర్తు చేశారు. ఇప్పటికైనా కోదండరామ్, ప్రభుత్వంపై చేస్తోన్న విప్రచారాన్ని మానుకోవాలన్నారు. లేకపోతే ప్రజలే ఆయన్ని తిరస్కరించే రోజులు వస్తాయన్నారు.

పాలమూరుపై చర్చకొచ్చే దమ్ము టీఆర్ఎస్ నేతలకు లేదు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: పాలమూరుపై చర్చకు వచ్చే దమ్ము టీఆర్ఎస్ నేతలకు లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి విమర్శించారు. సంస్కారహీనుడినైతే పేరుతో మొహం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి జూపల్లిని ఒక్కసారి ముఖ్యమంత్రికి చెంచా అన్నందుకే నేను నేను సంస్కారహీనుడనైతే, ప్రతిపక్షాలను బండ బూతులు తిట్టే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఏమనాలి? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో అత్యంత సంస్కారహీనుడని ముఖ్యమంత్రిని అనాలా? అని నిలదీశారు. వంశీచంద్ నిజాలు కప్పిపుచ్చి అబద్దపు ఆరోపణలు చేస్తున్నారని అధికారపార్టీ నేతలంటున్నారని, నేను ప్రస్తావించిన ఏఒక్క అంశం తప్పయినా అసెంబ్లీ ఎదుట ముక్కు నేలకు రాసేందుకు సిద్ధమని సవాల్ చేశారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"వరుస రైలు ప్రమాదాల దృష్ట్యా కలత చెందిన రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభు రాజీనామాకు సిద్ధపడ్డారు. ఆయన ప్రధాని నరేంద్ర మోడీని నేరుగా కలసి రాజీనామా చేస్తానని తెలియజేశారు. అయితే, అటువంటి నిర్ణయం తీసుకోవద్దని, వేచి చూడాలని ఆయనకు మోడీ సూచించారు. అనంతరం సురేష్ ప్రభు మీడియాతో మాట్లాడుతూ, రైలు ప్రమాదాలు ఎంతో దురదృష్టకరమని, తనకు ఎంతో బాధను కలిగించాయని చెప్పారు. అయితే, తాజా ప్రమాదం నేపథ్యంలో ఏకంగా రైల్వే బోర్డ్ చైర్మన్ ఎకె మిత్తల్ పదవికే ఎసరు వచ్చింది. ఉత్కళ్ ప్రమాదం తరువాత ఆయన రాజీనామాకు డిమాండ్ వచ్చింది. ఆ ప్రమాదంలో రైల్వే అధికారులు కొందరిని సస్పెండ్ చేశారు. డిఆర్‌ఎంను సెలవుపై పంపించారు. బుధవారం ప్రమాదం తరువాత ఎకె మిత్తల్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో రైల్వే బోర్డ్ చైర్మన్‌గా ఎయిర్ ఇండియా చైర్మన్ అశ్వని లోహనిని నియమించారు. మెకానికల్ ఇంజనీరింగ్ చేసిన లోహని అంతకు ముందు రైల్వే బోర్డ్‌లో సంబంధిత ఇంజనీరింగ్ విభాగానికి సారథిగా బాధ్యతలు నిర్వహించారు."

రైలు ప్రమాదాలకు అంతు లేదా?

దేశంలో రైలు ప్రమాదాలకు అంతు లేకుండా పోతున్నట్లున్నది. ఉత్తర ప్రదేశ్‌లోనే నాలుగు రోజుల వ్యవధిలో రెండు రైలు ప్రమాదాలు చోటు చేసుకోవడం దురదృష్టకరం. శనివారం ముజఫర్‌నగర్ సమీపంలోని ఖటౌలి వద్ద జరిగిన పూరి– హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన దుర్ఘటనలో ప్రాణ నష్టం సంభవించిన విషయం మరవక ముందే బుధవారం తెల్లవారు జామున ఔరారియా వద్ద కైఫీయత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్కళ్ ప్రమాదంలో 23 మంది మరణించిన విషయం విదితమే. తాజా ప్రమాదంలో 10 బోగీలు పట్టాలు తప్పగా 74 మంది గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదాలు రైల్వేలలో భద్రత ఎంత అధ్వానంగా ఉన్నదో తేటతెల్లం చేస్తున్నాయి. శనివారం ప్రమాదానికి రైలు మార్గంపై అనధికారికంగా సాగిస్తున్న మరమ్మతు పనుల కారణం కాగా తాజా దుర్ఘటనకు కారణాలు వెల్లడి కావలసి ఉంది. శనివారం ప్రమాదం సంభవించినప్పుడు రైలు మార్గం మరమ్మతులు జరుగుతున్న ప్రదేశంలో తత్కారణంగా రైళ్ల వేగాన్ని పరిమితం చేస్తూ హెచ్చరిక సూచనలు ప్రదర్శించ లేదని తెలియవచ్చింది. సంబంధిత రైల్వే డివిజన్, జోన్ పనితీరు ఎంత పేలవంగా ఉందో ఇది ప్రతిబింబిస్తోంది. దేశంలో ఎప్పుడు రైలు ప్రమాదాలు సంభవించినా రైల్వేలలో భద్రత గురించి ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, రైల్వే శాఖ మంత్రి రాజీనామా గురించి డిమాండ్లు వెల్లువెత్తుతుంటాయి. దర్యాప్తులు జరుగుతుంటాయి. దర్యాప్తు కమిటీలు నివేదికలు సమర్పిస్తుంటాయి. అంతటితో ఆ ప్రక్రియ ముగుస్తుంది. ఆ తరువాత ఆ విషయం మరుగున పడిపోతూ ఉంటుంది. ఈ రెండు ప్రమాదాల్లోనూ విచారణ కోసం రైల్వే శాఖ విచారణ కమిటీని వేసింది. అన్‌మాన్డ్ లెవల్ క్రాసింగ్‌ల కారణంగా అధికంగా రైలు ప్రమాదాలు జరుగుతుండడంతో రైల్వే శాఖ విమర్శల పాలవుతోంది. రైళ్లలో భద్రత కోసం ఏటా వేలాది కోట్లు వెచ్చిస్తున్నప్పటికీ ఏమాత్రం ఫలితం కనిపించడం లేదు. మానవ తప్పిదాల వల్ల రైలు పట్టాలు తప్పడం, ఒకే మార్గంలో నిలిచి ఉన్న మరొక రైలును వెనుక నుంచి గుద్దుకోవడం వంటి అనేక కారణాలతో ప్రమాదాలు తంచు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. వరుస రైలు ప్రమాదాల దృష్ట్యా కలత చెందిన రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభు రాజీనామాకు సిద్ధపడ్డారు. ఆయన ప్రధాని నరేంద్ర మోడీని నేరుగా కలసి రాజీనామా చేస్తానని తెలియజేశారు. అయితే, అటువంటి నిర్ణయం తీసుకోవద్దని, వేచి చూడాలని ఆయనకు మోడీ సూచించారు. అనంతరం సురేష్ ప్రభు మీడియాతో మాట్లాడుతూ, రైలు ప్రమాదాలు ఎంతో దురదృష్టకరమని, తనకు ఎంతో బాధను కలిగించాయని చెప్పారు. అయితే, తాజా ప్రమాదం నేపథ్యంలో ఏకంగా రైల్వే బోర్డ్ చైర్మన్ ఎకె మిత్తల్ పదవికే ఎసరు వచ్చింది. ఉత్కళ్ ప్రమాదం తరువాత ఆయన రాజీనామాకు డిమాండ్ వచ్చింది. ఆ ప్రమాదంలో రైల్వే అధికారులు కొందరిని సస్పెండ్ చేశారు. డిఆర్‌ఎంను సెలవుపై పంపించారు. బుధవారం ప్రమాదం తరువాత ఎకె మిత్తల్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో రైల్వే బోర్డ్ చైర్మన్‌గా ఎయిర్ ఇండియా చైర్మన్ అశ్వని లోహనిని నియమించారు. మెకానికల్ ఇంజనీరింగ్ చేసిన లోహని అంతకు ముందు రైల్వే బోర్డ్‌లో సంబంధిత ఇంజనీరింగ్ విభాగానికి సారథిగా బాధ్యతలు నిర్వహించారు.

అయితే, రైల్వేలను పట్టి కుదుపుతున్న చెడుగులకు రాజీనామాలు కాని, సస్పెన్షన్లు, బదలీలు కాని పరిష్కార మార్గాలు కావు. రైలు దుర్ఘటనలకు జవాబుదారితనంపై గట్టి సందేశం పంపడానికి అవి సరిపోవు. ఈ దుర్ఘటనలకు బాధ్యులుగా నిర్ధారిత వ్యక్తులపై క్రిమినల్ అలక్ష్యానికి విచారణ జరిపించాలి. గడచిన 17 సంవత్సరాలలో జరిగిన ప్రమాదాల కన్నా 2016–17 సంవత్సరంలో రైలు పట్టాలు తప్పిన దుర్ఘటనలలో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారని సమాచారం.

గడచిన ఐదు సంవత్సరాలలో 586 రైలు ప్రమాదాలు సంభవించగా వాటిలో రమారమి 53 శాతం వరకు రైలు బోగీలు పట్టాలు తప్పిన కారణంగా చోటు చేసుకున్నవే. దీనికి తోడు రైలు పట్టాల మార్పులో కాలహరణం నిర్వహణ, మరమ్మతు లోపాలను పెంచుతోంది. అవసరానికి అనుగుణంగా నిర్వహణ, మరమ్మతులు జరగడం లేదని తెలుస్తోంది. దీనితో షార్ట్ కట్‌లకు పోతూ, భద్రతపై రాజీ పడుతున్నారు. రైల్వేల పరిపాలనా వ్యవస్థ భద్రతపై సరైన పర్యవేక్షణను సాధ్యం కానివ్వడం లేదు. రైల్వే బోర్డ్ ఒకే సమయంలో నిబంధనల రూపశిల్పిగాను, ఆపరేటర్‌గాను, వాటి అమలు వ్యవస్థగాను వ్యవహరిస్తోంది. జవాబుదారీతనం నిర్ధారణకు ఇది అడ్డుపడుతోంది. రైళ్ల భద్రత ఆడిటింగ్ నిమిత్తం రైల్వే మంత్రిత్వశాఖ పరిధిలో లేకుండా, స్వతంత్ర, సాధికారిత నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరం. భద్రతకు సంబంధించిన ప్రస్తుత సమస్యలకు తోడు ఉగ్రవాదం వంటి సంప్రదాయేతర ముప్పుల గురించి రైల్వేలను చైతన్యపరచడం కూడా ఆవశ్యకం. క్రితం సంవత్సరం నవంబర్‌లో కాన్పూర్ వద్ద జరిగిన రైలు ప్రమాదంలో 140 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

ఆ ప్రమాదానికి విద్రోహ చర్య కారణమని తేల్చారు. అటువంటి కేసులపై దర్యాప్తులు, కమిటీల నివేదికల వివరాలను అందరికీ వెల్లడి చేయడం, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం కూడా అవసరం.

ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వం బుల్లెట్ రైళ్లు వంటి భారీ స్థాయి లక్ష్యాలను, పథకాలను రూపొందించడంలోను, ప్రజలకు ఆకర్షించడంలోను ముందంజ వేస్తుండవచ్చు. కాని మామూలు ప్రక్రియను మెరుగైన రీతిలో అమలు పరచవలసిన అగత్యం రైల్వేలకు ఉంది. రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభు తన ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన సమయంలో కొత్త రైళ్లను ప్రకటించడమనే జనాకర్షక ధోరణికి భిన్నంగా వ్యవహరించి మంచి పని చేశారు. రైళ్లకు, సంబంధిత సర్వీసులకు సంబంధించి ప్రజల ట్వీట్‌లకు మంత్రి వెంటనే స్పందిస్తూ, తదనుగుణంగా చర్యలు తీసుకుంటూ మంచి పేరు గడించారు. అయితే, రైల్వేలను సమర్థమైన, సురక్షిత వ్యవస్థగా తీర్చిదిద్దడంలో ఆయన అంతగా సఫలీకృతుడు కానట్లు కనిపిస్తోంది.

2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు వస్తాయా?

డాక్టర్ కె. ఆసయ్య ఐఐఎస్ 8008359912

- సరైన పాలన అందించలేక పోతున్న బిజెపి
- వెజిటేరియనిజం పేరుతో అకృత్యాలు
- ఘర్‌వాపసీ, గాయ్ పేరుతోనే రాజ్యం
- తిండిపైనా ఆంక్షలు
- అవినీతి లేని పాలనంటూ గోబెల్స్ ప్రచారం





భారత దేశంలోనున్న అతిపురాతనమైన, పెద్ద పార్టీ 2019 ఎన్నికలలో అత్యధిక సీట్లు గెలుచుకొని మిత్రపక్షాలతో కేంద్రంలో ప్రభుత్వాన్ని స్థాపించుటకు ఉత్సుతకత చూపిస్తుంది. ఎందుకంటే ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఎటు వెళుతుందో తెలియదు. కేవలం అధికారంలో ఉన్నామనే పాలన తప్ప సమర్ధవంతమైన, సుపరిపాలనను అందించుటలో విఫలమైందని ప్రతి సామాన్యుడు ఫీలవుతున్నాడు. కాంగ్రెస్‌కు వ్యతిరేకతతో బిజెపికి ఓటు వేసి 2014 లో గెలిపిస్తే చివరకు ఓటరుకు తను ఏమి తినాలి ఏమి తినకూడదు? అని శాసించే స్థాయికి మనిషి వ్యక్తిగత జీవిత విధానాన్ని శాసిస్తుంది. విజిటేరియనిజం పేరుతో ఆర్‌ఎస్‌ఎస్ సంఘ సంచాలకులు "ఆవు" పరిరక్షణ పేరుతో మనుషులను చంపుతున్నారంటే ఎంత దారుణమైన పాలన? జర్మనీలో కూడ ఆవిధంగా పాలించలేదు. గ్లోబెల్ ప్రచారం పేరుతో బిజెపి అవినీతి, స్కామ్‌లు లేని పాలన అందించుతున్నామని చెబుతూనే స్కాంలకు పాల్పడుతూ గిరిజనులకు ఉచితంగా ఇచ్చే బియ్యం (నోటికాడ కూడును తీసి) ను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరిచాలకులకు ఇస్తున్నారని ప్రభుత్వాలకు అటు కేంద్రానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఏ ఒక్కరు ఇంత వరకు ఏవిధమైన చర్య తీసుకోలేదు. ఇదేనా? స్కామ్‌లెస్ పాలన. 'ఘర్ వాపసీ' 'గాయ్' సంరక్షణ పేరుతో అంటరాని కులాల వారిని హత్య చేస్తే ఆపని ప్రభుత్వాలకు పరిపాలించే హక్కులేదు. మనిషి ప్రాణంకంటె జంతువు ప్రాణం అధికమా? ప్రధాని ఏ చర్య తీసుకొనడం లేదు, హెచ్చరిక కూడ చేయడం లేదు. చైనా భారత దేశ భూభాగంలో నిర్మాణం చేస్తుంటే మోడీ 'చీనీ బాయిబాయి' అంటూ తిరుగుతాడు. సైన్యం చేత సరిహద్దుల్లో చొరబాటు లేకపోయినా అయినట్లు ప్రచారం చేస్తూ దేశభక్తిని రగిలిస్తూ, కాశ్మీర్ ప్రభుత్వాన్ని భూతమని కాలం గడుపుతాడు ప్రధాని. దేశ పాలనలో వికేంద్రీకరణ స్థానంలో కేంద్రీకరణ చేసి ప్రభుత్వాన్ని స్తబ్దతకు నెట్టివేసిన ప్రధాని మోడీని తిరిగి ఎన్నుకుంటే దేశంలో పాలనే ఉండదని ఉద్యోగ స్వామ్యం చెబుతుంది. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లేకుండా ఉద్యోగులు ఎంతకాలం మడి కట్టుకొని ప్రభుత్వానికి సేవ చేస్తారు. ఉద్యోగికి తను ఏమి చేయాలనే స్పష్టత లేకుండా పాలనను ఎట్లా నడిపిస్తాడు. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వం అన్ని తరగతుల నుండి నలు దిక్కుల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటుంది. ఏ ఒక్క సెక్షన్ ప్రజలు కేవలం ఆర్‌ఎస్‌ఎస్ పని వారు తప్ప ఎవరు బిజెపి పాలన పట్ల సంతోషంగా లేరు. బిజెపి పాలనలో ప్రజా సంక్షేమానికి నిధులు విడుదల కావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడ కేంద్రం ఇచ్చే గ్రాంటు, నిధులు ఆలస్యంగా రిలీజు చేయడంలేదు. రాష్ట్రాలు నిధుల కొరకు కేంద్రం ముందు చేతులు జోడించి అడుక్కునే స్థాయిలో ఉన్నాయి. కేంద్రంతో కేసులున్న ముఖ్యమంత్రులు మాత్రం కేంద్రం ముందు బెగ్గింగ్‌కు దిగుతున్నాయి. కేవలం ఒడిస్సా ముఖ్యమంత్రి పట్నాయక్ మాత్రం కేంద్రం ఇచ్చే నిధులతోను, నీతి ఆయోగ్ అందించే పరిపాలన సాగించుతున్నాడు. నిశ్శబ్దంగా తన పాలన కొనసాగిస్తున్నారు. ఉన్న నిధులను అవినీతి రహితంగా ఖర్చు చేస్తూ ఇప్పటికే మూడు సార్లు ముఖ్యమంత్రిగా బ్రేక్ లేకుండా ఎన్నికయ్యాడు. ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి పార్టీ తమకు మద్దతునిచ్చే వారినే ముఖ్యమంత్రులుగా చేస్తుంది. అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి బిజెపి వారిని నియమించారు. గౌహతిలో బిజెపి ప్రభుత్వం ఏర్పరచింది. మణిపూర్‌లో కూడ బలవంతాన తమ ప్రభుత్వాన్ని ఏర్పరచింది బిజెపి. నాగాలాండ్‌లో బిజెపి మద్దతుదారుణ్ణి ముఖ్యమంత్రిని చేసింది. అంటే బిజెపి వేరే పార్టీల నుండి ప్రభుత్వాలను లాగేసుకొంటుంది. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను సంచాలకులను మంత్రులుగా శాసనసభ్యులుగా చేస్తుంది. ఇవి అన్నింటిని ప్రజలు చూస్తున్నారు. ముఖ్యంగా మధ్య తరగతి వారిని సంతృప్తి పరచుటలో బిజెపి ప్రభుత్వాలు విఫలమైనాయి. ప్రభుత్వం కేంద్రంలో తెచ్చిన సంస్కరణలు 1. పెద్దనోట్ల రద్దు 2. కొత్త నోట్ల ముద్రణ చేసి ఉత్తరప్రదేశ్‌లో ధనబలంతో ఎన్నికలలో గెలిచింది. ముస్లిం మహిళకు 'తలాక్' రద్దు చేస్తామని ఆశ చూపి ఓట్లు వేయించుకొంది. ముస్లిం వ్యక్తిగత విషయాలలో ప్రభుత్వ జోక్యం చేసుకొనుట తగదని వ్యతిరేకించడం బిజెపి మాట తప్పటంను ముస్లిం మహిళలు ఆగ్రహించారు. రాబోయే 2019 ఎన్నికల్లో బిజెపి కల్లబొల్లి కబుర్లను నమ్మే స్థితిలో ఓటర్లు లేరు. యువత ఓట్లను లాప్‌టాప్‌లు ఇచ్చి ఓట్లు రాబట్టుకొందామని చూస్తున్న బిజెపి అధ్యక్షుడు నితిన్‌షాను అంగీకరించే స్థితిలో లేరు. ఢిల్లీ రాజధానిలో ఆప్ పార్టీని ఇబ్బందులు పెట్టి పాలనలో ఇబ్బందులు సృష్టించుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు. అదే విధంగా ప్రధాని మోడీ పార్లమెంట్‌ను ప్రజాస్వామ్యాన్ని గుర్తించడం లేదు. ఈ విషయాలన్నింటిని కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు గమనిస్తున్నాయి. కమ్యూనిస్టులు, వామపక్షాలు పోరాటం చేస్తూనే ప్రజల దృష్టికి తెస్తున్నారు. ప్రతి విఫలమైన సంఘటనలలో ధరల పెరుగుదల, ఉగ్రవాదం, మెతక ధోరణులు అవలంబించుట అనే వాటికి కాంగ్రెస్ పార్టీయే కారణమని ఎత్తి చూపుతూ ఆ పార్టీకి ప్రచారం చేస్తుంది బిజెపియే. కాంగ్రెస్ పార్టీకి అదికూడ లాభదాయకం. కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయకంగా ఓటర్లు మద్దతు 25% నుండి 32% వరకున్నాయి. వాటికి తోడు యుపిఏ మిత్రపక్షాల ఓట్లు కలిసికట్టుగా పనిచేస్తే మరో 7–8% ఓట్లు వస్తాయి. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని అంద జేస్తామని, రైతుల రుణాలు మాఫీ చేస్తామనే నినాదంతో యుపిఏ భాగస్వామ్య పక్షాలు కలిసికట్టుగా ప్రచారం చేస్తూ 18 పార్టీలు పని చేస్తే యుపిఏ భాగస్వామ్య పక్షాలకు లాభకరం. కేంద్రంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేక ఓట్లు ప్రపంచబ్యాంకు, అమెరికాల మద్దతునిచ్చే స్థానిక ఓట్లు, సెక్యులర్/లౌకిక పార్టీగా వచ్చే ఓట్లు, బిజెపిలోని సీనియర్ నాయకులు పరోక్షంగా కాంగ్రెస్‌కు వేయించే ఓట్లు, చైనాకు వ్యతిరేకంగా పని చేసే వారి ఓట్లు, హిందూ లౌకిక వాదుల ఓట్లు, స్థానికంగా కాంగ్రెస్‌కు/ యుపిఏ పార్టీలకు లాభకరంగా మారతాయి. దానితో బిజెపి చైనా వైపు పోతుంది. అమెరికా తనకు వీసా నిరాకరించిందనే కక్షతో ప్రధాని మోడీ విదేశీ యాత్రల వలన మోడీ ప్రభుత్వం ఇజ్రాయెల్ ఉగ్రవాద దేశంతో సంబంధాలు పెట్టుకొని మోడీ ముస్లింలకు/గల్ఫ్ దేశాలకు నష్టం కలిగించుతాడనే నెపంతో ముస్లింలు ఈసారి బిజెపికి మద్దతు పలుకరు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌గాని, బిజెడి పట్నాయక్‌గాని, మహారాష్ట్ర శివసేన కాని మోడీపై నమ్మకం తగ్గింది. కనుక బిజెపి కంటే కొత్త యుపిఏ పార్టీ సెక్యులర్ ప్రభుత్వం జరిగే కార్యక్రమాలు 'జిఎస్‌టి ఒకే దేశం ఒకే పన్ను' అనే నినాదంకు అయిష్టంగా మద్దతు పలికాయి. ప్రధాని మోడీ ఒంటెద్దు పోకడకు జనం విసుగుచెంది కాంగ్రెస్–యుపిఏ కాంబినేషన్‌కు ఓటు వేస్తారు. ఓట్ల శాతంతో పాటు ఎంపి సీట్లను కాంగ్రెస్ పార్టీ పెంచుకుంటుంది. కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేడని అంటున్నారు. కనుక వారే రేపు పాలకులుగా మరో వ్యక్తిని నాయకుడుగా ముందుకుతెస్తారు. లేదా సోనియా గాంధీ, ప్రియాంకగాంధీనో ముందు పెట్టి యుపిఏ కేంద్రంలో అధికారంలోకి వస్తుంది. ఘర్‌వాపసి, బీఫ్ తినడం, దళితుల హత్యలు, గిరిజనులు వైద్యం లేని చావులు లాంటి అంశాలను ఎన్నికల్లో ప్రచారం చేసి ఎస్‌సి, ఎస్‌టిల ఎంపి సీట్లు 80;38 సీట్లలో అధికంగా ఈసారి కాంగ్రెస్, వామపక్షాలు 18 భాగస్వామ్య పక్షాలు కలిసికట్టుగా పోటీ చేయుట వలన లాభం ఎంచుకొని అధిక ఎంపి సీట్లు గెలుచుకొనే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. యుపి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం క్రమంగా–రామమందిర్ నిర్మాణం, గోసంరక్షణ పేరుతో ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోతుంది. లాలుయాదవ్‌కు బిజెపియే సిబిఐ దాడుల పేరుతో అధిక ప్రచారం చేస్తూ అతడి పాపులారిటీని పెంచుతుంది కనుక నితీష్ కంటే లాలూకే లాభకరంగా పరిస్థితులు మారతాయి. జాట్‌లరే రిజర్వేషన్స్, పటేళ్లకు రిజర్వేషన్లు ఇవ్వలేదని బిజెపికి రెండు వర్గాలు వ్యతిరేకంగా పని చేస్తాయి. అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడులు అధికమయ్యాయి. ఉద్యోగసామ్యానికి 7వ వేతన సంఘం కల్పించిన రాయితీలు ఇవ్వడంలో ప్రధాని మోడీ తాత్సారం చేస్తున్నారు. ఉద్యోగుల ప్రమోషన్స్ విషయంలో బిజెపి ప్రభుత్వం సుముఖంగా లేదు. అందుకే బ్యూరోక్రసీ వ్యతిరేకంగా ఉంది. అంతేగాక సుబ్రహ్మణ్యస్వామి లాంటి ఎంపిలు బిజెపిని భ్రష్టు పట్టిస్తున్నారు. హిందూ శక్తులు, ఇజ్రాయెలులోని .....యూదుల..... పద్ధతులను అనుసరించుతూ రహస్య సంస్థ "మోస్సాద్" మానవబాంబుల తయారీలో ఆరితేరింది. వారే ఇండియా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని మానవబాంబుతో (ఎల్‌టిటిఇ) పేరుతో హతమార్చారు. అమెరికాకు మానవబాంబుల సంస్కృతిని ఎగుమతి చేశారు. వారితో మోడీ మైత్రి వ్యతిరేకత వలన ఓట్లు బిజెపికి పడవు. కేంద్రంలో నున్న ప్రభుత్వంకు వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతుంది. కనుక 2019 ఎన్నికలలో ఎన్‌డిఏ సంకీర్ణం రాదు. ప్రతిపక్షాల మీద దాడులు, ఆరోపణలు, అవినీతి రహిత పాలన పేరుతో ధనికులకు తోడ్పాటు బిజెపి ప్రభుత్వం ఆకలి చావులకు కారణమవుతూ తన ఆయుష్షను తగ్గించి వేసుకుంటుంది జమిలి / ముందస్తు ఎన్నికలు పెడితే నష్టపోయేది బిజెపియేనే. ఇవి అన్ని జరుగుతాయి బిజెపి చేపట్టిన ఏడు సూత్రాలు వారికే వ్యతిరేకంగా మారి వారిని అధికారంకు దూరం చేస్తాయని చెప్పవచ్చును. కేంద్రంలో బిజెపి అధికారం కోల్పేయే ప్రమాదం ఉంది. అంటే స్వయంకృత అపరాధమే అవుతుంది.

ఇండియా ఇంకా లౌకికవాదం (సెక్యులర్)ను వదిలివేయలేదు. సరళీకరణ, విదేశీయుల ఒత్తిళ్లకు కూడ లొంగి బిజెపి మానుకోవాలి. దూకుడుగాపోయి అధికారంకు దూరం కాకూడదని ఆశిద్దాం. అంటే యుపిఏ–కాంగ్రెస్ శక్తులు 2019 లో తప్పక అధికారంను కేంద్రంలో నెలకొల్పుతుంది.

మహనీయుల విగ్రహాలపై వణుకెందుకు?

- తెలంగాణ అమర వీరులకు దక్కని గౌరవం
- అడుగడుగునా అవమానాలే
- విగ్రహాల ధ్వంసం
- పట్టించుకోని పాలకులు
- జ్యోతీరావు పూలే, చాకలి ఐలమ్మ విగ్రహాలను పడగొట్టినా చర్యలు తీసుకోని కేసీఆర్ సర్కారు
- బహుజన మహనీయులను చూసి సహించలేరా?



దుర్మార్గపు దొరతనాన్ని ఉప్పు పాతరేయమని మన తెలంగాణ సాయధ పోరాట యోధులు ఉద్బోధించిండ్లు. ఆ మహనీయుల విగ్రహాలను నెలకొల్పితే ఆధిపత్య అగ్రకులాలకు వళ్ళంతా వణుకు. అందుకే నిరుడు సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలె విగ్రహాన్ని నిజామాబాద్ ల కూల్చి వేసిండ్లు. మున్సిపాలిటీ మూత్రశాలల కాడ పడేసిండ్లు. అవమానపరిచిండ్లు. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంల కూడా పూలే విగ్రహ ప్రతిష్టకు అనుమతి ఇవ్వలేదు. అడుగడుగునా ఆటంక పరిచిండ్లు. అవమాన పరిచిండ్లు. హైదరాబాద్ మహానగర నడిబొడ్డున ఎల్ బి నగర్ చింతకుంటల చాకలి ఐలమ్మ విగ్రహాన్నీ పడగొట్టిండ్లు. మహబూబ్ నగర్ జిల్లా ఆలంపూర్ ల ఆమె విగ్రహాన్ని కాలబెట్టిండ్లు.తెలంగాణ రాష్ట్రంల నయాదొరలు అధికారంలకు వచ్చిండ్లు. చరిత్రల దొరతనానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుల విగ్రహాలు నెలకొల్పుడు ఈ దొరలు జీర్ణించుకోలేక పోతాండ్లు. బహుజన మహనీయుల మూర్తులు కనపడితే చూసి సహించలేక పోతాండ్లు. నానాటికి బలహీనపడుతున్న హిందూ మనువాద బ్రాహ్మణీయ వాదులూ జీర్ణించుకోలేక పోతాండ్లు. విగ్రహాల కూల్చివేత నిన్నటి వరకు అంబేద్కర్ కే పరిమితమై ఉండే. కానీ ఆ అవమానాల పరంపర నేడు బిసి నేతల విగ్రహాలకూ విస్తరించింది. విగ్రహాల కూల్చివేతలు అగ్రకుల దురహంకారులు బహుజనులకు చేస్తున్న హెచ్చరికలు.

బానిస భావజాలం నుంచి విముక్తి చేసుకోనికి బహుజనులు సంఘటితం అవుతున్న సందర్భంలనే ఈ మహనీయుల విగ్రహాలు వాడవాడలా వెలుస్తున్నై. మానవ విలువల కోసం, మానవ హక్కుల కోసం అవిరామంగా పోరాడిన యోధులు. వాళ్ళను బహుజనులు ఆదర్శంగా తీసుకుంటున్నరు. స్ఫూర్తి పొందుతున్నరు. బలోపేతం అవుతున్నరు. ఆ వైనాన్ని వాడవాడలా వెలుస్తున్న మహనీయుల విగ్రహాలే చాటుతున్నై. వాళ్ళ ప్రేరణతో మెజారిటీ ప్రజలైన బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీలు, మహిళలు సంఘటితం అవుతున్నరు. తమ హక్కుల సాధన కోసం ఉద్యమబాట పడుతున్నరు. తమ ఆటలు ఇక సాగవని నయాదొరతనం గ్రహించింది. ఆ మహనీయుల విగ్రహాలపై దాడులకు తెగబడుతున్నై. ఈ స్థితిల బహుజనులు సహనం కోల్పోవద్దు. సంయమనంతో వ్యవహరించాలే. ప్రజాస్వామ్య పద్ధతిలనే ఉద్యమించాలె. శాంతియుతంగానే పోరాడాలే. కోల్పోయిన హక్కులను తిరిగి సాధించుకోవాలే.

ఆది నుంచి మన తెలంగాణ సామాజిక ఉద్యమల పుట్టిల్లు. చైతన్యం వెల్లువెత్తిన నేల. పొత్తిళ్లలోనే పోరాట బావుట నెగిరేసిన ఖిల్లా. సమరశీల సాహసాల ఊయ్యాల. దోపిడి, దుర్మార్గాలపై తిరుగబడ్డ అల. విప్లవాల విశ్వవిద్యాలయం. కర్తవ్యాల కార్యరంగం. తొలి నుంచీ తిరుగుబాటు నగార మోగిస్తున్న జిల్ల. అన్యాయం ఏరూపంల ఉన్నా ప్రశ్నించుడు ఈ నేల నేర్పన పాఠం. నేరం అధికారామై ప్రజల్ని పీడిస్తుంటే బుద్ధిజీవులు, మేథావులు ప్రాణాలను లెక్క చేయకుండా ప్రశ్నించిండ్లు. అధికారంల ఉన్నోళ్ల నిగ్గు తేల్చిండ్లు. అన్యాయాన్ని ఎదిరించిండ్లు. అందుకు కారణమైన వాళ్లనూ, దోహదపడ్డ వాళ్లనూ నిలదీసిండ్లు. నిగ్గదీసిండ్లు. వ్యవస్థ లోపాలని ఎత్తిచూపిండ్లు. నిత్యం ప్రజలకు హిత బోధచిండ్లు. చైతన్యం చేసిండ్లు. సమీకరించి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిండ్లు. సమన్యాయం కోసం సమరం సాగించిండ్లు. ఆశయమే ఆయుధం. ఉద్యమమే ఊపిరి. కార్యసాధనే కర్తవ్యం. ఆచరణే గీటురాయి అని నినదించిండ్లు. అక్షరాల ఆచరించిండ్లు. గట్లాంటి మెరికలంతా మెదడుకు పదును పెట్టిండ్లు. తమ గళాలు విప్పిండ్లు. కలాలను ఝుళిపించిండ్లు. తమకు ఇక ఎదురే లేదని విర్రవీగిన నియంతలను కాలగర్భంల కలిపిండ్లు.

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఉవ్వెత్తున ఎగిసిపడింది. బహుజనుల తిరుగుబాటుతో కాళ్ల కింది మట్టి ఎగిరి కండ్లల్ల పడ్డట్టైంది. దొరలు అగ్గి మీద గుగ్గిలం అయిండ్లు. మనసు ఆగమాగమైంది. అలజడే అలజడి. ఆలోచనల జడి. అణగబడ్డ జనం తిరగబడ్డ భావన. దొరలకు కోపం కట్టలు తెంచుకొస్తాంది. ఎందరో యోధులు ప్రజల పక్షాన నిలబడి ప్రభువులతో వీరోచితంగా పోరాడిండ్లు. ప్రజాస్వామ్యానికి పట్టం కట్టిండ్లు. స్వాతంత్ర్య ఫలాలూ సమస్త సంపదలో తమ భాగస్వామ్యాన్నీ వదులుకోము అనీ నినదించిండ్లు. త్యాగనిరతితో చరిత్రగతినే మార్చిండ్లు. గట్లా న్యాయం కోసం ప్రాణాన్ని తృణప్రాయంగా ఎంచి ఎదురొడ్డి పోరాడిన వీరుల పోతుగడ్డ మన తెలంగాణ.

చాల మంది అమరులు ఆశయాలను మన ముందు ఉంచిండ్లు. పోరాట వారసత్వాన్ని మనకు అందించిండ్లు. పోరాట యోధుల త్యాగాల ఫలితంగా చదువుకున్నవాళ్ళం, ఉద్యోగాలు చేస్తున్నవాళ్ళం, ఊర్లు ఏలుతున్నవాళ్ళం ఆత్మవిమర్శ చేసుకోవాలె. మరి మన చదువుకున్న వాళ్ళకన్నా మన చాకలి ఐలమ్మే మేలు కదా! అయినా కొందరు బుద్ధిజీవులు అమరుల పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూనే ఉన్నరు. ఆశయ సిద్ధి కోసం నిరంతరం కొట్లాడుతూనే ఉన్నరు. గట్లా అమరుల ఆశయ సాధన కోసం, చిత్తశుద్ధితో, నిబద్ధతతో లక్ష్య సాధనకోసం, సమసమాజ స్థాపనకోసం, ప్రజాస్వామ్య పాలన కోసం నిరంతరం జనాలను చైతన్యం చేసిన మహామహులు అనేకులు. కర్తవ్యంతో కలాన్ని కరవాలంగా చేసుకున్న కార్యదీక్షులూ కోకొల్లలు. గట్ల నేటికీ ఆత్మగౌరవం కోసం పోరాడుతున్న వీరులు ఎందరో. గా వీరులకు బాసటగా నిలిచిన వాళ్లూ బరిగీసి బరితెగించిన వాళ్లూ మరెందరో. తరతరాల రాచరికాన్ని, నయా దొరతనాన్ని ప్రశ్నిస్తూ బహుజన రాజ్యాధికారం కోసం నిరంతరం రణం చేస్తూనే ఉన్నరు. తెలంగాణ సాయధ రైతాంగ పోరాటంల, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంల, ప్రజాస్వామ్య రాజకీయ నాటకంల దోపిడి అగ్రకులాలు కుటిల నీతి తాజాగా తేటతెల్లమైంది. దోపిడి అగ్రకులాలు తరతరాలుగా అనుభవిస్తున్న పెత్తనం చేజారి పోకుండా వేయని ఎత్తుగడలు, చేయని కుట్రలు లేవు. ఓట్లు దండుకోనీకి కోట్లు ఖర్చు చేస్తున్నరు. వద్దు. బహుజనులు ఇక సహనం అసలే వద్దు. సాహసం చూపాలె. మన మహనీయులే మనకు ఆదర్శం కావలె. దొరల ప్రతి పన్నాగాన్నీ ప్రయోజనంగా మలుచుకోవాలె. మరింత ఉన్నతంగా ఎదగడానికి నిచ్చెన మెట్టుగా వాడుకోవాలె. మన కలలు సాకారం చేసుకునేతందుకు నిరంతరం శ్రమించాలే. కలిసొచ్చేటోళ్లతో కలిసి జతకట్టాలె. భుజం భుజం కలిపి కదం తొక్కాలే. బహుదూరపు బాటసారులమై సాగిపోవాలే. బహుజనులను చైతన్యం చేయాలె. కోల్పోయిన హక్కుల సాధన కోసం సమరం సాగించాలే. సమసమాజం స్థాపించుకోవాలె. సంకల్పం మంచిదైతే సగం విజయం సాధించినట్టే కదా! మీరూ ఏకీభవిస్తే, ఆలస్యం ఎందుకు?బహుజనుల పెత్తనం కోసం పోరుబాట పట్టాలే. అంతిమ విజయం బహుజనులదే అని నినదించాలె. సాధించాలే. అందుకు ప్రేరణగా చరిత్రగతిని మార్చిన మహనీయుల విగ్రహాలు మరెన్నో ఊరూరా, వాడవాడలా నెలకొల్పుకోవాలె. ఎందుకంటే ఇప్పుడు విగ్రహాలు కూడా విప్లవాలు సృష్టిస్తున్నయి. తెలంగాణాల సామాజిక న్యాయం సాధించుకోవాలే. అప్పుడే సహసంతో సహవాసం చేసిన బి పి మండల్ వంటి మహనీయులకు నిజమైన నివాళి.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 24

జననాలు
1899 : అర్జెంటీనా రచయిత జార్జ్ లూయిస్ బోర్గర్స్
1908: రాజ్ గురు, స్వాతంత్ర్య ఉద్యమ విప్లవకారుడు
1918: సికిందర్ భక్త్, భారతీయ జనతా పార్టీ నాయకుడు.
1923: హోమీ సేత్నా, సుప్రసిద్ధ భారతీయ శాస్త్ర పరిశోధకుడు.
1927: అంజలీదేవి, తెలుగు సినిమా నటీమణి.
1928: దాశరథి రంగాచార్యులు, ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు.
1945 : అమెరికాకు చెందిన చలనచిత్ర నిర్మాత విన్స్ మెక్‌మాన్
1985: గీతా మాధురి, తెలుగు సినీ గాయని.

డాక్టర్. హెచ్ ఎన్ సేత్నా


డాక్టర్ హెచ్. ఎన్. సేత్నా (ఆగష్టు 24, 1923– సెప్టెంబర్ 5, 2010) సుప్రసిద్ధ భారతీయ శాస్త్ర పరిశోధకుడు. ఈయన 1923 ఆగష్టు 24 న బొంబాయి నగరంలో జన్మించాడు. ఇతడు 1944లో బొంబాయి విశ్వ విద్యాలయం నుండి బి.ఎస్‌సి. చేశాడు. తర్వాత మిచిగాన్ విశ్వ విద్యాలయంలో ఎం.ఎస్.ఇ. చేశాడు. మాన్‌చెస్టర్‌లోని టాటా స్కీమ్‌లో 1947–48 మధ్య శిక్షణ పొందాడు.
పలు అవార్డులను హెచ్ ఎన్ సేత్నా పొందారు. అవి:
1959 : పద్మశ్రీ పురస్కారం
1960 : భట్నాగర్ పురస్కారం
1966 : పద్మభూషణ్ పురస్కారం
1975 : పద్మ విభూషణ్ పురస్కారం

అంజలీదేవి



అభినవ సీతమ్మగా ప్రసిద్ధి చెందిన అంజలీదేవి (ఆగష్టు 24, 1927 – జనవరి 13, 2014) 1950–75 తరానికి చెందిన తెలుగు సినిమా నటీమణి మరియు నిర్మాత. ఆమె అసలు పేరు అంజనీ కుమారి. ఆమె నర్తకి కూడా. తన నటనా జీవితాన్ని రంగస్థలంతో ప్రారంభించింది. ఆమె భర్త పి.ఆదినారాయణరావు తెలుగు సినిమా రంగములో ప్రముఖ సంగీత దర్శకుడు. సినీరంగానికి చేసిన సేవలకుగాను అంజలీదేవి 2006లో రామినేని ఫౌండేషన్ వారి విశిష్ట పురస్కారము, 2007లో మాధవపెద్ది ప్రభావతి అవార్డును అందుకున్నది. 1936లో రాజా హరిశ్చంద్రలో అంజలీదేవి చిన్న పాత్రతో పరిచయమైంది. ఆ తరువాత కష్టజీవిలో నాయికగా నటించింది. లవకుశలో ఎన్.టి. రామారావు సరసన నటించిన సీత పాత్ర మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ పాత్ర అప్పటి గ్రామీణ మహిళలను బాగా ప్రభావితం చేసింది.

లూయిస్ బోర్గర్స్



జార్జ్ ఫ్రాన్సిస్కో ఇసిడొరొ లూయిస్ బోర్గర్స్ (ఆగష్టు 24, 1899– జూన్ 14, 1986) ఒక అర్జెంటీనా రచయిత. ఇయన చిన్న కథలు, వ్యాసాలు, కవితలు, సాహిత్య విమర్శలు, అనువాదాలు, మొదలైన విభాగాలలో నిమగ్నమై ఉండేవారు. ఇయన 1899 ఆగష్టు 24 వ సంవత్సరంలో అర్జెంటీనాలో ఉన్న బ్యూనస్ ఎయిరీస్‌లో జన్మించారు. ఇయనది అర్జెంటీనా చరిత్రలో ప్రసిద్ధ పొందిన సైనిక అధికారుల సంప్రదాయాక కుటుంబం. బోర్గర్స్ యొక్క తల్లి లీయోనోర్ అసెవెడో స్వారెస్, సాహిత్య ఆసక్తి గల ఒక న్యాయవాది మరియు మానసిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఆమె. ఈమెకూడా రచయిత కావాలని ప్రయత్నించి ఓడిపోయిన వారె. బోర్గర్స్ యొక్క తండ్రిగారి కంటి చూపు మందగించటం వల్ల న్యాయస్థానం నుండి విరమణ స్వీకరించి 1914లో, కుటుంబంతో జెనీవాకు వెళ్ళారు. తండ్రి జెనీవాలో ఒక వైద్యుడు నుండి చికిత్స పొందారు. యువ బోర్గర్స్, మరియు అతని సోదరి నోరాను జెనీవాలో బడికి వెళ్ళేవారు. యువ బోర్గర్స్ అక్కడ ఫ్రెంచ్ భాష, మరియు జర్మన్ భాష నేర్చుకున్నారు. అర్జెంటీనా నుండి దేశంలో గందరగోళల వల్ల 1921 నాటివరకు జెనీవాలో నే నివసించారు.

కెట్టోతో బుక్ ఏ స్మైల్ భాగస్వామ్యం

హైదరాబాద్: ఇండియాలోని నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్‌కు అతిపెద్ద నిధుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించే దిశగా 'బుక్ మై షో' అనుబంధ చారిటీ సంస్థ బుక్ ఏ స్మైల్, ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్ కెట్టోతో చేతులు కలిపింది. ఇందులో భాగంగా బుక్ 6 మిలియన్ స్మైల్స్ ప్రచారం చేపట్టగా, రూ. 60 లక్షల నిధులు విరాళంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. జనవరి వరకూ ఆరు నెలల పాటు ప్రచారం చేపట్టనుండగా, విద్యారంగం, నైపుణ్యాభివృద్ధి, జంతు సంక్షేమం తదితర రంగాల్లో సమస్యలు ఎదుర్కొంటున్న వారితో పాటు, వయోవృద్ధులు, పర్యావరణం తదితర విభాగాల్లోనూ విరాళాలు అందించనున్నట్టు బుక్ ఏ స్మైల్ హెడ్ ఫర్జానా కామా బాల్పాండే తెలిపారు.

ఇన్ఫీకి తిరిగి నందన్ నిలేకని?

న్యూఢిల్లీ: విశాల్ సిక్కా రాజీనామా తర్వాత ఇన్ఫోసిస్ పగ్గాలు చేపట్టానికి ఇంతకు ముందు సీఈఓగా పనిచేసిన నందన్ నీలేకని రాబోతున్నారనే వార్తలు వస్తున్నాయి. సిక్కా రాజీనామా కారణంగా భారీగా పడిపోయిన ఇన్ఫోసిస్ స్టాక్ ధరలు, నందన్ నీలేకని వస్తున్నారనే వార్తలతో వుంజుకుంటున్నాయి. ఈరోజు మధ్యాహ్నానికి ఇన్ఫోసిస్ షేర్ల ధరలు 2.8 శాతం పెరిగి, ఒక్కో షేర్ ధర రూ. 899.95 వద్దకు చేరుకున్నట్లు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ తెలిపింది. ఇదిలా ఉండగా నందన్ నీలేకనికి ఎగ్జిక్యూటివ్ స్థానం కాకుండా మరేదైనా నాన్-ఎగ్జిక్యూటివ్ బాధ్యతలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ విషయంపై 48 గంటల్లోగా స్పష్టత రానుంది. ఇన్ఫోసిస్ను స్థాపించిన ఏడుగురు వ్యవస్థాపకుల్లో నందన్ నీలేకని కూడా ఉన్నారు.

విలీనం కానున్న మరిన్ని బ్యాంకులు?

న్యూఢిల్లీ: ప్రభుత్వం రంగ బ్యాంకుల విలీనానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో పీఎస్‌యూ బ్యాంకుల విలీనానికి సూత్రప్రాయ అంగీకారం లభించింది. ఈ మేరకు ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ప్రెస్‌మీట్‌లో వివరాలను వెల్లడించారు.

బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం, ఆర్థిక వృాఎద్ధి లక్ష్యాలతో బ్యాంకుల విలీనానికి క్యాబినెట్ ఇన్ ప్రిన్సిపల్ ఆమోదం తెలిపినట్టు చెప్పారు. చట్టప్రకారం, సెబి నిబంధనల ప్రకారం ఆయా బ్యాంకులు తగు చర్యలు తీసుకుంటాయని జైట్లీ ప్రకటించారు. కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనంకోసం ఒక ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని క్యాబినెట్ ఏర్పాటు చేయనుంది. అలాగే ఈ విలీన ప్రక్రియకోసం మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయడంపె ప్రత్యామ్నాయ యంత్రాంగం చర్చలు నిర్వహిస్తుంది. ఎస్సెట్ క్వాలిటీ, మూలధన సంపద నిష్పత్తి, బ్యాంకుల లాభాలు, స్థానం ఆధారంగా ఈ విలీనం చోటు చేసుకోనుంది.


మరోవైపు ఈ వార్తలతో స్టాక్‌మార్కెట్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు లాభపడ్డాయి. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్, దెనా బ్యాంక్, యూకో , కెనరా, అలహాబాద్



బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితర బ్యాంకింగ్ షేర్లు భారీగా వుంజుకున్నాయి. దీంతో బ్యాంక్ నిఫ్టీ కూడా హై పాయింట్ వద్ద ట్రేడ్ అవుతోంది.

కాగా ఇటీవలి నెలల్లో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టనున్నబ్యాంకుల మెర్జర్ ప్రణాళికలపై చాలా అంచనాలు నెలకొన్నాయి. వేగవంతమెన ఆర్థిక విస్తరణకు మద్దతుగా విస్తృాఎత బ్యాంకింగ్ రంగ సంస్కరణలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న సంగతి తెలిసిందే.

ప్రారంభమైన వాయ్ వాయ్ నూడిల్ బార్



హైదరాబాద్: భాగ్యనగరిలో తొలి ఔట్‌లెట్‌ను ప్రారంభించినట్టు నూడిల్ బార్ ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న వాయ్ వాయ్ సిటీ ఇన్‌స్టెంట్ నూడిల్స్‌ను ఇక్కడ అందించనున్నామని, రెడీ టూ ఈట్ నూడిల్స్‌ను హైదరాబాదీలకు దగ్గర చేశామని సీజీ కార్ప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరుణ్ చౌదరి తెలిపారు. ప్రజలను వారి పాఠశాల, కాలేజీ రోజుల్లోకి తీసుకెళ్లి, మధుర జ్ఞాపకాల్లోకి పయనింపజేయాలన్నదే తమ ఉద్దేశమని ఆయన అన్నారు. లైవ్ కిచెన్‌తో పాటు క్లాసిక్, చోప్‌స్యూ, రోస్టెడ్, పాన్ ఫ్రైడ్ నూడిల్స్‌ను, ఏడు రకాల సాస్‌లతో అందించనున్నామని, 18 రకాల కూరగాయలు, పది రకాల టాపింగ్స్, ఐదు విదాల యాడ్ ఆన్స్ నుంచి వెరైటీలు ఎంచుకోవచ్చని తెలిపారు.

గాంధీ ఆసుపత్రిలో గవర్నర్‌కు చికిత్స!

- చెప్పిన మాట ప్రకారం చికిత్స
- నిరుపేదలకు వైద్యంపై భరోసా

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: గాంధీ ఆసుపత్రిలో మెరుగైన వైద్యచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఇకపై తాను కూడా గాంధీలోనే చికిత్సలు చేసుకుంటానని చెప్పిన గ ఉభయ తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ బుధవారం సాధారణ పౌరుడిలా గాంధీ ఆస్పత్రిని సందర్శించి చికిత్స చేయించుకున్నారు. తన కుడి పాదంపై అయిన కాయను గురించి గాంధీ వైద్యుల సలహా తీసుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహారావు నేత, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ జయకృష్ణ తదితరులు గవర్నర్ వెంట ఉన్నారు. గవర్నర్ పాదాన్ని పరిశీలించిన ప్లాస్టిక్ సర్జరీ హెచ్‌వోడీ సుభోద్, జనరల్ సర్జన్ వీఎన్ రెడ్డి.. గాంధీ ఆస్పత్రిలో చిన్నపాటి శస్త్రచికిత్స చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా గాంధీ ఆస్పత్రిలోని పరిశుభ్రతపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపర్చాలని, రోగులకు మరింతగా వైద్యం అందించేలా మెరుగుపడాలని సూచించారు. ఈ సందర్భంగా రోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రిలో మరో ఎమ్మార్‌ై యూనిట్‌ను ఏర్పాటుచేయాల్సిన అవసరముందని గాంధీ వైద్యులు కోరగా.. ఈ విషయమై తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి సలహా ఇస్తానని గవర్నర్ హామీ ఇచ్చారు.

నవ భారత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపుమేరకు నవ భారత నిర్మాణంలో భాగస్వామ్యం కావడానికి ముస్లిం మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ట్రిపుల్ తలాక్‌ను సుప్రీం కోర్టు ఆరు నెలలపాటు నిషేధం విధించడం.. కోట్లాది మంది ముస్లిం మహిళలకు పెద్ద ఊరట అని అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముస్లిం మహిళలు డాక్టర్ లక్ష్మణ్‌కు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

ప్రకాశం పంతుల్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

- భయమంటే తెలియని వ్యక్తి ప్రకాశం పంతులు
- 2022నాటికి భారత దేశంలో మూడు అగ్రరాష్ట్రాల్లో ఏపీని ఉంచుతాం
- 2029కి ఇండియాలో నంబర్ వన్ రాష్ట్రం మల్చుతాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



విజయవాడ, మేజర్‌న్యూస్: రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన టంగుటూరి ప్రకాశం పంతుల్ని ఈతరం స్ఫూర్తిగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. టంగుటూరి జయంతి సందర్భంగా విజయవాడలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నీతివంతమైన పాలన అందించిన ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు చరిత్రలో నిలిచిపోతారని చంద్రబాబు కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన ధైర్యం మరువలేనిదన్నారు భయమంటే తెలియని వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులని, చరిత్రలో నిలిచిపోయే వ్యక్తుల్లో ఆయన ఒకరని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు ప్రకాశం పంతులు మన మనస్సుల్లో ఉంటారని అన్నారు. పెన్న నదికి గోదావరి నీటిని తరలిస్తామని, పోర్టులకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి చేసుకుంటున్నామని, దీనివల్ల ఘనమైన సంపద వస్తుందని, పేదరికం తగ్గే పరిస్థితి వస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2022నాటికి భారత దేశంలో మూడు అగ్రరాష్ట్రాల్లో ఏపీ ఉంటుందని, 2029 కి ఇండియాలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంతోమంది మహనీయులు ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా ఇవాళ మనం భారతదేశంలో ఉన్నామని ఆయన అన్నారు. ఇప్పుడు ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పేదరికం లేని దేశంగా, ఆర్థిక అసమానతలు తగ్గిస్తూ, అందరికీ సమాన అవకాశాలు వచ్చే విధంగా తీర్చిదిద్ది అందులో ఆనందంగా ఉండే విధంగా కార్యక్రమాలు చేపడతామని చంద్రబాబు స్పష్టం చేశారు

తెలంగాణలో మానవహక్కుల ఉల్లంఘన

రాష్ట్రపతికి ఆల్ పార్టీ నేతల ఫిర్యాదు



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని అఖిలపక్షనేతలు రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఢిల్లీ రాష్ట్రపతితో అఖిలపక్ష నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రపతిని కలిసిన అఖిలపక్షనేతలు నేరెళ్ల ఘటన పై రాష్ట్రపతి రామనాథ్ కోవింద కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో సిపిఐ నేతలు డి.రాజా, అజీజ్ బాషా,సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట రెడ్డి, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ = నాయకులు కోదండరామ్, గోపాలశర్మ, అంబటి శ్రీను, తెలంగాణ విద్యావంతుల వేదిక (టి.వి.వి) అధ్యక్షుడు గురజాల రవీందర్, తెలంగాణ టి.డి.పి అధ్యక్షుడు ఎల్. రమణ, తెలంగాణ పి.సి.సి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే సంపత్, కాంగ్రెస్ గూడూరు నారాయణ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్, చాడ, రమణ మాట్లాడుతూ నేరెళ్ళ ఘటన భాధ్యులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వారు అన్నారు. ఇసుక మాఫియాలో టీఆర్ఎస్ నేతల బంధువులు ఉన్నారని ఆరోపించారు. తెలంగాణలో ఇసుకమాఫియా ఆగడాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంమంత్రికి సూచించాలని రాష్ట్రపతిని కోరామని వారు తెలిపారు. తెలంగాణలో మూడేళ్లపాలనపై కోదండరామ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలే ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితులు లేవన్నారు. మూడేళ్లలో మూడువేల మందికి పైగా ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రూ.1.40 లక్షల కోట్ల అప్పుల్లోకి తెలంగాణ వెళ్లిందన్నారు. పోలీసుల సాయంతో దౌర్జన్యాలు సాగిస్తున్నారని, దీనికి నేరెళ్ల ఘటనే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో మానవ హక్కులతో పాటు పౌరుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆరోపించారు. ఇందుకు నిదర్శనం ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్‌ఎత్తివేయడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మానవహక్కులకు భంగం కలిగిస్తున్నదని దీంతో రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని కోరినట్లు తెలిపారు.

ఉత్తర ప్రదేశ్‌లో మరొక రైలు ప్రమాదం

సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ దళాలు



లక్నో : ఉత్తర ప్రదేశ్‌లో మరొక రైలు ప్రమాదం సంభవించింది. ఉత్తర ప్రదేశ్‌లోని అజంగఢ్ నుంచి ఢిల్లీ వెళుతున్న కైఫియత్ ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం తెల్లవారు జామున 2.40 గంటలకు ఔదారియా సమీపంలో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 10 బోగీలు పట్టాలు తప్పగా, పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ దళాలు రంగంలోకి దిగి, సహాయక చర్యలు ప్రారంభించాయి. అయితే, చీకటి వేళ ప్రమాదం జరగడం వల్ల పూర్తి స్థాయి సహాయక చర్యలు ప్రారంభం కాలేదు. క్షతగాత్రులను మాత్రం హుటాహుటిని ఆసుపత్రికి తరలించి, చికిత్స కొనసాగిస్తున్నారు.

పళనిస్వామి స్థానంలో సెంగోట్టయాన్‌ను సీఎం చేయండి

ప్రభుత్వాన్ని కూల్చబోం: దినకరన్

చెన్నై : తమిళనాడు సీఎం ఎడప్పాడి పళనిస్వామితో పన్నీర్ సెల్వం ఇటీవలే చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శశికళను పార్టీ నుంచి బహిష్కరిస్తామని కూడా ప్రకటించారు. అన్నా డీఎంకేలోని 19 మంది ఎమ్మెల్యేలను తన వైపు తిప్పుకున్న టిటివి దినకరన్ అసెంబ్లీలో బల నిరూపణ పరీక్ష జరిపేలా చేయాలని ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఆ 19 మంది ఎమ్మెల్యేలు తమకు పళనిస్వామి ప్రభుత్వంపై విశ్వాసం లేదని గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావుకు లేఖ రాశారు. కాగా, తాజాగా దినకరన్ అన్నా డీఎంకే ప్రభుత్వానికి ఓ ఆఫర్ ఇచ్చారు. పళనిస్వామి స్థానంలో సెంగోట్టయాన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని దినకరన్ ప్రతిపాదించారు. అలా చేస్తే తాము అన్నా డీఎంకే ప్రభుత్వంలోనే కొనసాగుతామని, ప్రభుత్వాన్ని పడగొట్టబోమని పేర్కొన్నారు. మరో ఎపు తమకు మద్దతు తెలపాలని ఈపీఎస్ వర్గం ప్రతిపక్షానికి చెందిన ఎమ్మెల్యేలతో చర్చలు జరుపుతోంది.

వారంలో చలామణిలోకి రూ. 200 నోటు, ఆపై రూ. 50 నోట్లు

ముంబయి : ఇండియాలో రూ. 1000 నోట్ల చలామణీ రద్దు తరువాత ఏర్పడిన చిల్లర కొరతను తీర్చే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ముద్రించి సిద్ధం చేసిన సరికొత్త రూ. 200 నోట్లు మరో వారంలో చలామణిలోకి రానున్నాయి. ఈ కరెన్సీని నెలాఖరులోగా లేకుంటే సెప్టెంబర్ మొదటి వారంలో బ్యాంకులకు అందజేస్తామని ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆపై బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా అన్ని చర్యలూ తీసుకుని రూ. 50 కొత్త కరెన్సీని కూడా విడుదల చేస్తామని అధికారులు వెల్లడించారు. ఇండియాలో ఇప్పటి వరకూ రూ. 100, రూ. 500 మధ్య ఎలాంటి ఇతర డినామినేషన్ నోట్లూ లేవన్న సంగతి తెలిసిందే. కొత్త కరెన్సీ విడుదల తేదీలను కచ్చితంగా వెల్లడించక పోయినా, ప్రజలు ఎదుర్కొంటున్న చిల్లర సమస్యలను ఇవి తీరుస్తాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ముఖ్య ఆర్థికవేత్త సౌమ్య కాంతి ఘోష్ అంచనా వేశారు. తొలిసారిగా ఆర్బీఐ రూ. 2000 నోట్లను మార్కెట్‌లోకి విడుదల చేసిన వేళ, బ్లాక్ మార్కెటింగ్ జరిగినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త కరెన్సీ విడుదల సమయంలో అవే తరహా పొరపాట్లు జరగకుండా చూడాలన్నది ఆర్బీఐ అభిమతంగా తెలుస్తోంది.

అత్యధికంగా సంపాదిస్తున్న హీరోలు

జాబితాను విడుదల చేసిన ఫోర్బ్స్

న్యూఢిల్లీ: ప్రపంచంలో అత్యధికంగా సంపాదిస్తున్న హీరోల జాబితాను ప్రముఖ బిజినెస్ మేగజైన్ ఫోర్బ్స్ పత్రిక విడుదల చేయగా, ముగ్గురు భారత నటులకు చోటు లభించింది. ఈ జాబితాలో ట్రాన్స్ ఫార్మర్ హీరో వార్క్ వాల్ బెర్గ్ తొలి స్థానంలో నిలిచాడు. అతని తాజా చిత్రం ఫ్లాప్ అయినా, రెమ్యునరేషన్ భారీగానే అందడంతో వాల్ బర్గ్ 68 మిలియన్ డాలర్ల సంపాదనతో తొలి స్థానంలో ఉన్నాడు. ఇక ఇదే జాబితాలో రూ. 243 కోట్ల (38 మిలియన్ డాలర్లు) సంపాదనతో షారుఖ్ ఖాన్ ఎనిమిదో స్థానంలో, రూ. 237 కోట్లు (37 మిలియన్ డాలర్లు) సంపాదనతో తొమ్మిదో స్థానంలో సల్మాన్ ఖాన్, రూ. 227 కోట్ల (35.5 మిలియన్ డాలర్లు) ఆదాయంతో అక్షయ్ కుమార్ పదవ స్థానంలో ఉన్నట్టు వెల్లడించారు. ఈ జాబితాలో అమీర్ ఖాన్ పేరు లేకపోవడం గమనార్హం. ఇక ఈ జాబితాలో ది రాక్ జాన్సన్ 65 మిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలువగా, విన్ డీసెల్, ఆడం సాండ్లర్, జాకీ చాన్ లు టాప్ 5లో ఉండగా, రాబర్ట్ టౌనీ జూనియర్, టాం క్రూస్ తదితరులకూ స్థానం లభించింది.

ఫేవరెట్ హీరోల జాబితాలో ప్రభాస్‌కు ఐదో స్థానం

'ఇండియా టుడే' నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ద నేషన్ 2016-17' సర్వేలో మొదటిసారి ఓ టాలీవుడ్ హీరోకి స్థానం లభించింది. 'బాహుబలి' చిత్రాల ద్వారా దేశవ్యాప్తంగా పేరు సంపాదించుకున్న ప్రభాస్ 7 శాతం ఓట్లతో ఫేవరెట్ హీరోల జాబితాలో ఐదో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో 11 శాతం ఓట్లతో అమితాబ్ బచ్చన్, సల్మాన్ ఖాన్లు మొదటి స్థానంలో నిలిచారు. తర్వాతి రెండు స్థానాల్లో 9 శాతం, 8 శాతం ఓట్లతో షారుక్, అక్షయ్లు నిలిచారు. అలాగే హీరోయిన్ల జాబితాలో వరుసగా ప్రియాంక చోప్రా, దీపికా పదుకునే, ఐశ్వర్యరాయ్, అనుష్క శర్మ, కత్రినా కైఫ్లు ఐదు స్థానాల్లో నిలిచారు. సినిమాల విషయానికొస్తే 26 శాతం ఓట్లతో 'బాహుబలి2' మొదటి స్థానంలో నిలవగా, ఎవర్‌గ్రీన్ చిత్రం 'షోలే' రెండో స్థానంలో, 'బాహుబలి' మూడో స్థానంలో, 'దంగల్' నాలుగో స్థానంలో నిలిచాయి.

ఇన్ఫోసిస్ నారాయణమూర్తికి అనారోగ్యం



న్యూఢిల్లీ: ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, సంస్థ ఇన్వెస్టర్లతో తలపెట్టిన కీలక సమావేశం వాయిదా పడింది. బుధవారం సాయంత్రం ఆయన ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రసంగించాల్సి వుండగా, అనుకోకుండా మూర్తి అనారోగ్యం బారిన పడ్డారు. ఆయన ఆరోగ్యం బాగాలేకపోవడంతో సమావేశాన్ని 29వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటన వెలువడింది. గత కొంతకాలంగా సంస్థలో విలువలు నశించాయని, కావాల్సిన వారికి వేతనాలు పెంచుకుంటూ పోతున్నారని, భవిష్యత్ వ్యూహాల అమలు సక్రమంగా లేదని నారాయణమూర్తి విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఆపై జరిగిన పరిణామాలు సంస్థ సీఈఓ విశాల్ సిక్కా రాజీనామాకు దారితీయగా, పరిస్థితిని సర్దేందుకు బై బ్యాక్ ఆఫర్ ప్రకటించినా, ఈక్విటీ విలువ మాత్రం కోలుకోలేకపోయింది. వచ్చే సంవత్సరం మార్చిలోగా కొత్త సీఈఓ ఎంపికను పూర్తి చేయాలని భావిస్తున్న ఇన్ఫోసిస్, యూబీ ప్రవీణ్ రావును తాత్కాలిక సీఈఓగా ప్రకటించిన విషయం విదితమే. కాగా, అనారోగ్యం పాలైన నారాయణమూర్తి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాల్సి రావడంతోనే సమావేశ వాయిదా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

మొదటి పేజీ తరువాయి

వివాదరహిత భూరికార్డులు

రఘునందన్, శ్రీధర్, లోకేశ్ కుమార్, పిసిసిఎఫ్ జా, జయేశ్ రంజన్, దేవదాసు, జాయింట్ కలెక్టర్లు సుందర్ అప్నార్, ధర్మారెడ్డి, రిటైర్డు అధికారులు ఎన్.శ్రీనివాస రావు, బి.మధుసూధన్, డి వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు. భూ రికార్డుల ప్రక్షాళనకు అవలంభించాల్సిన పద్ధతులపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు నేతృత్వంలో ఏర్పడిన కమిటీ చేసిన అధ్యయనంపై చర్చ జరిగింది. భూ రికార్డులు సక్రమంగా, సమగ్రంగా ఉంటేను రైతులకు పెట్టుబడి పథకం విజయవంతమవుతుందని సిఎం చెప్పారు. రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాల ఏర్పాటు, రైతు సదస్సుల నిర్వహణ తేదీలను ఖరారు చేశారు.

★సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ రైతు సంఘాల సమన్వయ సమితిలు ఏర్పాటు అవుతాయి. గ్రామంలో వ్యవసాయ భూమి కలిగిన రైతులందరూ సభ్యులుగా ఉంటారు. 11 మందితో సమన్వయ సమితిలు ఏర్పాటు అవుతాయి.

★సెప్టెంబర్ 10 నుంచి 15 వరకు రైతు సమన్వయ సమితిల సదస్సులు మండల స్థాయిలో నిర్వహిస్తారు.

★సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు రెవెన్యూ గ్రామం యూనిట్ గా భూ రికార్డుల ప్రక్షాళన జరగుతుంది.

★ సెప్టెంబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

★ఒక్కో రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్ గా పరిగణిస్తారు. రాష్ట్రం మొత్తాన్ని 1100 యూనిట్లుగా నిర్ణయించారు. 3,600 బృందాలను ఎంపిక చేస్తారు. రెవెన్యూ అధికారి, వ్యవసాయాధికారి, గ్రామ రైతు సంఘం సమన్వయంతో ఒక్కో గ్రామంలో ఒక్కో బృందం నెల రోజుల పాటు ఉండి గ్రామ సభలు నిర్వహించి, రైతులందరి సహకారం, అంగీకారంతో భూ రికార్డులను సరిచేస్తారు. ఒక్కో బృందం ఒక్కో గ్రామంలో నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇలా ఒక్కో బృందం మూడు నెలల్లో మూడు గ్రామాల్లో రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం నిర్వహిస్తుంది.

★ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఒక్కో యూనిట్‌కు బాధ్యత తీసుకుని భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు.


హ ఎలాంటి వివాదాలు లేని భూములు దాదావు 85 నుంచి 95 శాతం వరకు ఉంటాయని అంచనా. వివాదాలు లేని భూములకు సంబంధించిన రికార్డులన్నింటినీ ముందుగా ప్రక్షాళన చేస్తారు. పేరు మార్పిడీలు, క్రయ విక్రయాలు జరిగిన వివరాలన్నీ తీసుకుంటారు. రికార్డులకు తుదిరూపం ఇస్తారు. ఆ రికార్డులను ఆన్ లైన్ లో ఉంచుతారు. రెండో దశలో వివాదాస్పద భూములకు సంబంధించిన పరిష్కార మార్గాలు చూస్తారు. కోర్టు వివాదాలుంటే, కోర్టు తీర్పులననుసరించి యాజమాన్య హక్కులను నిర్ణయిస్తారు.

★ డిసెంబర్ నెలాఖరు నాటికి రికార్డులన్నీ సరిచేసి ఆన్ లైన్ లో పొందుపరుస్తారు. దీని ఆధారంగానే రైతులకు పెట్టుబడి పథకం అమలు చేస్తారు. సమగ్ర భూ సర్వే నిర్వహించాలనే నిర్ణయానికి నేపథ్యాన్ని ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకున్నరైతులు అప్పులలో కూరుకుపోతున్నారు. ఏ మాత్రం గిట్టుబాటు ఉండడం లేదు. బతకడమే కష్టంగా ఉంది. భార్యకు కనీసం చీర కూడా కొనలేడు. పిల్లలకు స్కూల్ ఫీజు కూడా కట్టలేడు. ఇతర పనులేమి లేకుండా కేవలం వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకున్న రైతులది ఈ దురవస్థ. పరువు కోసం తెల్లబట్టలేసులుని తిరుగుతారు కానీ పరిస్థితి ఏమి బాగుండదు. పంట సీజన్ వస్తే అప్పుల కోసం తిరగని చోటుండదు. బ్యాంకుల చుట్టూ, మిత్తీ వ్యాపారుల చుట్టూ తిరిగి అప్పు పుట్టించుకొంటారు. తీరా అనేక కారణాల వల్ల పంట నష్టపోతే పెట్టిన పెట్టుబడి పోయి అప్పు మిగులుతుంది. అప్పుకు వడ్డీ పెరుగుతుంది. బతుకు భారమవుతుంది. ఈ పరిస్థితి నుండి రైతును గట్టెక్కియ్యాలని ఎప్పటి నుంచో ఆలోచిస్తున్నా. రైతుల కోసం ఏమి చేయాలని చాలా మందితో మాట్లాడాను. చివరికి వ్యవసాయానికి పెట్టుబడి ప్రభుత్వమే సమకూరిస్తే రైతులకు అప్పుల తిప్పలు తప్పుతాయని నిర్ణయించాము. కాలం కలిసిరాక పంటలు పండక పోయి రైతులు పెట్టుబడి కోల్పోయే ప్రమాదం ఉండదు. ఫలితంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోరు. అందుకోసమే ప్రభుత్వం ఎంత వ్యయమైనా భరించి ప్రతీ ఎకరాకు ఏడాదికి రూ.8వేల పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించుకుంది అని ముఖ్యమంత్రి కేసీఆర్ వివరించారు.

అన్ని భూములపై సమగ్ర రికార్డులు..

సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే భూ రికార్డుల ప్రక్షాళన సందర్భంగా రైతుల ఆధీనంలో ఉన్న వ్యవసాయ భూములతో పాటు గ్రామంలో అటవీభూమి, ప్రభుత్వ భూమి, దేవాదాయ భూమి, ప్రజోపయోగ కార్యక్రమాల కోసం వినియోగిస్తున్న భూమి, ప్రభుత్వ భవనాల కింద ఉన్న భూమి, చెరువులు, కుంటల కింద ఉన్న భూమి తదితర అన్ని వివరాలు సేకరించాలని సిఎం ఆదేశించారు. వ్యవసాయ భూములు వ్యవసాయేతర అవసరాల కోసం బదలాయింపు జరిగితే ఆ వివరాలు, ప్రభుత్వం సేసకరించిన భూ వివరాలు, ప్రభుత్వం అసైన్ చేసిన భూ వివరాలు కూడా నమోదు చేయాలన్నారు. అసైన్డ్ భూముల్లో వ్యవసాయం చేసుకునే పేదలకు కూడా పెట్టుబడి పథకం అందివ్వనున్నట్లు సిఎం ప్రకటించారు. గ్రామ కంఠాన్ని కూడా నిర్ధారించాలన్నారు. మొదటి దశలో వివాదాలు లేని భూములు రికార్డులను సరిచేయాలని, రెవెన్యూ గ్రామం పరిధిలోని ప్రతీ భూమి వివరాలను నమోదు చేయాలని చెప్పారు. రెండో దశలో మొత్తం తెలంగాణ భూభాగాన్ని సర్వే చేయించి, కొత్త మ్యాపులు రూపొందిస్తామన్నారు. ఎప్పటికప్పుడు తెలంగాణ భూభాగంలో జరిగే మార్పులు కూడా వెంటనే నమోదయ్యేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సీఎం చెప్పారు.

1932-36 మధ్య నిజాం రాజ్యంలో భూ సర్వే జరిగింది. తిరిగి మళ్లీ భూ సర్వే జరగలేదు. ఈ ఎనిమిది దశాబ్దాల కాలంలో అనేక మార్పులు సంబవించాయి. కానీ అవన్నీ సరిగ్గా నమోదు కాలేదు. అందుకే భూ రికార్డుల నిర్వహణలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. వివాదాలకు కూడా కారణమవుతుంది. వ్యవసాయ శాఖ వద్ద వివరాలకు, రెవెన్యూ శాఖ వద్ద ఉన్న వివరాలకు పొంతన లేదు. దీంతో ప్రభుత్వం అందించాలనుకునే పెట్టుబడి ఏ



ప్రాతిపదికన అందించాలో తెలియని పరిస్థితి నెలకొంది. పొరపాట్లు జరిగితే వేల కోట్ల రూపాయల కుంభకోణం అయ్యే అవకాశం ఉంది. మంచి చేయబోతే చెడు అవుతుంది. అందుకే ఏ భూమి ఎవరి ఆధీనంలో ఉందో, పెట్టుబడి ఎవరికి అందాలో ఖచ్చితంగా తెలియాలి. అందుకే భూ రికార్డులు ప్రక్షాళన కార్యక్రమం తీసుకుంటున్నాం అని ముఖ్యమంత్రి వివరించారు.

భూ రికార్డులన్నింటినీ సరిచేసిన తర్వాత ఆ వివరాలన్నీ ఆన్ లైన్ లో పెట్టాలి. మళ్లీ భూ రికార్డులకు సంబంధించి ఏ చిన్న మార్పు జరిగినా అంతా ఆన్ లైన్ లో తెలిసిపోవాలి. బ్యాంకులు అవలంభిస్తున్న కోర్ బ్యాంకింగ్ విధానం లాంటిది భూ రికార్డుల నిర్వహణలో అనుసరించాలి. ఎటిఎం ద్వారా ఏ బ్యాంకులో, ఏ ప్రదేశంలో డబ్బులు విత్ డ్రా చేసుకున్నా వెంటనే ఆన్ లైన్ లో తెలిసిపోతుంది. వినియోగదారుడికి మెస్సేజ్ వస్తుంది. అలాగే భూ రికార్డులు కూడా ఉండాలి. పాస్ పుస్తకాల్లో ఎక్కడ మార్పు జరిగినా అంతటా తెలిసిపోవాలి. ప్రతీదీ పారదర్శకంగా జరగాలి. భూ రికార్డులను సరిచేయడానికి, ఆ తర్వాత వాటిని నిర్వహించడానికి, కోర్ బ్యాంకింగ్ లాంటి వ్యవస్థను నడపడానికి ప్రతీ రెవెన్యూ కార్యాలయంలో ఒక ఐటి అధికారిని నియమించాలి. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా రెవెన్యూ శాఖలో వెయ్యి మందిని నియమించాలి. ఎక్కువ సామర్థ్యం కలిగిన కంప్యూటర్లు, ఎక్కువ బ్రాండ్ విడ్త్ కలిగిన నెట్ కనెక్షన్ కల్పిస్తాం. రెవెన్యూ కార్యాలయాలన్ని ఒకదానికొకటి అనుసంధానం అవుతాయి అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.

రిజిస్ట్రేషన్లు కూడా పారదర్శకంగా జరగాలి. క్రయ విక్రయాలు జరిపే రైతులిద్దరూ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లాలి. రిజిస్ట్రార్ వద్ద ఇద్దరి పాసు పుస్తకాలు ఇవ్వాలి. రిజిస్ట్రార్ రెండు పాస్‌పుస్తకాలను తీసుకుని అమ్మే వారి పాస్ వుస్తకం నుంచి భూమిని తొలగించాలి.

భూ రికార్డులను సరిచేసే కార్యక్రమం సెప్టెంబర్ 15న పెద్ద ఎత్తున ప్రారంభం కావాలి. అన్ని మండలాల్లో ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి. మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కూడా తలా మూడు గ్రామాలను తీసుకుని ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనాలి. నేను కూడా మూడు గ్రామాలు ఎంపిక చేసుకుంటా. వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, రైతు సంఘాలు చురుకైన పాత్ర నిర్వహించాలి. సర్పంచ్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా క్రియాశీల పాత్ర పోషించాలి. భూ రికార్డుల ప్రక్షాళనకు సంబంధించి కొంత మంది ఉద్యోగులను కూడా తాత్కాలిక పద్ధతిపై తీసుకుంటాం అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.

పట్టణాభివృద్ధికి మహిళా సాయం

సహాయ సహకారాలు కావాలో తెలుపాలని కోరారు. మెప్మా కింద పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లు, ముఖ్యంగా మహిళా సోదరీమణుల సహకారంతో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా పట్టణాల్లో అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. వీరి సేవలను మరింతగా ఉపయోగించుకునేందుకు త్వరలోనే మరిన్ని కార్యక్రమాలను చేపడతామని తెలియజేశారు. రాష్ట్రంలోని పట్టణాల్లో నివసిస్తున్న పేదల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన పలు కార్యక్రమాలపైన, వారికి అందించాల్సిన సహాయ సహకారాల పైన మంత్రి వివిధ పట్టణాల నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్ లను అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న కేసీఆర్ కిట్లు, హరితహారం బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా పట్టణాలను ప్రకటించే కార్యక్రమం వంటివి క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్న తీరు పైన రిసోర్స్ పర్సన్‌లను అడిగి తెలుసుకున్నారు. పలు మున్సిపాలిటీలలో చేపట్టిన తడి - పొడి చెత్త కార్యక్రమాన్ని అమలు చేయడంలో, అక్కడి పట్టణ ప్రజలను చైతన్యవంతం చేయడంలో మెప్మా కీలకపాత్ర పోషించాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మాతా శిశు సంక్షేమానికి ప్రభుత్వ వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఈ నేపథ్యంలో వాక్సినేషన్, పౌష్టికాహార కార్యక్రమాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు వంటి వాటి పట్ల పట్టణ ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని కోరారు. మెప్మా ద్వారా మహిళా సోదరీమణులు చేస్తున్న సేవల గురించి ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉన్నదన్న మంత్రి కేటీ రామారావు, త్వరలోనే మెప్మా ఉద్యోగులతో సమావేశం అవుతారని తెలిపారు. దాదాపు దశాబ్దకాలం పాటు అన్ని ప్రభుత్వ కార్యక్రమాల అమలులో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేస్తున్నా, తమకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయని, వీటిని పెంచాలని రిసోర్స్ పర్సన్లు మంత్రికి విన్నవించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకుంటారని, మంత్రి మెప్మా ఉద్యోగులకు హామీ ఇచ్చారు. పట్టణాలు అభివృద్ధి ప్రభుత్వ కార్యక్రమాల అమలులో మరింత చురుగ్గా పాల్గొనాలని మంత్రి వారిని కోరారు. ఈ సమావేశంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, మున్సిపల్ డైరెక్టర్ శ్రీదేవి, మెప్మా అదనపు డైరెక్టర్లు, అన్ని జిల్లాలకుచెందిన రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

ఒబిసి క్రీమీ లేయర్ రూ.8 లక్షలకు పెంపు

ద్వారా బలమైన బ్యాంకింగ్ వ్యవస్థను రూపొందించడమే లక్ష్యమన్నారు. బ్యాంకుల ఏకీకరణ వల్ల గతంలో పాజిటివ్ ఫలితాలే వచ్చాయ న్నారు. కొత్తగా జారీ చేసిన రెండు వేల నోటును రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని జైట్లీ తెలిపారు. నష్టాల్లో నడుస్తున్న భారత్ వ్యాగన్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీని మూసి వేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. వ్యాగన్ కంపెనీ మూసివేదయం వల్ల 626 మం దికి వాలంటరీ బెనిఫిట్స్ కల్పించనున్నట్లు చెప్పారు.

పట్టాలు తప్పుతున్న మోడీ రైలు

కోసం రైల్వే శాఖ విచారణ కమిటీని వేసింది. అన్‌మాన్డ్ లెవల్ క్రాసింగ్‌ల కారణంగా అధికంగా రైలు ప్రమాదాలు జరుగుతుం డడంతో రైల్వే శాఖ విమర్శల పాలవుతోంది.

రైల్వే బోర్డు కొత్త ఛైర్మన్‌గా ఎయిర్ ఇండియా సీఎండి అశ్వని లోహని నియమి తులయ్యారు. ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్, కైఫియత్ ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘటనల కారణంగా రైల్వే బోర్డు ఛైర్మన్ పదవికి ఏకే మిత్తల్ రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో అశ్వని లోహనిని నియమించారు. రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభు సైతం రాజీనామాకు సిద్ధపడగా ప్రధాని నరేంద్ర మోడీ తిరస్కరించినట్టు వార్తలు వచ్చాయి. నాలుగు రోజుల్లో రెండు రైలు ప్రమాదాలు జరిగిన కారణంగా రాజీనామా చేసిన రైల్వే బోర్డు మాజీ ఛైర్మన్ అశోక్ మిత్తల్ స్థానంలో అశ్వని లోహనిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అశ్వని ప్రస్తుతం ఎయిరిండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టక్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వెల్లువెత్తిన ఓటరు

ఈవీఎంల మొరాయింపు వార్తలు వింటాం. కానీ, నంద్యాల ఉప ఎన్నికలో మాత్రం ఆ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. మొత్తం 255 పోలింగ్ స్టేషన్లకుగానూ కేవలం 23 కంట్రోల్ యూనిట్లు, 14 వోటర్‌వెరిఫికేషన్ ప్లేట్స్ మిషిన్లలో ఇబ్బందులు తలెత్తాయని, వెంటనే వాటిని మార్చేశాం. ఆ లెక్కన శాఖా పరంగా మేం చాలా బాగా పనిచేసినట్లే అని భన్వర్‌లాల్ అన్నారు. పోలింగ్ సిబ్బంది అంతా సురక్షింతగా ఉన్నారని, బుధవారం ఉదయం ఒక అధికారి గుండెపోటుకుగురై చికిత్స పొందుతున్నారని, ఎన్నికల విధులకు వచ్చి మంగళవారం చనిపోయిన మరో అధికారికి ఈసీ తరపున ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఆయన పేర్కొన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు సిద్ధం

టి పిసిసి నేత పొన్నాల లక్ష్మయ్య

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో టిఆర్ఎస్ నేతలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్‌పై తమకు అనుమానాలున్నాయన్నారు. గతంలో జలయగ్నంలో అవినీతి జరిగిందని టిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు అర్ధరహితమని కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి స్వతంత్ర్య దినోత్సవ ప్రసంగ పాఠం తప్పుల తడకగా ఉందన్నారు. తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని్య విమర్శించారు. ఓ వైపు కనీస మద్దతు ధరలు లేక కంది, మిర్చీ రైతులు గగ్గోలు పెడుతుంటే మంత్రులు మాత్రం అధికారాన్ని అనుభవిస్తున్నారని మండిపడ్డారు. మిర్చీ రైతులు పన్నెండు వేల రూపాయల మద్దతు ధరను అందించాలని డిమాండ్ చేశారు. పత్తి పంటను కాకుండా కందిని వేసుకోవాలని ప్రచారం చేసిన ప్రభుత్వం చివరికి కంది రైతును కూడ మోసం చేసిందన్నారు. మూడున్నరేళ్ల టిఆర్ఎస్ పాలనలో సాధించింది ఏమి లేదని పొన్నాల ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పాలనలో కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆరోపించారు. కందులకు, మిర్చీకి మద్దతు ధరలు కల్పించా లని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వాలు నడుస్తున్నా యని మండిపడ్డారు. పేరుకు పెద్ద మాటలు చెప్పిన మోఢీ అమలుచేయడంలో మాత్రం విఫలమ వుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలలో ఉన్న భ్రమలు తొలిగి పోయాయన్నారు. జిల్లాలో కాంగ్రెస్ నేతలంతా కలిసికట్టుగా ఉన్నామని రాబోయే ఎన్నిక లలో పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నేతలు గండ్ర వెంకటరమణారెడ్డి, జంగా రాఘవరెడ్డి, మాధవరెడ్డి, శ్రీధర్, ఎర్రబెల్లి స్వర్ణ, వరదరాజేశ్వర్‌రావు, ఇవి శ్రీనివాసరావు, రాజనాల శ్రీహరి, కట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

విద్యావైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- 24 గంటల ఆసుపత్రిగా పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం
- జడ్పీ పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

వరంగల్‌రూరల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. బుదవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, శాసనసభసభ్యుడు ఆరూరి రమేష్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ లతో కలిసి వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలకేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట మండలకేంద్రంలో 18 లక్షలతో నిర్మించిన శ్మశాన వాటికను ప్రారంభించి ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం పర్వతగిరి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి ఇటీవల ఆసుపత్రిని 24 గంటల ఆసుపత్రిగా ప్రకటించామని ఈనేపద్యంలో ఎటువంటి సదుపాయాలు అవసరం, మౌళిక సౌకర్యాల ఆవశ్యకతపై సంబంధిత ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసు కున్నారు. వైద్యసేవలు ఏ విధంగా అందుతున్నాయని రోగుల వద్ద ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళకు కెసిఆర్ కిట్‌ను అందిం చారు. తల్లిబిడ్డల ఆరోగ్యం పట్ల డాక్టర్‌ను అడిగితెలుసుకున్నారు. బిడ్డ క్షేమంగా ఉం దని మొదటి ప్రసవం సిజేరియన్ అయిందని రెండవ కాన్పు నార్మల్ డెలవరీ చేశామని డాక్టర్ వివరించగా అందుకు డాక్టర్‌ను నార్మల్ డెలవరీ చేసినందుకు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిని 24 గంటలు వైద్యసేవలు అందించే ఆసుపత్రిగా మార్పు చేశామని ఆసుపత్రికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు తెలిపారు. ఆపరేషన్ థియేటర్‌తో పాటు అదనంగా రెండు గదులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి అవసరమున్న మేరకు వైద్య, పారా మెడికల్ సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. నిదులు మంజూరు చేస్తాం మౌళిక సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు సిద్దం చేయాలని అన్నారు. వైద్యులు అందుబాటులో ఉంటే ప్రజలకు ఆసుపత్రిపై నమ్మకం కలుగుతుందని పిహెచ్‌సిలో ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. పర్వతగిరి జెడ్పిపాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు. పాఠశాలలో అదనపు గదులు అదునాతన కిచెన్, డైనింగ్ రూం, ల్యాబ్, ఆడిటోరియం నిర్మాణం చేపట్టాలని ఈమేరకు రెండు అంతస్థుల భవనాన్ని వారం రోజుల్లో లేఅవుట్ ప్లాన్ రూపొందించాలని అదికారులకు తెలిపారు. విద్యార్థులకు అన్నిసౌకర్యాలతో అధునాతన భవనం నిర్మించడానికి అవసరమైన నిదులను మంజూరు చేయడానికి సిద్దంగా ఉన్నామని వచ్చే ఎడాది ఆగస్టు 10లోగా నిర్మాణం పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రాష్ట్రంలో 525 గురుకుల పాఠశాలలను




ప్రారంధించినట్లు విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతులను కల్పిస్తున్నామని గురుకులాలపై ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని అదే విధంగా అన్ని మౌళిక సౌకర్యాలు కల్పిస్తు న్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ అశోక్‌ఆనంద్, డిఈ ఓ నారాయణరెడ్డి, ఆర్డిఓ మహేందర్‌జీ, స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిపి రంగు రజిత, జెడ్పిటిసి శైలజలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీఎంకు అభినందనల వెల్లువ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి :అగ్రికల్చర్ లీడర్ షిప్ 2017 కు ఎంపి కైన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్య దర్శి పార్థ సారథి, వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్ మోహన్, హార్టికల్చర్ కమీషనర్ వెంకట్రామ రెడ్డి తదిత రులు అభినందించారు.

కేసీఆర్‌పై విడివిడిగా పోరాటం చేయలేం




నల్గొండ, మేజర్‌న్యూస్ : కేసీఆర్‌పై విడివిడిగా పోరాటం చేయలేమని సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం అన్నారు. కేసీఆర్ నియంతృత్వ పాలనపై పోరాడేందుకే టీమాస్ ఫోరం ఏర్పాటు చేసామని తెలిపారు. హామీల అమలులో కేసీ ఆర్ విఫలమయ్యారని ఆయన వివరించారు. సామాజిక తెలంగాణ కోసం టీ మాస్ ఫోరం పోరాటం చేస్తుందని చెప్పుకొచ్చారు.


ఏసీబీ వలలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్



ఆదిలాబాద్, మేజర్‌న్యూస్ : ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బాపూజీ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ పట్ట ణం ద్వారకానగర్ లోని నివాసం, ఆహార భద్రత, ప్రమాణాల కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. రికార్డులను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఎనిమిది జిల్లాలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న బాపూజీని అదుపులోకి తీసుకుని హైదరాబాద్ ఏసీబీ కార్యాలయానికి తీసుకెళ్లినట్లు ఏసీబీ డీఎస్పీ పాపాలాల్ తెలిపారు.

కరీంనగర్ కాంగ్రెస్‌కు కథానాయకులు ఎవ్వరు?





- కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కరవైన నాయకులు
- పార్టీ పటిష్ఠత కోసం పనిచేయని జీవన్‌రెడ్డి, పొన్నం, శ్రీధర్‌బాబు
- సగం నియోజకవర్గాలకు లేని ఇన్‌చార్జీలు
- పార్టీ కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్న నేతలు, క్యాడర్
- సీనియర్ నాయకుల మధ్య కొనసాగుతున్న విభేదాలు
- మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్ తీరుపై అధిష్ఠానం ఆగ్ర హం
- అధికారంలో పదవులు అనుభవించిన నేతలపై క్యాడర్ మండిపాటు

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : ఉత్తర తెలంగాణలోని అతి ముఖ్యమైన జిల్లా అయిన కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటుంది. గత సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను కేవలం ఒక్క జగిత్యాల స్థానాన్ని మాత్రమే గెలుచుకున్న ఆ పార్టీ మూడు పార్లమెంటు స్థానాలలోను ఘోర పరాజయం పాలైంది. గత రెండేళ్లుగా అధికార టిఆర్ఎస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రభావం చూపింది. ముగ్గురు సీనియర్ నేతలతో పాటు మాజీ ఎంపి జి. వివే క్ పార్టీని వదిలి వెళ్లడం ఆ పార్టీకి పెద్ద మైనస్‌గా మారింది.

ప్రస్తుత జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో పాటు మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్నారు. ఆడపా దడపా వీరికి మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తోడుగా ఉంటున్నప్పటికి పెద్దగా పార్టీ కార్యక్రమాలను మాత్రం నిర్వహించలేకపోతున్నారు. ఈ మధ్య జరిగిన ఓ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కటకం మృత్యంజయం, టిపిసిసి ఎస్‌సి సెల్ ఛైర్మన్ ఆరేపల్లి మోహన్‌ల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. ఇద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అధిష్ఠాన పెద్దలు షోకాజ్ నోటీసలు జారీ చేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అసలే ప్రతిపక్షంలో ఉండ డం ఉన్న వారిని ఎలా కాపాడుకోవాలో తెలియక సతమతమవుతున్న తరుణం లో నేతల సిగపట్లు కొత్త తలనొప్పులు తీసుకువస్తున్నాయని పార్టీ సీనియర్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వేములవాడ, సిరిసిల్ల, కోరుట్లలో వలస వెళ్లిన నేతలు

జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల, కోరుట్ల నియోజకవర్గాలలో పార్టీకి నేతలు కరువయ్యారు. గత సార్వత్రిక ఎన్నికలలో సిరిసిల్ల నుండి మంత్రి కెటిఆర్ పై పోటీ చేసి ఓటమి పాలైన డిసిసిబి ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు గులాబీ కండువా కప్పుకున్నారు. ఆయన వెళ్లిన తరువాత నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మంచి చెడులను పట్టించుకునే నాయకుడు కరువయ్యారు. కెటిఆర్ సమీప బంధువు రమ్యారావును అక్కడ ఇంఛార్జిగా నియమించాలని ప్రయత్నాలు చేసినప్పటికి అవి ఇప్పటి వరకు కొలిక్కి రాలేదు. వేములవాడలో మాస్ లీడర్‌గా పేరున్న ఆది శ్రీనివాస్‌ను కాదని కాంగ్రెస్ అధిష్ఠానం బొమ్మ వెంకన్నకు గత ఎన్నికలలో టికెట్ కేటాయించారు. దీంతో ఆయన బిజెపిలోకి వెళ్లాడు. గత ఎన్నికలలో బొమ్మ వెంకటేశ్వర్లుకు డిపాజిట్ కూడ దక్కకపోవడంతో ఆయన నియోజకవర్గం వైపు కన్నెత్తి కూడ చూడడం లేదు. కోరుట్ల నియోజక వర్గం నుండి మంచి పేరున్న మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు కుటుంబ సభ్యులను కాదని కొమిరెడ్డి రాములును తెరపైకి తీసుకురావడంతో జువ్వాడి కుటుంబం టిఆర్ఎస్‌లోకి వెళ్లింది. దీంతో కోరుట్లకు భవిష్యత్‌లో కూడ మంచి నాయకుడు కరువైన పరిస్థితి ఉంది.

హుజురాబాద్, కరీంనగర్, చొప్పదండిలకు ఇంఛార్జీలు కరువు

జిల్లాలోని అత్యంత కీలకంగా మారిన అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి ఇంఛార్జీలు కరువయ్యారు. కరీంనగర్‌లో మొత్తం 13 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో హుజురాబాద్, సిరిసిల్ల, దర్మపురి, కరీంనగర్, చొప్పదండి, వేములవాడ, పెద్దపల్లి తదితర నియోజకవర్గాలకు ఇంఛార్జీలు కరువయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి గత ఎన్నికలలో పోటీచేసి ఓటమి పాలైన కేతిరి సుదర్శన్‌రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. కరీంనగర్ నుండి పోటీచేసిన రామారావు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

చొప్పదండిలో పోటీ చేసి ఓటమి పాలైన సీని యర్ దళితనేత మాజీమంత్రి సుద్దాల దేవయ్య రాజకీయాల నుండి వైదొలి గారు. దీంతో కీలకమైన నియోజకవర్గాలలో కాంగ్రెస్ నావను నడిపించే నాయ కులు కరువయ్యారని క్యాడర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పార్టీ అధిష్ఠానం ఇస్తున్న నిరసన కార్యక్రమాలన్ని ఆయా నియోజకవర్గాలలో నామమాత్రంగానే సాగుతున్నాయి. టి పిసిసికి చెందిన ముఖ్యనేతలెవ్వరు జిల్లాలో పార్టీని పట్టించుకోవడం లేదన్న విమర్శలు క్యాడర్ నుండి వ్యక్తమవుతున్నాయి.


సీనియర్ నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న సీనియర్ నేతల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. కీలకమైన నాయకులంతా ఒక్కొక్కరు పార్టీని వదిలి వెళు తుండడంతో నాయకుల మధ్య అభద్రతాభావం కొట్టిచ్చినట్టు కనపడుతుంది. జిల్లాలో పార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి. ఆయన కేవలం తన సొంత నియోజకవర్గమైన జగిత్యాలకే పరిమితమవడం కాంగ్రెస్ నేతలను కలవరానికి గురిచేస్తుంది.

కటకం మృత్యుంజయంతోపాటు ఆరేపల్లి మోహన్ వంటి నేతలు క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని పార్టీ పెద్దలు హెచ్చరిస్తున్న పుటికి పరిస్థితులలో మాత్రం మార్పు రావడం లేదు. మిగిలిన అన్ని నియో జక వర్గాలకు త్వరలోనే ఇంఛార్జీలను నియమిస్తామని పార్టీ పెద్దలు ప్రకటిస్తున్నప్పటికి ఆచరణలో మాత్రం అది సాధ్యం అయ్యే పరిస్థితులు లేవని కాంగ్రెస్ క్యాడర్ ఆందోళన చెందుతున్నారు.

టి జెఏసి పనితీరుపై ప్రజలలో వ్యతిరేకత!

వరంగల్ మేయర్ నన్నపునేని నరేందర్



మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : టి జెఏసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ మేయర్ నన్నపునేని నరేందర్ వ్యాఖ్యానించారు. బుధవారం వరంగల్ జిల్లా టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విమర్శించడమే ఆయన పనిగా పెట్టుకున్నారని అన్నారు. టి జెఏసి నేతలను పోలీసులు వేదిస్తు న్నారని చేస్తున్న ఆరోపణలలో నిజం లేదన్నారు. కాకతీయ ఉత్సవాల నిర్వహ ణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం మల్కాపూర్‌లో 9.5 టిఎంసిలతో రిజర్వాయర్ నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం పొందడం అభినందనీయమన్నారు. దీనిద్వారా నగర ప్రజల దాహార్తి తీరుతుం దని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందుకోసం ప్రయత్నించిన ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి ఆయన కృతగ్నతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసమే తెలంగాణ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని జిల్లా పార్టీ అధ్యక్షులు తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఇందులో బాగంగా దేవాదుల ప్రాజెక్టు కోసం తుపాకులగూడెం వద్ద బ్యారేజి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ విలేకరుల సమా వేశంలో కుడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, ఎల్లావుల లలితా యాదవ్, కుమార్, పోగుల సుదాకర్, చింతం సదానందం తదితరులు పాల్గొన్నారు.

మౌనికారెడ్డి మా ఏజెంట్‌ను బెదిరించారు



కర్నూల్, సూర్యప్రతినిధి: మౌనికారెడ్డి మా ఏజెంట్‌ను బెదిరించారని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి ఆరోపించారు. ఏవీ సుబ్బారెడ్డి మా కౌన్సిలర్‌ను చంపుతామని బెదిరించారని ఆయన తెలిపారు. బ్రహ్మానందరెడ్డి కౌన్సిలర్ శేషయ్యను బెదిరించారన్నారు. కొందరు స్థానిక పోలీసులు పక్షపాతంగా పనిచేశారని ఆయన అన్నారు. ఈసీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది బాగా పనిచేశారని చెప్పుకొచ్చారు. కింది స్థాయిలో మమ్మల్ని కొంత ఇబ్బంది పెట్టారని వివరించారు. చివరి సమయంలో గొడవలు సృష్టించాలని చూశారని తెలిపారు. టీడీపీ నేతలు రెచ్చగొట్టినా మేం సంయమనం పాటించామన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. నంద్యాలలో వైసీపీ జెండా ఎగరబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నైతిక విలువలకు కట్టుబడి మా తమ్ముడు ఎమ్మెల్సీ వదులుకున్నారని ఆయన తెలిపారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జ్వరంతో వణుకుతున్న జనం

- ఆసుపత్రుల్లో పెరిగిన ఓపి పేషంట్లు
- తగ్గిన ఉష్ణోగ్రతలు.. ప్రబలుతున్న వ్యాధులు
- డాక్టర్ అనుప్‌రావు

కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి : జ్వరంతో జనం వణికిపోతున్నారు. ఆసుపత్రుల్లో ఓపి పేషంట్లు భారీగా పెరిగారు. వాతావారణ మార్పుల వల్ల వ్యాధుల ప్రబలుతున్నాయి. ఇటివల కురిసిన వర్షాల కారణంగా ప్రజలు వైరల్ జ్వరం, దగ్గు, జలుబు తదితర శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. ఉమ్మడి కరీంనగర్‌జిల్లాలో అనేక మంది ప్రజలకు సీజనల్ వ్యాధులు చుట్టు ముట్టాయి. ప్రధానంగా చిన్నారులు, మహిళలు, వృద్దులు ఎక్కువగా మంచం పట్టారు. జ్వరం వస్తే కనీసం వారం రోజుల వరకు తగ్గడం లేదు. ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం కొంత చల్ల బడడంతో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. నాలాల్లో వచే మురుగు నీటి దుర్గంధం వెదజల్లుతుంది. వైరల్ జ్వరాలు ముదిరి మలేరియా, డెంగ్యు, టైఫాయిడ్ తదితర వ్యాధులు సంక్రమిస్తున్నాయి.

ఆసుపత్రుల చుట్టు జ్వరపీడితులు....

వైరల్ జ్వరాల బారిన పడిన ప్రజలు ఆసుపత్రుల బాట పట్టారు. అనేక మంది జ్వరపీడితులు ఆసుపత్రుల చుట్టు తిరుగుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రుల్లో ఓపి రోగుల సంఖ్య భారీగా పెరిగింది. ఒక్కొక్క ఆసుపత్రిలో ప్రతి రోజు ఓపి 1000 మందికి పైగా రోగులు చూపెట్టుకుంటున్నారు. ఇందులో కనీసం 100 మంది ఇన్‌పేషంట్లుగా మంచం పడుతున్నారు.ఉమ్మడి జిల్లాలోని పలు ఆసుపత్రులలో రోజుకు దాదాపు 2000 మంది రోగుల సంఖ్య పెరిగింది. ఆసుపత్రిలో ఓపి రోగుల పరిస్థితిని బట్టి వివిధ పరీక్షలు చేసి అత్యవసరమైతే ఆసుపత్రిలో చేర్చుకుంటున్నారు. ఆసుపత్రుల్లో బెడ్‌ల కొరత నెలకొంది. వైరల్ జ్వరాలతో బాదపడుతున్న రోగులను ఇన్‌పేషంట్లుగా చేర్చుకొని చికిత్స అందిస్తున్నారు. ఏ ఆసుపత్రి చూసినా రోగులతో కిటకిటలాడుతున్నాయి.

గంటల కొద్ది రోగుల నిరీక్షణ...

జ్వరాల బారినపడి ఆసుపత్రికి వచ్చిన రోగులకు గంటల తరబడి పరీక్షించడం తప్పడం లేదు. ఆసుపత్రిలో ఓపి రోగులు పెర గడంతో చికిత్స పొందడం ఆలస్యమవుతుంది. ముందుగా ఆసుపత్రి కౌంటర్‌లో ఎపీ స్లిప్ తీసుకొని జనరల్ ఫిజిషీయన్‌కు చూపెట్టుకుంటున్నారు. రోగి పరిస్థితిని బట్టి వ్యాధి నిర్ధారణ పరీక్షలకు పంపిస్తున్నారు. కేవలం సాధారణ జ్వరం, దగ్గు, జలుబు ఉంటే మందులు రాసి పంపించేస్తున్నారు. రోగికి జ్వరం ఎక్కువగా ఉండి వణుకుతుంటే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాల్సి వస్తుంది. దీంతో ఒక్కో రోగి చికిత్స పొందాలంటే చాలా సమయం పడుతుంది. ప్రధానంగా రక్త, మూత్ర పరిక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. ఈ పరీక్షలు చేసే ల్యాబ్ వద్ద నిరీక్షణ తప్పడం లేదు. ఈ విధంగా ఏ కౌంటర్ వద్దకు వెళ్లినా రోగి గంటకు పైగా వేచి చూడాల్సిందే.

వాతావరణ మార్పులే వ్యాధులకు కారణం

వాతావరణంలో వచ్చిన మార్పుల వల్లనే వ్యాధులకు కారణమైంది. దోమలు, ఈగల వ్యాప్తి పెరిగింది. ఈగలు, దోమలు వ్యాపించకుండా ఉండడానికి పరిసర ప్రాంతాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ప్రధానంగా త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిలువకుండా చూడాలి. చెత్తా చెదరాన్ని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. ప్రతిరోజు తాగే నీటిని కాచి వడబోసి తాగాలి.రెండుపూటల బోజనాలను ఎప్పటికప్పుడు సిద్దం చేసుకోవాలి. ఈ విధమైన జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవు. జ్వరం, దగ్గు, జలుబు ఉంటే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకోవాలి.



ఇందులో టీడీపీ నేతల హస్తం

వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్: క్రికెట్ బెట్టింగ్ కేసును పక్కదారి పట్టిస్తున్నారని వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. కేసులో వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రమేయం లేదని ఎస్పీ చెప్పాక నోటీసులు ఎందుకు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. అరెస్టయిన క్రికెట్ బుకీల్లో ఎక్కువ మంది అధికారపార్టీకి చెందినవారే ఉన్నారని తెలిపారు. ప్రధాన బుకీ ఇంట్లో విందుకు మంత్రులు, టీడీపీ నేతలు హాజరయ్యారని తెలిపారు. క్రికెట్ బుకీల కాల్ డేటాను బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టయిన క్రికెట్ బుకీల్లో ఎక్కువమంది అధికారపార్టీకి చెందినవారే ఉన్నారంటూ ఆయన స్పష్టం చేశారు.

జాతి గర్వించదగ్గ మహనీయుడు ఆంధ్రకేసరి

- వినోదరాయునిపాలెంలో ఆంధ్రకేసరి జయంతి
- అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి శిద్ధా
- ప్రకాశం పుట్టిన గ్రామాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తాం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖమంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. బుధవారం నాగులుప్పలపాడు మండలం వినోదరాయునిపాలెంలో టంగు టూరి ప్రకాశం పంతులు 146వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘరావు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖుడు టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాన్ని సమర్ధవంతంగా పరిపాలించారన్నారు.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర



పండుగగా ప్రకటించడం ఆయన మీద గౌరవానికి నిదర్శనమన్నారు. నిరుపేదల కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగి న్యాయవాదిగా రాణించారన్నారు. గాంధీ మహాత్మునితో స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొని బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురు నిలిచి గుండెలు చూపి ధైర్య సాహ సాన్ని చూపారన్నారు. వినోదరాయునిపాలెంలో జెకో సంస్థకు ఇచ్చిన భూము లను రద్దు చేసినప్పటికీ రైతుల అనుకూలంగా ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలో వస్తాయన్నారు. భవిష్యత్‌లో వినోదరాయునిపాలెం గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి పుట్టినగడ్డ శౌర్యం, త్యాగానికి ప్రతీక అన్నారు. వినోద రాయునిపాలెం గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తామన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈదర హరిబాబు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మాణం వలన నాగులుప్పలపాడు మండలంలోని గ్రామాలు నష్టపోయాయన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద నాగులుప్పలపాడు గ్రామాలను స్థిరీకరించి రైతులకు సాగు నీరు అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వినోదరాయుని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తామన్నారు. శాసన మండలి సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పతులు పట్టుదలతో పనిచేసి ఉన్నత స్థాయికి వచ్చారన్నారు. మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో రెవెన్యూ శాఖమంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలు చేస్తారన్నారు.

తల్లి సాక్షిగా ఎలాంటి సంబంధమూ లేదు



నెల్లూరు, మేజర్‌న్యూస్ : క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో నాకు ఎలాంటి సంబంధంలేదని వైసీపీ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ పేర్కొన్నారు. నా తల్లి సాక్షిగా చెబుతున్నా ఈరోజు నాకు ఎంతో ముఖ్యమైన పెళ్లి రోజు కానీ పోలీసుల విచారణకు రమ్మంటే వచ్చాను అని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, మా నాయకులు నమ్మితే చాలు అని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బెట్టింగ్ వ్యవహారంలో వైసీపీ కార్యకర్తలను బాధితులను చేయడం బాధాకరమన్నారు. బుకీలతో టీడీపీ నేతలకు సంబంధాలున్నా ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ప్రధాన బుకీ కృష్ణసింగ్ కాలేడేటా ను బయట పెట్టాలంటూ ఎమ్మెల్యే అనిల్ డిమాండ్ చేశారు. రూ.30కోట్ల ఆస్తులను రాజకీయాల్లోకి వచ్చి పోగొట్టుకున్నానని చెప్పారు. ప్రధాన బుకీల్లో సుళ్లూరుపేటకు చెందిన అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఒక్కడే వైసీపీ నేత. మిగిలిన ప్రధాన బుకీలంతా టీడీపీ అనుచరులేనని అనిల్ స్పష్టం చేశారు




ఏలూరులో ఇద్దరు దొంగల అరెస్ట్ : బంగారం స్వాధీనం

ఏలూరులోని ఇరువురు దొంగలను అరెస్టు చేశామని డి.యస్.పి గోగుల వెంకటేశ్వరరావు తెలిపారు. దొంగల నుండి 26 కాసుల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా, హనుమాన్ జంక్షన్ పరిధిలో శేరి నర్సన్న పాలెం గ్రామానికి చెందిన వల్లూరి సతీష్(27), ఏలూరు పాముల దిబ్బకు చెందిన దాసరి పేతురు(27) ఇరువురు కలిసి గత కొంత కాలం గా చోరీలకు పాల్పడుతున్నారన్నారు. ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తంగెళ్ళమూడి, యాదవనగర్, బాలయోగి వంతెన, గన్ బజార్, సెయింట్ థెరిసా స్కూల్ ప్రాంతాలలోని అపార్ట్‌మెంట్లలోను, దెందులూరు మండలం, గాలాయగూడెం గ్రామంలోను పలు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. వీరు తాళాలు వేసిన ఇళ్ళల్లోను, అపార్ట్‌మెంటు లోని ప్లాట్‌లలోను దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణా లను అపహరించే వారన్నారు. వల్లూరి సతీష్, దాసరి పేతురు అను దొంగ లను ఏలూరు డి.యస్.పి గోగు ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏలూ రు టూ టౌన్ సి.ఐ మధుబాబు నేతృత్వంలో సిబ్బందితో కలిసి పాత బస్టాండ్ సెంటర్ వద్ద అరెస్టుచేశామని డి.యస్.పి తెలిపారు.

ఎన్టీఆర్ గృహనిర్మాణాలపై కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి సమీక్ష

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : యన్‌టిఆర్ గృహనిర్మాణ పథకం క్రింద అర్హులైన లబ్ధిదారుల తుదిజాబితాను సెప్టెంబరు 15వ తేదీ నాటికి పంపాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. విజయవాడ నుండి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పేదల గృహనిర్మాణ వివరాలను కూలంకుషంగా పరిశీలించి ఎటువంటి తప్పులు లేకుండా నివేదికను పంపేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవా లని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు వివరాలను ఆధార్ మరియు రేషన్ కార్డుకు అనుసంధానంచేసి జాబితా వివరాలను సిద్ధం చేయడం జరిగిందని బోగస్ డేటాని తొలగించి నివేధికను వెంటనే పంపుతామని కలెక్టరు కాటంనేని భాస్కర్ ప్రధాన కార్యదర్శికి తెలుపగా ఎటువంటి తప్పులు నివేధికలో లేకుండా సరిచేసుకొని పంపాలని కలెక్టర్లను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. జిల్లాలో ఇసుక విక్రయాలపై బాధ్యతగల అధికారిని ప్రతీ ఇసుక రీచ్‌లో ఏర్పాటుచేసి విక్రయాలు ఖచ్చితంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి కలెక్టర్లను ఆదేశించారు. ఉభయగోదావరి జిల్లాలో జిల్లా బోర్డర్లను దాటి అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందని ప్రధాన కార్యదర్శి చెప్పగా జిల్లా కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ స్పందిస్తూ జీలుగుమిల్లి వద్ద చెక్‌పోస్టును ఏర్పాటుచేశామని 24 గంటలూ చెక్‌పోస్టుల సిబ్బందిని అక్రమ ఇసుక రవాణా జరగకుండా కాపలాకాస్తున్నారని కలెక్టరు ప్రధాన కార్యదర్శికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్‌టైమ్ గవర్నెన్స్ పేరున పీపుల్స్ ఫస్ట్ పథకం 1100 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ప్రజలు తమ పిర్యాదులను నేరుగా తెలియజేసేందుకు అవకాశం ఉందని ప్రధాన కార్యదర్శి తెలియజేస్తూ కలెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మీ-కోసం, ఇసుక రవాణా అంశాలపై ప్రజలు 1100 టోల్ ఫ్రీ నెంబరుకు పిర్యాదు చేయవచ్చునని ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇసుకరవాణాపై విస్తృత ప్రచారం చేయించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక రవాణా చేసుకోవచ్చుననే విషయాన్ని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని దీనికొరకు ప్రత్యేక యాప్‌ను ఆర్‌టిసి సంస్థ తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్లను ఈ యాప్‌ను వినియోగించుకొని ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. వనం-మనం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1వ తేదీ నుండి విస్తృతంగా అమలుచేయడం జరిగిందని రాష్ట్రంలో 25 కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని అయితే జూలై, ఆగస్టు మాసాల్లో కేవలం 6 కోట్ల మొక్కలను మాత్రమే నాటగలిగామని మిగిలిన మొక్కలు నవంబరు నెలలో నాటించి లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు తెలిపారు. నర్సరీ మొక్కలను నాటిన ఎడల ఎక్కువశాతం మొక్కలు పెరిగే అవకాశం ఉందని ప్రధాన కార్యదర్శి అభిప్రాయపడ్డారు. నేషనల్ హైవే అభివృద్ధి కొరకు గుండుగొలను నుంచి కొవ్వూరు రోడ్డు అభివృద్ధికై చర్యలు కొరకు ల్యాండ్ అక్విజిషన్ చేసి నేషనల్ హైవే అధికారికి అప్పగించడం జరిగిందని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు పశ్చిమగోదావరి జిల్లాలో జరుగుతున్నందున ఈ ప్రాంతంలో ప్రమాదాలు నివారించేందుకు నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు ల్యాండ్ అక్విజిషన్ చేసి స్థలాన్ని అప్పగించినప్పటికీ ఇప్పటివరకు ఏవిధమైన చర్యలు చేపట్టలేదని కలెక్టరు ప్రధాన కార్యదర్శికి దృష్టికి తీసుకురాగా దీనిపై చర్యలు చేపడతామని ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రాగునీరు, స్వచ్ఛభారత్‌మిషన్, యన్‌టిఆర్ జలసిరి, పంటకుంటలు, ఉపాధిహామీ, ఐఎవై హౌసింగ్, బెల్టుషాపులు ఎలిమినేషన్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా నెలనెలా పంపే జిల్లా ఫెర్‌ఫార్మెన్స్, యంఆర్ టీకాలు పర్యవేక్షణ, మలేరియా తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డియంహెచ్ఓ డా. కోటేశ్వరి, అటవీ శాఖాధికారులు శ్రీనివాస్, సాయిబాబా, పరిశ్రమల శాఖ జియం త్రిమూర్తులు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, డ్వామా పిడి వెంకటరమణ, ఆర్‌డబ్ల్యుయస్ యస్ఇ అమరేశ్వర రావు, ఆర్అండ్‌బి యస్ఇ నిర్మల, నిక్‌నెట్ అధికారి శర్మ, సిపిఒ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అలసత్వం వీడి బాధ్యతగా పని చేయండి

- అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు
- అటవీ సంపదను కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది
- ఎర్ర చందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయండి
- 'వనం-మనం' ఉద్యమంలా చేపట్టాలి
- అటవీ శాఖాధికారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పని తీరు మెరుగుపరుచుకుని జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అటవీ శాఖాధికారులపై ఉందని రాష్ట్ర అటవీ శాఖామంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. అవినీతి రహిత శాఖగా అటవీ శాఖ ఉండాలని మంత్రి పేర్కొన్నారు. బుధవారం రాత్రి నగరంలోని ప్రకాశం భవనంలో సీపీవో కాన్ఫిరెన్స్ హాల్లో రాష్ట్ర మంత్రి అటవీ శాఖాధికారులతో మొదటిసారిగా జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత గుంటూరు స్కూల్ సిసిఎఫ్ సూర్యానారాయణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 403 మంది సిబ్బందికి గాను 319 మంది పని చేస్తున్నారని, 102 పదవులు ఖాళీగా ఉన్నాయన్నారు. జిల్లాలో 26 శాతం అటవీ భూములు ఉన్నాయన్నారు. అటవీ శాఖాధికారులు చెక్ డ్రాయల్ అధికారం ఇవ్వాలని, అవసరమైన ఆయుధాలు సరఫరా చేయాలని కోరారు. అనంతరం మంత్రి శిద్ధా మాట్లాడుతూ ఉద్యోగుల పనితీరులో మార్పు రావాలని, అలసత్వం పనికి రాదన్నారు. అన్నీ స్థాయిల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరు నివేదికలు తెప్పిస్తున్నామన్నారు. సంపద అక్రమ రవాణాకాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అటవీ శాఖాధికారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. నిధులు కొరతగాని, సిబ్బంది కొరతపై దృష్టి సారిస్తామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉద్యోగులు పనిచేయాలన్నారు. 'వనం-మనం' కార్యక్రమం సంతృప్తికరంగా అమలు చేయడం లేదంటూ ఇకనైనా ముమ్మరం చేసి జిల్లాలో పచ్చదనం 50శాతం పెంచాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇందులో పాల్గొని పరిశ్రమల వద్ద మొక్కలు పెద్ద ఎత్తున నాటాలన్నారు. వనమనంలో ప్రజలందరూ భాగస్వాముల కావాలన్నారు.

సున్నితమైన ప్రదేశాల్లో అవసరం నిమిత్తం ఆయుధాలు త్వరలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎర్ర చందనం దుంగలను రేణిగుంటకు తక్షణమే తరలించాలన్నారు. ఉపాధి హామీ అనుసంధానంలో నీరు-ప్రగతి కార్యక్రమం ద్వార అటవీ ప్రాంతంలో జల వనరులు పెంపొంది వన్య ప్రాణాలు కాపాడాలన్నారు. వివిధ నర్సరీలకు రవాణా నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. బేస్ క్యాంపులో ఉండే ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వర్తించాలన్నారు. తుమ్మల బైలు ఎకో టూరిజం త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్రంలో అన్నీ అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టాలని, ఇందుకోసం గట్టి నిఘా ఉంచాలన్నారు. పారిశ్రామిక కాలుష్యాన్ని నివారించేందుకు కాలుష్య నియంత్రణ మండలి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.




చీమకుర్తి స్టోన్ క్రషర్స్‌లో ఉంటే కాలుష్యాన్ని నివారించాలని, నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేయాలన్నారు. దర్శి ఎర్ర చెరువు అభివృద్ధికి రూ 60 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. కార్తీక వన భోజననాలు దర్శి చెరువులో ఏర్పాటు చేయాలన్నారు. గిద్దలూరు అటవీ ప్రాంతంలోని దిగువ మెట్ల అతిథి గృహానికి రూ 15 లక్షలు, చీరాల నగరం వనంకు ఒక కోటి రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో విరివిగా నర్సరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో శ్రీశైలం సిసిఎఫ్ ఫీల్డ్ ఆఫీసర్ శరవణన్, జిల్లా సామాజిక వన విభాగం డీఎఫో మహబూబ్ బాష, మార్కాపురం, గిద్దలూరు డీఎఫ్‌వోలు విజయ చంద్రారెడ్డి ఖాదర్ బాష, గిద్దలూరు లాగింగ్ డివిజనల్ ఉప అటవీ సురక్షణ అధికారి నాగేశ్వరరావు, కాలుష్య నియంత్రణ మండలి నెల్లూరు ఇఇ ప్రమోద్ కుమార్‌రెడ్డి, అటీవీ శాఖ రేంజ్ అధికారులు తదితరులు ఉన్నారు.

ఒక భరోసా- భయానికి మధ్య ఎన్నికలు


ఎంపి రామ్మూర్తినాయుడు

కాకినాడ, సూర్య ప్రతినిధి : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు ఒక భరోసా కు, భయానికి మధ్యజరుగుతున్న ఎన్నికలుగా శ్రీకాకుళం ఎం.పి కింజరపు రామ్మోహన్‌నాయ్డు పేర్కొన్నారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత చరిత్రలో కాకినాడ నగరపాలకసంస్థ ఎన్నికల్లో టిడిపి ఎప్పుడూ పూర్తిస్థాయి విజయం సాధించలేదన్నారు. అయితే ఈ సారి మాత్రం ఒక వ్యూహాత్మకంగా కాకినాడ ను కైవశం చేసుకొనే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలియజేసారు. రాష్ట్ర విభజన అనంతరం అనేక పట్టణాలు నగరాలు ఉన్నప్పటికీ కాకినాడ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులందరి కృషితో దేశంలో తొలి 20 నగరాలలో కాకినాడ స్మార్ట్‌సిటీగా స్థానాన్ని దక్కించుకుంద న్నారు. వేలాది కోట్ల నిధులు నగరాభివృద్ధిలో పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలంటే కాకినాడలో టిడిపి విజయం ద్వారానే సాధ్యమని ఆయన తెలియజేసారు. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీలు తమ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రచారాలు నిర్వహించడం సర్వ సాధారణ మన్నారు. అయితే ఈ సందర్భంగా తమ పార్టీ చేపట్టే ఇతర పార్టీ వైఫల్యాలుచెబుతారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అయితే దీనికి భిన్నంగా నంద్యాల ఎన్నికల్లో వైఎస్ ఆర్‌సిపి అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వాడిన భాష దీనికి భిన్నంగా ఉందని కింజరపు పేర్కొన్నారు. 'నడిరోడ్డుపై కాల్చేస్తాం,బట్టలూడదీస్తాం, ఉరితీస్తాం 'అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే బాషను వాడారన్నారు. ఈ భాషపై తాము ఢిల్లీలో ఎన్నికల కమీషనర్ కు పిర్యాదు చేసామన్నారు. స్వేచ్ఛా యుత వాతావరణంలో ఎన్నికలు జరగాలనేది తమ పార్టీ విధానమన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం జేసారు. స్మార్ట్ సిటీ నిధులు రప్పించడంలో, పనులు చేపట్టడంలో జరుగుతున్న జాప్యంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలపై రామ్మోహన్‌నాయ్డు స్పందిస్తూ ఈ నిధుల సత్వర విడుదల కోసం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తోటనరసింహం కృషిచేస్తున్నారన్నారు. ఇప్పటికే రూ. 400కోట్లు కేటాయించారని, ఈ పనులకు సంబంధించి టెండర్లు ఖరారు కావలసి ఉందన్నా రు. ఎన్నికల జాప్యానికి టిడిపికి సంబంధంలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. కోర్టు కేసుల వల్లనే కాకినాడ ఎన్నికలు జాప్యం జరిగాయని రామ్మోహన్‌నాయ్డు వివరించారు. శ్రీకాకుళంలో కూడా ఈ విధంగానే ఎన్నికలు ఆలస్యం అవుతున్న విషయాన్ని కింజరపు తెలియజేసారు. అనకాపల్లి పార్లమెంట్‌సభ్యులు అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఉన్న నాయకులకు సహనం ఎంతో అవసరమన్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉంటా రు గానీ, శత్రువులు ఉండరన్నారు.



వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నంద్యాల ఎన్నికల్లో వాడిన భాషను ఎన్నికల కమీషన్ తప్పుబట్టడాన్ని ఆయన స్వాగతిం చారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 18 గంటలకు కష్టపడుతూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా రన్నారు. విడిపోయిన రాష్ట్రానికి 8 కేంద్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు వచ్చాయన్నారు. అయితే వీటికి స్థలాలను కేటాయించడంలో కొన్ని సాంకేతికపరమైన సమస్య లు ఎదురవుతున్నాయన్నారు. ఉదాహరణకు తన పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో పెట్రోలియం యూనివర్శిటీ వచ్చినప్పటికీ ఇప్పటివరకూ దానికి స్థలకేటాయింపులు చేయలేకపోయామన్నారు. సాంకేతికపరమైన సమస్యలు కారణంగా ఇటువంటి జాప్యాలు జరుగుతున్నప్పటికీ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్ళడంలో చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి మరవలేనిదన్నారు. ఈ సమావేశంలోజిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నామన రాంబాబు, రాష్ట్ర ఫిలిం ఫెడరేషన్ చైర్మన్‌అంబికా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అరికట్టేందుకు పోరాటం చేయాలి



విజయవాడ, సూర్యబ్యూరో : మట్కా జూదం, క్రికెట్ బెట్టింగ్, డ్రగ్ మాఫి యా, మద్యం బెల్టుషావులు, ఆహారపదార్థాల కల్తీ, ఇసుక మాఫియాలతో అవి నీతి తాండవిస్తోందని దీనిని వెంటనే అరికట్టేలా ముఖ్యమంత్రి చర్యలు తీసు కోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఏర్పడ్డ నవ్యాంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన మాట అటుంచి మాఫియా కోరల్లో చిక్కుకుందన్నారు. మట్కా జూదం, క్రికెట్ బెట్టింగ్, డ్రగ్ మాఫియా, మద్యం బెల్టుషావులు, ఆహారపదార్థాల కల్తీ, చందనం, ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా జరుగుతున్నాయని వాటికి అధికార యంత్రాం గానికి చెందిన కొందరు అధికారులు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పూడి తిరుపతిరావు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఇఎస్ఐ నేషనల్ బోర్డు సభ్యులు సిహెచ్.రామకోటయ్య భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల అంజిబాబు, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

నెల్లూరు, మేజర్‌న్యూస్: క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో బుకీలతో తనకు సంబంధమున్నట్లు నిరూపిస్తే తక్షణమే రాజకీయాల నుంచి తప్పుకుంటానని వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఎస్పీ పలుమార్లు ఎమ్మెల్యేల ప్రమేయం లేదని చెప్పిన తర్వాత కూడా నోటీసులు పంపించారు.



అమృత వాక్కులు

- భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడిన ధర్మాలు ఆచరిస్తే సార్థకత.
- భగవత్సాక్షాత్కారానికి మనస్సును పూర్తిగా స్వాధీన పరచుకోవాలి. యోగి మనస్సుకు లొంగకుండా, మనస్సునే ఎల్లప్పుడూ తన స్వాధీనంలో ఉంచుకోవాలి.

సూర్య ఆరాధన

మట్టి గణేషుని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుతుంది

★ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో నష్టాలే ... దొరరాజు

★పూజ మహోన్నత తపస్సు ... మట్టితోనే ఉషస్సు



రేపు ఓ మహోన్నత మైన పండుగ. పది రోజుల పాటు ప్రజలు సంతోషంతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకునే పండుగ. అదే వినాయక చవితి. ఈ నవరాత్రి ఉత్సవాలు నగరంలోని కాలనీలు, వీధులు, కూడళ్ళు ఒకటేమిటి ఎక్కడ చూసినా చిన్నారుల నుంచి పండు ముసలి వరకు ఆయా కాలనీ, బస్తీలలో మండపాలను ఏర్పాటు చేసి చిన్నపాటి నుంచి భారీ విగ్రహాలు ఏర్పాటు చేసుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో గణేషుడికి పూజలు నిర్వహిస్తారు. ఎవరికి వారు తమ కాలనీలో గణేషుడి విగ్రహం పెద్దదంటే, కాదు తమ వీధిలో ఏర్పాటు చేసిన గణేషుడే గొప్ప అని ఎవరికి వారు అనుకుంటారు.

కాని రసాయనాలతో ఏర్పాటు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి ఇబ్బంది తలెత్తుతుందన్న విషయాన్ని కూడా గ్రహించాలి. ఓ ఆలోచన అనేక మార్పులకు శ్రీకారం చుడుతుంది. ఓ సంఘటన మరో అడుగుకు శ్రీకారం చుడుతుంది. ఓ విషాద సంఘటన అనేకానేక మార్పులకు శ్రీకారం చుడుతుంది. వేసే తొలి అడుగు మహా ప్రస్థానానికి నాంది పలుకుతుంది. సమాజహితం కోసం చేసే ప్రతి కార్యం ప్రజల ద్వారా ఆశీర్వదించబడుతుంది. ఆచరించబడుతుంది. సమాజహితం, శ్రేయస్సు కోసం కెపిహెచ్‌బికాలనీకి చెందిన దొరరాజు అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం ఇతోదికంగా కృషి చేస్తున్నారు. అందుకోసం పదమూడేళ్ళ క్రితం విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీనికితోడు మండపాలు, అసోసియేషన్‌లంటూ పోటాపోటీగా తాము పెద్ద వినాయకుడిని ప్రతిష్టించామంటే, తాము పెద్ద వినాయకున్ని ప్రతిష్టించామని చెప్పుకునే రోజులవి. కాని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించిన గణనాథులను నవరాత్రుల అనంతరం నిమజ్జనం చేయడంతో నగరంలోని చెరువులు, కుంటలు కలుషితమవుతాయని గ్రహించాడు. దాంతో 2005లో మొట్టమొదట మట్టి గణనాథుల రూపకల్పనకు శ్రీకారం చుట్టి తక్కువ ధరకు విక్రయించడం మొదలెట్టాడు. ఆ తర్వాత క్రమంలో ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యాడు. అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే రంగురంగుల, వివిధ ఆకృతుల మట్టిగణనాథుల ప్రతిమల మక్కువలో పడ్డ



ట్రీగార్డు స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. తాను సంపాదిస్తున్న దాంట్లో నుంచి సొంత ఖర్చులతో ప్రతిమలను తయారు చేసి, వినాయకచవితి పండుగకు మూడు రోజుల ముందు వేల సంఖ్యలో ప్రతిమలను పంపిణీ చేసి పర్యావరణంపై తనకున్న ప్రేమను చాటుతున్నారు.

సంకల్పానికి విషాద సంఘటనే కారణం ...

దొరరాజు మచిలీపట్నం నివాసి. సుమారు 22 సంవత్సరాల క్రితం తన ఊరిలో మిత్రుడితో కలిసి బస్సులో ప్రయాణం చేస్తున్నాడు. ఆ బస్సులో ఓ పత్రిక తిరగేస్తుండగా స్థానికంగా ఓ ఆవుకు పశువైద్యులు ఆపరేషన్ చేసి, దాని కడుపులో నుంచి 25 కిలోల ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. ఈ వార్త దొరరాజులో చలనం తెచ్చింది. అంతే వెంటనే ఎలాగైనా ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని నిర్ణయించుకున్నాడు. అదే సమయంలో తాను పనిచేస్తున్న సంస్థలో స్థానచలనం కలగడంతో దొరరాజు మచిలీపట్నం నుంచి నిజామాబాద్, ఆ తరువాత హైదరాబాద్‌కు బదిలీ అయ్యాడు. అలా 17 ఏళ్ళ క్రితం నగరానికి చేరుకున్న ఆయన కెపిహెచ్‌బిలో స్థిరపడ్డాడు. తాను చేస్తున్న ఉద్యోగంతో అనుకున్న సంకల్పం సాధించలేదని గ్రహించి, తాను పనిచేస్తున్న శ్రీరాం చిట్స్ ఉద్యోగానికి స్వస్తి పలికి, స్వతహాగా ఆలివ్ స్వీట్ షాపు పేరుతో రెండో ప్రస్థానాన్ని ప్రారంభించాడు. కాని దొరరాజుకు సంతృప్తికరంగా లేకపోవడంతో పాటు తన మెదడులో ఒకటే ఆలోచన. సమాజం కోసం ఏదో చేయాలనే తపన అతన్ని నిలవనీయలేదు. అనుకున్నదే తడువుగా తాను చేసే వ్యాపారంలో ప్లాస్టిక్ బ్యాగులను వాడొద్దని నిశ్చయించుకుని పేపర్ బ్యాగుల ద్వారానే తన మిఠాయి షాపులో మిఠాయిలు కొనుగోళ్ళు చేసిన కస్టమర్లకు పార్సిల్ అందించడంతో పాటు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను సైతం వివరించేవాడు. ఇలా ఆయన అనతికాలంలోనే ట్రీగార్డు స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. తొలినాళ్ళలో పచ్చదనం - పరిశుభ్రత పేరుతో కార్యక్రమాలను కొనసాగించినా ఆయన దృష్టి మాత్రం వినాయక ప్రతిమలపై పడింది. అప్పటికే నగరంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించే వివిధ రకాల వినాయక ప్రతిమలు స్థానికులను జనానికి, మట్టి గణపతి ప్రతిమలు రుచించలేదు. దీంతో ఆయన లక్ష్యాన్ని దిశను మార్చుకుని మండపాలలో నెలకొల్పే వినాయక ప్రతిమల ద్వారా మార్పు తేలేమని, ప్రతి ఇంట్లో వినాయకున్ని ప్రతిష్టించే వారికి మట్టి ప్రతిమలను అందజేయాలని సంకల్పించారు. వెంటనే కూకట్‌పల్లిలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో వినాయక చవితికి మూడు మాసాల ముందు నుంచే మట్టిగణపతి ప్రతిమలపై అవగాహన కల్పించడం పనిగా పెట్టుకున్నాడు. అంతేకాకుండా విద్యార్థులను వినాయక విగ్రహాల తయారీకి ఆహ్వానించాడు. ఇలా మెల్లగా దొరరాజు చేసే కార్యక్రమాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. చివరకు దొరరాజు సంకల్పించిన కార్యాన్ని జీహెచ్‌ఎంసీ దృష్టిని ఆకర్షించడంతో నేరుగా ఉన్నతాధికారులు ఆయనను పిలిపించుకుని క్లే గణేషా కాన్సెప్ట్‌ను ఆచరణలో పెట్టింది. వాస్తవాలను అంగీకరించిన జీహెచ్‌ఎంసీ మూడేళ్ళుగా క్లే గణేషా పేరుతో పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని నగరవాసులకు పిలుపునిచ్చింది. అంతేకాకుండా గతేడాది దొరరాజుకు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి కూడా పిలుపు అందింది. నగరంలో క్లే గణేషా పేరుతో కార్యక్రమాలు చేపట్టనున్నామని ఉచితంగా మట్టి ప్రతిమలను తమ శాఖకు అందియ్యాలని కోరడంతో దొరరాజు ఒప్పుకున్నాడు. ఇలా తాను చేస్తున్న పర్యావరణ పరిరక్షణ సమాజహిత కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అనూహ్య స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందంటున్నాడు.

9 మాసాల ముందు నుంచే ...

ప్రతి యేటా దొరరాజు మట్టి గణపతి ప్రతిమల తయారీకి 9 నెలల ముందు నుంచే శ్రీకారం చుడుతాడు. రెండు శిబిరాల్లో దొరరాజు ఏటా మట్టి గణపతి ప్రతిమలను మరో శిబిరంలో అడుగు, మూడు అడుగులు, ఐదు అడుగుల ప్రతిమలను తయారు చేస్తుంటాడు. ఇలా పెద్ద ప్రతిమలను విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయం ద్వారా ఉచితంగా చిన్న ప్రతిమలను పంపిణీ చేస్తాడని దొరరాజు తెలిపాడు. వీటి తయారీకి బెంగాల్, మచిలీపట్నం, రాజమండ్రి తదితర నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులను పిలిపిస్తాడు. చెరువుల నుంచి మట్టి తెచ్చే కార్యక్రమంతో మొదలై విగ్రహాల తయారీ రూపుదిద్దుకోవడం వరకు దొరరాజు అన్నీ తానై ముందుండి కార్యక్రమాన్ని నడిపిస్తాడు. రెండేళ్ళుగా విగ్రహాల తయారీలో మార్పులు చోటు చేసుకున్నాయని వెయిట్‌లెస్ గణేశులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నాడు. అంతకు ముందే తయారు చేయబడ్డ అచ్చులలో బంకమట్టిని నింపి ఓపూట వాటిని ఎండబెడతాడు. అనంతరం అచ్చులను అన్నీ కలిపి ఓ చోట చేర్చి విగ్రహానికి రూపం చేకూరుస్తారు. అనంతరం వారం రోజుల పాటు అలాగే ఉంచి విగ్రహానికి తల, మొండెం, చేతులను జోడించి మట్టి విగ్రహాలకు ప్రాణం పోస్తాడు.

దొరరాజు ...

ప్రజలందరూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో పాటు ఘనంగా నిర్వహించుకోవాలి. అయితే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించండి. ప్రజలందరికీ నా హృదయపూర్వక వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు.

దొరరాజు ...

ప్రజలందరూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో పాటు ఘనంగా నిర్వహించుకోవాలి. అయితే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజించండి. ప్రజలందరికీ నా హృదయపూర్వక వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు.







రంగనాథస్వామి దేవాలయం, శ్రీరంగం

ఎంతో పవిత్రమైనది. వేయి సంవత్సరాలకు పైబడిన చరిత్రకల్గినది.. శ్రీరంగంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయం. భారతదేశంలో వున్న అతి పురాతనమైన పెద్ద ఆలయాలలో ఇదీ ఒకటి. దాదావు 156 ఎకరాలలో విస్తరించిన ఈ మహాప్రాంగణం ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో యాత్రికులతో నేటికీ శోభిల్లుతున్నది. ఈ ఆలయం 10 వ శతాబ్దంలో నిర్మించినట్లు అక్కడ వున్న శిలాశాసనాల ద్వారా తెలుస్తున్నది. 9వ శతాబ్దం మొదలు 16వ శతాబ్దం వరకు చోళ, పాండ్య, కోసల మరియు విజయనగర రాజుల పర్యవేక్షణలో ఈ ఆలయం ఎంతో అభివృద్ధి చెందింది. నిజానికి కావేరి నదిలో కల ఒక చిన్న ద్వీపం శ్రీరంగం క్షేత్రం. ఆ ద్వీపంలో పచ్చని చెట్ల మధ్య రంగనాథుని దేవాలయం ఎత్తన గోవురాలతో ఎంతో హృద్యంగా, నేత్రశోభితమై మనసుకు ఎంతో ప్రశాంతతను చేకూరుస్తుంది.




ఇక్కడ నిర్మితమైన స్వామివారి మహా రాజగోపురం ఆసియాలోనే అతి పెద్ద గోపురం. ఈ గోపురం 13 అంతస్తులతో దాదావు 240 అడుగుల ఎత్తు వుంటుంది. ఈ రాజగోపురం మీద వున్న 13 బంగారు శిఖరాలు ఎంతో ప్రకాశవంతంతో ఠీవిగా వుంటాయి. ఈ గోవురాల మీద చెక్కిన శిల్పకళాకృతులు ఎంతో అందంగా మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ ..మన వురాతన సంప్రదాయాలను తమలో ఇముడ్చుకొని రక్షిస్తున్నాయేమో అనే భావన కల్గిస్తాయి.

ప్రపంచంలోనే అతి పెద్దదైన అంకార్ వాట్ దేవాలయం శిధిలావస్థలో వున్నది కనుక శ్రీ రంగనాథుని మహా ప్రాంగణమే ప్రస్తుతం ప్రపంచంలోనే నిత్యపూజలతో అలరారుతున్న అతి పురాతనమైన, అతి పెద్దదైన క్షేత్రమే కాక ఎత్తన గోవురాన్ని కూడా కలిగివున్న ఆలయం అని చెప్పక తప్పదు. ఈ మహా ప్రాంగణం పొడవు దాదావు 4 కిలోమీటర్లు. 7 ప్రాకారాలు, 21 గోవురాలు, 2 రాజగోవురాలు కలిగిన ఈ ఆలయం నిత్యం వేలాదిమంది భక్తుల రంగనాథుని సంకీర్తనలతో పరిఢవిల్లుతోంది.



ఇక్కడ పరివార దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట జరిగి, స్వామితో పాటు నిత్య దూపదీప నైవేద్యాలతో శోభిల్లుతున్నాయి. దాదావు 50 మంది పరివార దేవతామూర్తులు ఆ రంగనాథుని నీడలో నిత్య కైంకర్యాలు అందుకుంటున్నారు. ఇక్కడ 25 అడుగుల అతిపెద్ద గరుడాళ్వార్ విగ్రహం ఉండడమే కాక చక్కటి వైష్ణవ సంప్రదాయ రీతుల్లో ఉన్న శిల్పసంపదతో ఒక ఆళ్వార్ మంటపం ఉంది. 8 శతాబ్దంలో భగవత్ శ్రీ రామానుజాచార్యులు పరమపదించినవుడు ఈ ఆలయం లోనే ఆయన పార్థివ దేహాన్ని భద్రపరచారని వైష్ణవుల నమ్మకం. ఆళ్వారులు స్తుతించిన నూట యెనిమిది దివ్యదేశాలలో శ్రీ రంగం ప్రముఖమైనది. ఇక్కడ ఉన్న మరో విశేషం ఏంటంటే తిరుమలలో లాగా ఇక్కడ కూడా నిత్యాన్నదానం జరుగుతుంది. అది కూడా రోజంతా వుంటుంది. కనుక రంగనాథుని కరుణాకటాక్షాలకై వచ్చే భక్తులకు ఆకలి భాధలుండవు. శ్రీరంగ పట్టణం చెన్నై మహా నగరానికి సమీపంలో వుంది. ఇక్కడి వసతి సదుపాయాలు కూడా ఎంతో బాగుంటాయి. అన్నీ కాటేజీలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోనే నడుస్తాయి. ఒక్కసారి శ్రీరంగనాథున్ని దర్శించుకుంటే అల వైకుంఠపురానికి వెళ్లి శ్రీ మహావిష్ణువును దర్శించుకున్న పుణ్యం లభిస్తుంది.





cinema@suryaa.com

సూర్య సినిమా


సూర్య
హైదరాబాద్
గురువారం
24 ఆగస్టు 2017



ప్రస్తుత రోజుల్లో ఒక సినిమా జనాల వరకు వెళ్లాలంటే ప్రమోషన్స్ తప్పకుండా అవసరం. ఎంత చిన్న బడ్జెట్ తో తెరకెక్కుతున్న సరే ప్రమోషన్స్ కి మాత్రం అస్సలు వెనుకడుగు వెయ్యడం లేదు సినిమా వాళ్ళు. ఎందుకంటే కంటెంట్ ఉన్న చిత్రాలు కూడా ఒక్కోసారి ప్రమోషన్స్ సరిగ్గా చేయకపోవడం వల్లే ఫ్లాప్ అవుతుంటాయి. అందుకే ఈ సారి నాగార్జున కూడా పీఆర్ ఓగా అవతారం ఎత్తాడు. అది కూడా ఆయన సినిమాకి కాదు. తన రెండవ కుమారుడైన అఖిల్ సినిమా కోసం.

అందులోను సక్సెసే

ఇప్పటికే తన పెద్ద కుమారుడి రారొండోయ్ వేడుక చూద్దాం సినిమాలకు దగ్గరుండి తన హోమ్ బ్యానర్ లో నిర్మించి ప్రమోషన్స్ బాధ్యతలు కూడా తీసుకొని ఆ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించారు. సోషల్ మీడియాలో – ప్రెస్ మీట్స్ తో కలిసి సినిమాకు హైప్ ని తెచ్చి చైతూకి మంచి బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వడంలో సక్సెస్ అయ్యాడు నాగ్. ఇప్పుడు అదే తరహాలో అఖిల్ సినిమాకు ఒక స్పెషల్ పిఆర్ ఓ గా తన శక్తికి మించి కష్టపడుతున్నాడు నాగ్. మొదటి సినిమాతో ఊహించని ఎదురు దెబ్బను తిన్న అఖిల్ రెండవ సినిమా సక్సెస్ కోసం మాత్రం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాడు. నాగార్జున కూడా అఖిల్ సినిమాకు సోషల్ మీడియా ద్వారా ప్రమోషన్స్ ని ఓ రేంజ్ లో చేస్తున్నాడు. ఇప్పటికే పాటలో టైటిల్ ఉం దంటూ జనాలకు ఓ పజిల్ ని వదిలి వారిచేత హలో అనిపించి అదే టైటిల్ అని చెప్పేశాడు. ఇదంతా బాగానే ఆకట్టుకోంది. సినిమా కోసం ఇదే తరహాలో ప్రచారం చేస్తే.. హైప్ ఆటోమ్యాటిక్ గా వస్తుంది. ఈ సినిమాను కూడా నాగార్జున తనే నిర్మిస్తున్నాడు. మనం దర్శకుడు విక్రమ్ కె కుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలను పెట్టుకున్నాడు అఖిల్. అలాగే అక్కినేని ఫ్యామిలీ కూడా అఖిల్ సినిమా కోసం ఎవరి స్టైల్ లో వారు ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. చూడాలి మరి అక్కినేని పిఆర్ ఓ టీమ్ వర్క్ ఎంతవరకు సక్సెస్ అవుతుందో..



జక్కన్న చరణ్ కాంబినేషన్

మెగాస్టార్ చిరంజీవి కొత్త సినిమా సై రా మోషన్ పోస్టర్ లాంచింగ్ కోసం రాజమౌళి రావడం.. రామ్ చరణ్ పక్కనే కూర్చుని ముచ్చట్లు చెప్పడం.. ఇద్దరూ ఒకే వేదిక మీద కనబడటం.. ఒకరి గురించి ఒకరు మాట్లాడటం.. ఇదంతా చూడగానే మగధీర కాంబినేషన్ మళ్లీ చూడజబోతున్నామన్న ప్రచారం మొదలైపోయింది. తన తర్వాతి సినిమా ఏదో ఇంకా తేల్చని సమయంలో ఓ పెద్ద దర్శకుడు.. ఇంకేదైనా సినిమాకు సంబంధించిన వేడుకకు హాజరయ్యాడంటే.. ఆ కాంబినేషన్ తెరమీదికి రాబోతుందన్న సంకేతాలు రావడం మామూలే. ఐతే రాజమౌళి విషయంలో ఇలా ఆలోచించడానికి వీల్లేదనే చెప్పాలి. మగధీర చేయడం ద్వారా రాజమౌళికి మెగా ఫ్యామిలీతో అనుబంధం ఉండటం.. పైగా రాజమౌళి చేతుల మీదుగా మోషన్ పోస్టర్ లాంచ్ చేయిస్తే.. సై రాను పాన్ ఇండియా మూవీగా మలచాలన్న ప్రయత్నానికి ఊతం లభిస్తుందని భావించడం వల్ల జక్కన్న ఈ కార్యక్రమానికి వచ్చి ఉండొచ్చు.

ఐతే ఈ ఫంక్షన్ కు ముడిపెట్టకుండా మామూలుగా చూస్తే.. రాజమౌళి–రామ్ చరణ్ కాంబినేషన్ రిపీటయ్యే అవకాశాల్ని పూర్తిగా అయితే కొట్టిపారేయలేం. ఎందుకంటే సుకుమార్ దర్శకత్వంలో రంగస్థలం పూర్తయ్యాక చరణ్ ఏం చేయాలో ఏమీ తేల్చుకోలేదు. ఎవరికీ కమిట్మెంట్ ఇవ్వలేదు. మరోవైపు రాజమౌళి కూడా తన తర్వాతి సినిమాకు హీరో విషయంలో ఏ నిర్ణయం తీసుకోలేదు. చరణ్ కాకుండా తెలుగులో ఏ స్టార్ హీరో కూడా అందుబాటులో లేడిప్పుడు. ఎన్టీఆర్.. జై లవకుశ తర్వాత త్రివిక్రమ్.. కొరటాల శివలతో సినిమాలు చేయాల్సి ఉంది. ప్రభాస్ సాహోలో మునిగిపోయాడు. అల్లు అర్జున్ నా పేరు సూర్యతో పాటు లింగుస్వామి సినిమాను లైన్లో పెట్టాడు. మహేష్ బాబు.. పవన్ కళ్యాణ్ కూడా వేరే కమిట్మెంట్లతో ఉన్నారు. మిగతా హీరోల పరిస్థితీ భిన్నంగా ఏమీ లేదు. ఐతే ఈ స్టార్లలో ఎవ్వరైనా సరే.. రాజమౌళి సినిమా చేస్తానంటే వేరే కమిట్మెంట్లను పక్కన పెట్టి మరీ ముందుకొస్తారనడంలో సందేహం లేదు. కానీ వాళ్లెవరినీ రాజమౌళి డిస్టర్బ్ చేయాలని అనుకోకపోవచ్చు. ఒకవేళ తాను ఓకే చేసిన కథకు చరణ్ సరిపోతాడనుకుంటే అతడితోనే సినిమా చేసే అవకాశాల్ని కొట్టిపారేయలేం. ఐతే హీరో ఎవరైనప్పటికీ రాజమౌళి ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్యకు చేయడం మాత్రం ఫిక్స్.



రఘువరన్ బి.టెక్ తెలుగులో పెద్ద హిట్టవ్వడంతో దీని సీక్వెల్ విఐపి–2 ను తమిళంతో పాటు తెలుగులో కూడా రూపొందించి ఈ శుక్రవారం రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన, దర్శకురాలు సౌందర్య మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం..

పనంటే చాలా ఇష్టం

తెలుగులో కూడా చేయడానికి కారణం... అవును. రఘు వరుణ్ బి.టెక్ హిట్టవ్వడంతో దీన్ని తెలుగులో కూడా చేయడం కరెక్ట్ అనుకున్నాను. నటుడిగా నాకు ఇదే మొదటి తెలుగు సినిమా.

రిలీజ్ ఎందుకు ఆలస్యమైంది... ముందుగా రెండింటినీ ఒకేసారి విడుదలచేయాలని అనుకున్నాం. కానీ కొన్ని కారణాల తెలుగు ఆలస్యమైంది. ఇక తమిళంలో ఆ తమిళంలో ఆగష్టు 11 దాటితే మంచి రిలీజ్ డేట్ లేదు. అందుకే అక్కడ ముందుగా రిలీజ్ చేశాం. ఇక తెలుగులో ఈ నెల 25 అన్ని విధాలా మంచి తేదీ అని భావించి రిలీజ్ చేస్తున్నాం.

విఐపి–2 కి రఘువరన్ బి.టెక్ కు తేడా ... ఈ సినిమాలో హీరో పాత్ర, సెంటిమెంట్స్. కామెడీ, మాస్ ఎలిమెంట్స్ అన్నీ రఘువరన్ లో ఉన్నట్టే ఉంటాయి. కాజల్ మేడమ్ పాత్రను నేను ఎలా ఎదుర్కొన్నాను అనేదే ఇందులో కొత్తగా కనిపించే పాయింట్.

సౌందర్యే డైరెక్టర్... నేను ఈ స్క్రిప్ట్ రాయగానే సినిమాను ఎలా స్టార్ట్ చేయాలి అనే దానిపై అస్సలు క్లారిటీ లేదు. అదే టైమ్ లో ఈ చిత్ర నిర్మాత థానుగారికి ఒక సినిమా చేయాల్సి ఉంది. సౌందర్య ఆలోచనలు కూడా గ్రాండ్ గానే ఉంటాయి. అందుకే ఈ సినిమాకు ఆమే కరెక్ట్ అని నిర్ణయించాం.

సౌందర్యగారు మీరు చెప్పండి ధనుష్ గారు రాసిన స్క్రిప్ట్ ... ఫస్ట్ డ్రాఫ్ట్ చూడగానే చాలా బాగా అనిపించింది. ఎందుకంటే రఘువరన్ గురించి ఆయనకే బాగా తెలుసు. అందుకే ఆయన రాసిన కథ బాగా నచ్చింది.

కాజల్ గారికి ముందే చెప్పారా... ఆమెకు అన్నీ తెలుసు. ఆమె కేవలం తమిళ సినిమా మాత్రమే చేయాలని అనుకోలేదు. హిందీ కానిది ఏదైనా చేయాలని అనుకున్నారు. కానీ హిందీ కాకుండా ఆమెకు వచ్చిన భాష తమిళ్ కాబట్టి అందులో చేస్తే సౌకర్యంగా ఉంటుందని భావించారు. తెలుగులో చేయడం పట్ల ఆమెకు ఎలాంటి అభ్యంతరం లేదు.

షూట్ చేయడానికి ఎన్ని రోజులు పట్టింది... తమిళ్, తెలుగులో చేయడనికి 52 రోజులు పట్టింది. తెలుగు చేసేప్పుడు అందరూ తెలుగులో మాట్లాడితే కాజల్ మేడమ్ ఒక్కరే తమిళంలో మాట్లాడేవారు. ఒకవేళ ఆమె తెలుగులో మాట్లాడు ఉంటే ఇంకా ఎక్కువ సమయం పట్టేది.

ఇండస్ట్రీని, బాలీవుడ్ని, హాలీవుడ్ని వేరు చేసే అంశాలు... నేను ఎలా పని చేస్తున్నాను, సినిమా చేసేవాళ్ళు ఎలా చేస్తున్నారు అనేది ఎక్కడైనా తేడా చూపిస్తుంది. బాలీవుడ్ నుండి పర్ఫెక్షన్ ఎలా ఉం టుందో నేర్చుకున్నాను. ఇది నా వ్యక్తిగత ఉద్దేశ్యం మాత్రమే.

రోజులుగా బిజీ బిజీగా ఉన్నారు కదా రిలాక్సేషన్ కోసం... నాకు పనిచేయడమే రిలాక్సేషన్. ఎప్పుడూ పని చేస్తూనే ఉంటాను. చిన్న పిల్లలకు ఆడుకోవడం ఎలాగో నాకు పనిచేయడం అలాగే. చేసే పనిని ఎంజాయ్ చేస్తూ చేయాలని అనుకుంటాను.

రాబోయే శుక్రవారం విడుదలకానున్న సినిమాల్లో అర్జున్ రెడ్డి పైనే అందరిలోనూ అమితాసక్తి ఉంది. దీంతో చిత్ర యూనిట్ కూడా విడిదలపట్ల ఆతురగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం..



నా చుట్టూ జరిగిన సంగతులే స్ఫూర్తి

సినిమా గురించి... సినిమా ఎమోషనల్ గా ఉంటుంది. పాత్రలు కూడా పూర్తిగా ఎమోషన్ మీదే నడుస్తాయి.

సినిమా కథేమిటి... చాలా మందికి నిజ జీవితంలో బ్రేకప్ లవ్ స్టోరీ ఉంటుంది. ఆ లవ్ స్టోరీలో ఉండే డార్క్ మూడ్ మీద సినిమా తీయాలనుకున్నాను. ఆ ఆలోచనలో నుండి వచ్చిందే ఈ సినిమా.

హీరో విజయ్... చాలా బాగా చేశాడు. వారం రోజులు వర్క్ షాప్ చేసిన తర్వాత అతన్ని చూజ్ చేసుకున్నాను. థియేటర్లలో అతని పెర్ఫార్మెన్స్ మీ మతి పోగొడుతుంది.

అర్జున్ రెడ్డి పాత్రకు ఇన్స్పిరేషన్ ... నా జీవితంలో నా చుట్టూ జరిగిన సంఘటనల ఆధారంగా, వ్యక్తుల ఆధారంగా స్ఫూర్తి పొంది స్క్రిప్ట్ రాసుకున్నాను. నేను కూడా లవ్ ఫెల్యూర్నే. ఇందులో నా అనుభవాలు కూడా కొన్ని ఉన్నాయి.

మీ బ్యాక్ గ్రౌండ్... నాది వరంగల్. నేను ఫిజియోథెరపీ చేశాను. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో ఫిలిం మేకింగ్లో పీజీ చేశాను.

ఇంతకుముందు సినిమాలు... నాగార్జునగారి కేడి సినిమాకు డైరెక్షన్ డిపార్ట్మెంట్లో పనిచేశా. ఆ తర్వాత మళ్ళీ మళ్ళీ ఇది రానిరోజు కి స్క్రిప్ట్ వర్క్ చేశాను.

లిప్ లాక్ పోస్టర్ల వివాదం... ఆ పోస్టర్లో తప్పుందని నేను అనుకోను. ఎందుకంటే అదొక డీప్ ఫీలింగ్. పోస్టర్ చూస్తే హీరో హీరోయిన్ ఇద్దరూ కళ్ళు మూసుకునే ఉంటారు. ఆ ఫిలింగ్ను క్యాచ్ చేస్తారని అనుకున్నా కానీ కొందరు అందులో అశ్లీలతను వెతికారు.

సెన్సార్ బోర్డు అభ్యంతరం... అవును. సెన్సార్ బోర్డు కొన్ని పదాలకు అభ్యంతరం చెప్పింది. వాటిని మ్యూట్ చేశాం. అవేమంత తప్పుపట్టాల్సిన పదాలు కాదు. ఆ పాత్ర, అది ఉన్న పరిస్థితులకు ఆ పదాలే కరెక్ట్. కానీ సెన్సార్ బోర్డు అడ్డు చెప్పడం వలన తీసేశాం.

సినిమా రన్ టైం... ఒక్కో సినిమాకి కొంత టైమ్ పిరియడ్ ఉంటుంది. ఎమోషనల్గా చెబితే ఆ రన్ టైమ్ బోర్ కొట్టదు. ఈ సినిమాకు అంతే. మూడు గంటలు పెద్ద విషయం కాదు. ఎందుకంటే సినిమాలో ఎమోషనల్ కంటెంట్ ఉంది కాబట్టి.

సినిమాకు ఇంత హైప్... టీజర్ కైతే అంతలా క్రేజ్ వస్తుందని అనుకోలేదు. కానీ ట్రైలర్కు మాత్రం ముందుగానే ఊహించాం. అనుకున్నట్టే వచ్చింది.

కథ ముందుగా శర్వాకి చెప్పారని విన్నాం... అవును. ముందుగా శర్వాకు కథ చెప్పాను. కానీ వర్కవుట్ కాలేదు. ఆ తర్వాత విజయ్ కు చెప్పాను. కథలో మార్పులైతే ఏం చేయలేదు.

హీరోయిన్కు సినిమాలో లిప్ లాక్స్... చెప్పలేదు. ఎందుకంటే ఆమె జబల్ పూర్ లో స్టేజ్ ఆర్టిస్ట్. అక్కడి వాళ్లకు పెర్ఫార్మన్స్ అనేది దైవంతో సమానం. సినిమాకు అవసరం అనిపిస్తే ఎలాంటి సన్నివేశమైనా చేస్తారు. వాళ్ళ సంగతి నాకు ముందే తెలుసు కనుక లిప్ లాక్స్ గురించి చెప్పలేదు.

నెక్స్ట ప్రాజెక్ట్స్... రెండు స్క్రిప్ట్స్ రెడీగా ఉన్నాయి. ఒక పెద్ద హీరో నుండి కాల్స్ కూడా వస్తున్నాయి. ముందు ఇది సక్సెస్ అయితే నెక్స్ట స్క్రిప్ట్ మీద వర్క్ చేస్తాను.



సెప్టెంబర్ 8న వీడెవడు

సచిన్, ఇషా గుప్తా హీరో హీరోయిన్లుగా వై కింగ్ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై తాతినేని సత్య దర్శకత్వంలో రైనా జోషి నిర్మించిన చిత్రం వీడెవడు. ఈ సినిమా సెప్టెంబర్ 8న విడుదలవుతుంది. ఈ సందర్భంగా మంగళవారం హెదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్లో జరిగింది. ఈ కార్యక్రమంలో సచిన్ జోషి, దర్శకుడు తాతినేని సత్య, సి.కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శివప్రసాద్ గుడిమిట్ల తదితరులు పాల్గొన్నారు.

దర్శకుడు తాతినేని సత్య మాట్లాడుతూ – "ఎస్.ఎం.ఎస్, భీమిలి కబడ్డీ జట్టు, శంకర సినిమాలు అన్నీ రీమేక్ చిత్రాలే. నేను తెలుగులో చేసిన స్ట్రయిట్ మూవీ వీడెవడు. బినేంద్ర మీనన్ సినిమాటోగ్రఫీ, థమన్ మ్యూజిక్, రఘు కులకర్ణి ఆర్ట్, సహా అందరూఎంతో స్పోర్ట్ చేశారు. స్చిన్ జోషిగారు ఎక్సలెంట్గా నటించారు. మంచి థ్రిల్లర్ మూవీ. అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. సినిమాను సెప్టెంబర్ 8న విడుదల చేస్తున్నాం" అన్నారు.

సి.కళ్యాణ్ మాట్లాడుతూ – "డిఫరెంట్ కాన్సెప్ట్తో వస్తోన్న సినిమా ఇది. టైటిల్ చాలా ఆసక్తిగా ఉంది. దర్శకుడు సత్య సినిమాను ఎంతో ఇంటెలిజెంట్ స్క్రీన్ప్లేతో తెర్కెక్కించాడు. తెలుగు, తమిళంలో సినిమా సెప్టెంబర్ 8న సినిమా విడుదలవుతుంది. సెప్టెంబర్2న సినిమా ప్రీ రిలీజ్ వేడుక్ను నిర్వహిస్తాం. టీం అందరికీ ఆల్ ది బెస్ట్" అన్నారు.

స్చిన్ జోషి మాట్లాడుతూ – "మంచి థ్రిల్లర్ మూవీ. నా రోల్లో పాజిటివ్ యాంగిల్, నెగెటివ్ యాంగిల్ రెండూ ఉన్నాయి. ఛాలెంజింగ్ క్యారెక్టర్. యూనిక్ స్క్రీన్ప్లేతో సాగుతుంది. సినిమాలో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. లవ్, యాక్షన్, స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్లో సాగే మూవీ. ప్రేక్షకులు నా నుండి ఏదైతే ఆశించి వస్తారో ఆ ఎలిమెంట్స్ అన్ని సినిమాలో ఉంటాయి. సెప్టెంబర్ 8న సినిమా విడుదలవుతుంది" అన్నారు.



జయజానకి నాయక సక్సెస్

'అల్లుడు శీను' ఫేమ్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా గ్లామర్ స్టార్ రకుల్ ప్రీత్సింగ్ హీరోయిన్గా ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో యువ నిర్మాత మిర్యాల రవీందర్రెడ్డి నిర్మించిన లవ్, ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం 'జయ జానకి నాయక'. ఈ చిత్రం ఇటీవల రిలీజై యునానిమస్ హిట్ టాక్తో అన్ని సెంటర్స్లో విజయదుం దుభి మ్రోగిస్తోంది. ఆల్ కమర్షియల్ ఎలిమెంట్స్తో ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా రూపొందించి ఇది బోయపాటి మార్క్ సినిమా అని మరొక్కసారి జయ జానకి నాయకతో ప్రూవ్ చేసుకున్నారు. సరికొత్త పాయింట్తో అన్ని ఎమోషన్స్ని, సెంటిమెంట్ని పం డించి ఈ చిత్రం ద్వారా మంచి మెస్సేజ్ని అందించారు దర్శకుడు బోయపాటి శ్రీను. పెర్ఫార్మెన్స్, డ్యాన్స్, యాక్షన్ సీన్స్లలో తన దైన నటనను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందుతున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఈ చిత్రం ఘన విజయంతో స్టార్ హీరోగా ఎదిగారు. ఈ చిత్రం యునానిమస్ హిట్ అయిన నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్మీట్ని ఏర్పాటు చేసింది. ఆగస్ట్ 2[illegible] హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్లో జరిగిన ఈ కార్యక్ర మానికి హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, హీరోయిన్ రకుల్ ప్రీత్సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రవీం దర్ రెడ్డి, నటులు నందు, ప్రభు, శివన్నారాయణ, శ్రావణ్, నటి రూప, కళా దర్శకుడు సాగి సురేష్, డిస్ట్రిబ్యూటర్ హరి తదితరులు పాల్గొన్నారు.

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ – "ఈ సినిమాని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా నా థాంక్స్. నా లైఫ్ ఛేంజింగ్ ఫిల్మ్ ఇచ్చిన బోయపాటి శ్రీనుగారికి నా కృతజ్ఞతలు. నన్ను చాలా సపోర్ట్ చేసి నాకు ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చారు. సినిమా మొదలు పెట్టినప్పుడు ఇది ప్రతి గుండెను తాకే సినిమా అవుతుందని చాలా కాన్ఫిడెన్స్తో సినిమా తీశాం. ఇప్పుడు అలాగే ప్రేక్షకులు ప్రతి ఒక్కరూ గుండెల్లో ఈ సినిమా పెట్టుకుని చూస్తున్నారు. మా టీమ్ని, కథని నమ్మి మిర్యాల రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని చాలా భారీగా నిర్మించారు.



మణిపూర్ మాజీ సీఎం, తొలి పార్లమెంట్ ఎంపీ కైషింగ్ కన్నుమూత

ఇంఫాల్ : రాజకీయ కురువృద్ధుడు, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి రిషాంగ్ కైషింగ్ బుధవారం ఉదయం కన్ను మూశారు. ఆయన వయసు 96 సంవత్స రాలు. సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 1972లో మణిపూర్ పూర్తి స్థాయి రాష్ట్రం గా ఏర్పడిన తరువాత రాష్ట్ర రాజకీయాల్లోకి కైషింగ్ ప్రవేశించారు. ఆపై జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పుంగ్యార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఆయన 2002 వరకూ 7 సార్లు విజయం సాధించారు. 1975లో రాష్ట్ర మంత్రి గా, ఆపై 1980లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. స్వతంత్ర భారతా వనిలో 1952లో ఏర్పడిన తొలి పార్లమెంటులో ఆయన సభ్యుడు కూడా. కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధిక కాలం రాజ్యసభలో కనిపించిన వ్యక్తి కూడా ఆయనే కావడం గమనార్హం. మణిపూర్ సీఎం పదవిని తన రాజకీయ వారసు లకు అప్పగించిన త రువాత 2002లో పెద్దల సభకు ఎన్నికైన ఆయన ఆపై 2008లో మరోసారి రాజ్య సభ ఎంపీగా ఎన్నికై 2014 వరకూ సేవలు అందిం చారు. 1920 అక్టోబర్ 25న జన్మించిన కైషింగ్ తన జీవితం తొలినాళ్లలో ఉపాధ్యాయ వృత్తిలోనూ రాణించారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

ఉత్తరకొరియా చేతిలో రసాయన ఆయుధాలు

అమెరికాకు దడ పుట్టిస్తున్న సమితి నివేదిక

- ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కిన ట్రంప్
- అఫ్ఘాన్‌కు మరిన్ని బలగాలు
- సమీప భవిష్యత్తులో యుద్ధానికి ముగింపు కష్టమే
- ఉత్తర కొరియా తప్పకుండా అమెరికాపై అణు దాడి చేస్తుంది: నిఘా సంస్థల హెచ్చరికలు

న్యూయార్క్ : ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన 37 పేజీల నివేదిక అమెరికా గుండెల్లో గుబులు రేపుతోంది. ఇంతకీ ఈ నివేదికలో ఏముందంటే... ఉత్తర కొరియా రసాయన ఆయుధాలను తయారు చేసుకుంది. ఉత్తర కొరియా ఎగుమతులపై ఐక్యరాజ్య సమితి ఆంక్షలు విధించిన అనంతరం సిరియా నుంచి ఆ దేశం రెండు పడవల్లో రసాయన దాడులకు అవసరమైన సామాగ్రిని దిగుమతి చేసుకుందని ఐక్యరాజ్య సమితి ఆంతరంగిక భద్రతా మండలి తన నివేదికలో వెల్లడించింది. దానికి తగిన ఆధారాలను కూడా చూపుతోంది. సిరియా నుంచి ఈ రసాయనాలను ఉత్తర కొరియా మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో రప్పించుకుందని తెలిపింది. ఈ సంస్థ లావాదేవీలను 2009లోనే ఐక్య రాజ్య సమితి నిషేధించింది. 2013లో రష్యా, అమెరికా రసాయన ఆయుధాలను తయారు చేయకుండా చూడాలని సిరియాకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి. వాటిని ఉల్లంఘిస్తూ సిరియా రసాయన ఆయుధాలను తయారు చేసి ఐసిస్ తీవ్రవాదులపై ప్రయోగించగా, అవి సాధారణ ప్రజలపై ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. రసాయన ఆయుధాలు మానవాళికి ముప్పు కలిగిస్తాయని, అలాంటి ఆయుధాలను తయారు చేయవద్దని ఐక్యరాజ్య సమితి ప్రపంచ దేశాలకు పిలుపు ఇచ్చింది.

ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లతో అమెరికా చేస్తున్న యుద్ధం సమీప భవిష్యత్తులో అంతమయ్యేలా కనిపించడం లేదు. ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కి ఆ



దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆఫ్ఘనిస్తాన్‌కు మరిన్ని బలగాలు పంపాలని నిర్ణయించారు. ఇప్పటికే 8,400 బలగాలు ఆఫ్ఘాన్‌లో తాలిబన్లకు వ్యతిరేకంగా పోరాడుతుండగా అదనంగా 3,400 బలగాలను పంపాలని నిర్ణయించారు. కాంగ్రెస్ కూడా ఇందుకు అనుమతించింది. అమెరికా చరిత్రలో అత్యంత సుదీర్ఘ యుద్ధంగా చరిత్రకెక్కిన ఇది సమీప భవిష్యత్తులో అంతమయ్యే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదని నిపుణులు చెబుతున్నారు. అయితే, సుదీర్ఘ కాలం నుంచి తాలిబన్లపై యుద్ధం చేస్తున్నా ఇప్పటి వరకు వారిపై విజయం దక్కకపోవడం గమనార్హం. అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ ప్రారంభించిన ఈ యుద్ధాన్ని బరాక్ ఒబామా కూడా కొనసాగించారు. తాను ప్రారంభించిన యుద్ధాన్ని అతి త్వరలోనే ముగిస్తానని బుష్ ఇచ్చిన హామీ అమలు కాలేదు. 2010-11లో ఒబామా ఆఫ్ఘాన్‌కు మరిన్ని బలగాలు పంపి పటిష్ఠం చేశారు. ఆ సమయంలో ఆఫ్ఘనిస్తాన్‌లో ఏకంగా 98 వేల మంది అమెరికా సైనికులు మోహరించారు. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆఫ్ఘాన్‌లో తాలిబన్లతో యుద్ధం కోసం అమెరికా ఇప్పటి వరకు 800 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. కాగా, తాను అధికారంలోకి వస్తే ఆఫ్ఘనిస్తాన్‌లోని అమెరికా దళాలను వెనక్కి పిలిపిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. ఇప్పుడు అందుకు విరుద్ధంగా మరిన్ని బలగాలను అక్కడికి పంపిస్తుండడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉత్తర కొరియాది మేకపోతు గాంభీర్యం కాదని, దాని గాండ్రింపులు ప్రమా దకరమైనవని అమెరికా ఇంటలిజెన్స్ అధికారులు ఆ దేశానికి నివేదిక సమర్పిం చారు. అమెరికాను దారుణంగా దెబ్బ తీస్తామని ఉత్తర కొరియా ఊరికే అనడం లేదని చెబుతున్న అమెరికా ఇంటలిజెన్స్ అధికారులు దానికి సంబంధించి పలు సాక్ష్యాలను చూపిస్తున్నారు. ఉత్తర కొరియా మొట్టమొదటి సారి 1984లో న్యూక్లియర్ క్షిపణి ప్రయోగం ప్రారంభించిందని, అప్పట్లో దాని పరిధి, ప్రభా వం కూడా చాలా తక్కువని అమెరికా నిఘా విభాగం తెలిపింది. 1990లో రెండో సారి న్యూక్లియర్ క్షిపణి ప్రయోగించిన ఉత్తర కొరియా ఈ సారి దాని పరిధి, ప్రభావాన్ని పెంచిందని తెలిపింది. దీంతో తాము న్యూక్లియర్ దాడుల్లో ఎవరినైనా తలవంచేలా చేయగలమనే ధీమా ఉత్తర కొరియాకు వచ్చిందని చెప్పి ంది. తరువాత సుదీర్ఘ కాలం న్యూక్లియర్ ఆయుధ ప్రయోగాలకు విరామం ఇచ్చిన ఉత్తర కొరియా 2017 జూలైలో మరోసారి అణు క్షిపణి ప్రయోగాలను మొదలు పెట్టింది. ఈసారి సరికొత్త టెక్నాలజీ సాయంతో ఈ పరీక్షలు నిర్వహిం చిందని తెలిపింది. దీంతో కాలిఫోర్నియాను బూడిద చేయగల న్యూక్లియర్ టెక్నాలజీని సొంతం చేసుకుందని వారు తెలిపారు. న్యూక్లియర్ ప్రయోగాలకు రాకెట్ ఇంజన్లను అమర్చడం ద్వారా వారి లక్ష్య ఛేదన దూరం పెరిగిందని వారు వెల్లడించారు. అయితే, అమెరికాపై అణు దాడికి దిగడం అంటే ఉత్తర కొరియా ఆత్మహత్యకు పాల్పడడం వంటిదని అమెరికా నిఘా విభాగం అభిప్రాయపడిం ది. అయితే, ఒకేసారి అమెరికాలోని పట్టణాలన్నింటినీ నాశనం చేయవచ్చని కిమ్ జాంగ్ ఉన్ పగటి కలలు కంటున్నారని అమెరికా నిఘా విభాగం తెలిపింది.

ఉత్కళ్ రైలు ప్రమాదం

ప్రమాదానికి కారణమైన రైలు సిబ్బంది ఎలా మాట్లాడుకున్నారంటే..?

నిర్లక్ష్యాన్ని కళ్లకు కట్టిన ఆడియో టేప్



న్యూఢిల్లీ : ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి మానవ తప్పిదమే కారణమని తేలిపోగా ఇప్పుడో ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. గేట్‌మ్యాన్, అతడి స్నేహితుడి మధ్య హిందీలో జరిగిన ఈ సంభాషణ ఇప్పుడు వెలుగులోకి వచ్చి షికార్లు చేస్తోంది. దాని ప్రకారం, వారిద్దరు ఏం మాట్లాడుకున్నారంటే...

గేట్‌మ్యాన్: ఇక్కడికో జేఈ పోస్టింగ్‌పై వచ్చాడు. అతడి మాట ఎవ్వరూ వినడం లేదు. 30 నిమిషాలు మాత్రమే పనిచేసి క్వార్టర్స్‌కు వెళ్లిపోయాడు. కీమ్యాన్ గేటు వరకు వెళ్లి వెనక్కి వచ్చాడు. పెట్రోలింగ్ పరిస్థితి ఇలా ఏడ్చింది. వారిని ప్రశ్నించేవాడు ఒక్కడు కూడా లేడు.

ఉద్యోగి: ఏం జరిగింది?

గేట్‌మ్యాన్: పట్టాలపై వెల్డింగ్ వర్క్ జరుగుతోంది. అయితే, ఆ ట్రాక్‌ను బ్లాక్ చేయడానికి మాత్రం ఒప్పుకోవడం లేదు. జేఈ మాత్రం వర్క్ ప్రారంభించాడు. ట్రాక్ మీద కొంత భాగాన్ని కట్ చేసి పక్కన పెట్టారు. అది తిరిగి వెల్డింగ్ చేయడానికి ముందే రైలు వచ్చేసింది. నేనైతే గేట్ మూసేశాను. అప్పటికే ఉత్కళ్ రైలు వచ్చేసింది. ట్రాక్ మాత్రం లేదు. అందుకే రైలు పట్టాలు తప్పింది.

ఉద్యోగి: అంటే ట్రాక్‌ను పక్కన పెట్టారా?

గేట్‌మ్యాన్: లేదు.. కొంత భాగాన్ని తీశారు. తరువాత దానిని అమర్చినా వెల్డింగ్ చేయలేదు.

సిబ్బంది: ఆహా..

గేట్‌మ్యాన్: ట్రాక్‌పై నుంచి నాలుగు కోచ్‌లు ముందుకు వెళ్లాయి. వర్క్ జరుగుతున్నా ఆ విషయాన్ని తెలిపే బోర్డు కానీ, స్టాప్ సిగ్నల్ కానీ ట్రాక్‌పై పెట్టలేదు.

గేట్‌మ్యాన్: వెల్డింగ్ మెషీన్ ట్రాక్ మధ్యలోనే ఉండిపోయింది.

అయితే, విచిత్రంగా మరో ఆడియో క్లిప్ కూడా చక్కర్లు కొడుతోంది. అందులో...

ఉద్యోగి 1: సర్.. వారు ట్రాక్‌ను 20 నిమిషాల పాటు బ్లాక్ చేయాలని అడుగుతున్నారు.

ఉద్యోగి 2: ఏ బ్లాక్?

ఉద్యోగి 1: వారు గ్లూ జాయింట్ గురించి మాట్లాడుకుంటున్నారు. చాలా ట్రైన్లు వచ్చే అవకాశం ఉండడంతో అదెలా సాధ్యమని అడిగా?

ఉద్యోగి 1: నువ్వు చెప్పే ట్రైన్ ఎక్కడికి చేరుకుంది?

ఉద్యోది 3: అది ఇప్పటికే కాంట్ స్టేషన్ దాటింది. సిటీ స్టేషన్‌లో ఆగింది.

ఉద్యోగి 1: సర్, నేను వారికి 15 నిమిషాలు బ్లాక్ చేయమని చెప్పనా?

ఉద్యోగి 2: లేదు, బ్లాక్ చేసేందుకు నేను ఒప్పుకోను. అక్కడ అంత సమయం లేదు.

'రాక్ స్టార్ బాబా' రేప్ కేసులో రేపు తీర్పు

పంజాబ్, హర్యానాలో రెడ్ అలెర్ట్



చండీగఢ్ : 'రాక్ స్టార్ బాబా'గా పేరొందిన గుర్మీత్ రామ్ రహీం సింగ్ రేప్ ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. 2002లో హర్యానాలోని సిర్సా శివార్లలో ఉన్నడేరా ప్రధాన కార్యాలయంలో తమపై గుర్మీత్ సింగ్ అత్యాచారానికి పాల్పడ్డాడని ఇద్దరు మహిళా సాధ్వీలు ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లోనే పెను దుమారం రేగింది. అయితే 2007లో ఈ కేసుకు సంబంధించి సీబీఐ న్యాయస్థానం విచా రణ చేపట్టి, బాధిత సాధ్వీల నుంచి వాఙ్మూలం సేకరించింది. తనపై వచ్చిన ఆరోపణలను గుర్మీత్ రామ్ రహీం సింగ్ ఖండించారు. ఈ కేసులో సీబీఐ కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెల్లడించనుంది. ఈ నేపథ్యంలో రాక్ స్టార్ బాబాకు మద్దతుగా భారీ ఎత్తున ఆయన మద్దతు దారులు పంచకులకు చేరుకుంటు న్నారు. వారిని నిరోధించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పంచ కులలోని ఆశ్రమానికి భారీ సంఖ్యలో వారు చేరడం పంజాబ్, హర్యానా రాష్ట్రా ల పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే పంచకులలోని బాబా ఆశ్రమానికి 30 వేల మంది మద్దతుదారులు చేరుకు న్నారని, దీంతో తీర్పు నేపథ్యంలో ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. దీంతో రెండు రాష్ట్రాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. గుర్మీత్ మద్దతుదారులు ప్రశాంతంగా ఉండాలని, చట్టానికి కట్టుబడి ఉండాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పిలుపు ఇచ్చారు.

ఈజీ మనీ కోసం తెగించిన ప్రేమ జంట

వినూత్న రీతిలో దొంగతనాలు

న్యూఢిల్లీ : ఈజీ మనీ కోసం ఓ ప్రేమ జంట దొంగతనాలకు పాల్పడుతున్న తీరు వెరైటీగా ఉంది. ఢిల్లీలోని ఇందర్ పురి ప్రాంతానికి చెందిన అంజలి రాజ్‌పుత్ ఓ బ్యూటీషియన్. ఆమెకు ఏడాది క్రితం సుమిత్ అనే వ్యక్తితో పరిచయమైంది. వారి పరిచయం క్రమంగా ప్రేమగా మారింది. బంగారు నగలు తయారు చేసే సంస్థలో సుమిత్ పని చేస్తుంటాడు. కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సుమిత్ దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఇందుకు, అంజలి కూడా తన ప్రియుడికి సాయం చేసింది. ఎలా అంటే.. వృత్తి రీత్యా బ్యూటీషియన్ అయిన అంజలి మేకప్ వేస్తానంటూ ఇంటింటికీ వెళ్లేది. మేకప్ వేయించుకునేందుకు ఎవరైనా ఇష్టపడితే ఆ సమాచారాన్ని సుజిత్‌కు చెప్పేది. వారి ముఖాలకు ఫేషియల్ చేసి కళ్లు మూయాలని, మంచి ఫలితాలు రావాలంటే కదలకుండా అలానే ఉండాలని వారికి చెబుతుండేది. దీంతో, బ్యూటీషియన్ చెప్పిన విషయాలను వారు తు.చ. తప్పకుండా పాటించేవారు. అయితే, వాళ్లు కళ్లు మూసుకుని కూర్చున్న తరువాతే అసలు కథ మొదలయ్యేది. ఆ ఇంటిలోకి సుజిత్ రావడం, విలువైన వస్తువులను సైలెంట్‌గా పట్టుకుపోవడం చేసేవాడు. ఆ తరువాత సదరు వ్యక్తికి వేసిన మేకప్‌ను అంజలి తీసివేసేది. ఇలాంటి వరుస సంఘటనలకు సంబంధించి బాధితుల ఫిర్యాదులు అందడంతో పోలీసులు దర్యాప్తు చేయగా ఈ విషయం బయటపడినట్టు వెస్ట్



ఢిల్లీ డిప్యూటీ పోలీస్ కమిషనర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. నిందితులు ఇప్పటి వరకూ రూ. 24 వేల నగదు, రూ. 1.5 లక్షలు విలువ చేసే నగలను ఎత్తుకువెళ్లినట్టు తమ విచారణలో తెలిసిందని చెప్పారు. ఇంటిలో ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రేమ జంట దొంగతనాలకు పాల్పడేదని చెప్పారు.

ట్రిపుల్ తలాక్‌ను నిషేధించిన 9 దేశాలు ఇవే...

న్యూఢిల్లీ : దేశంలో ట్రిపుల్ తలాక్ పద్ధతిని సుప్రీం కోర్టు రద్దు చేసిన నేపథ్యంలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. అసలు ప్రపంచంలోని 19 దేశాల్లో ఇప్పటికే ట్రిపుల్ తలాక్ నిషేధించారని రికార్డులు చెబుతున్నాయి. అందులో ముస్లిం మెజారిటీ దేశాలైన ఇండొనేషియా, పాకిస్తాన్, ఈజిప్ట్, బంగ్లాదేశ్, టర్కీ, ఇరాన్ వంటి దేశాలతో పాటు ట్యునీషియా, అల్జీరియా, శ్రీలంక దేశాలు కూడా ఉన్నాయి. ఆయా దేశాల్లో విడాకులు ఇచ్చే విధానంలోకి వెళితే...

1) ఇండొనేషియా: దాదాపు 90 శాతం ముస్లిం జనాభా ఉన్న ఇండొనేషియాలో విడాకులను తలాక్ ద్వారా తీసుకోవడం కుదరదు. ఇండొనేషియా వివాహ నిబంధనల్లోని ఆర్టికల్ 19 ప్రకారం- విడాకులు కోరుకునే వ్యక్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత న్యాయస్థానం విచారించి విడాకులు మంజూరు చేస్తుంది.

2) పాకిస్తాన్: దాదాపు 96 శాతం ముస్లిం జనాభా ఉన్న పాకిస్తాన్ 1961లోనే ట్రిపుల్ తలాక్‌ను నిషేధించింది. భార్యకు విడాకులు ఇవ్వాలనుకునే వ్యక్తి ముందుగా న్యాయ మండలి చైర్మన్ తో పాటు తన భార్యకు కూడా లీగల్ నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత 90 రోజుల సమయం ఉంటుంది. ఈలోగా కౌన్సెలింగ్ నిర్వహించి కలిపే ప్రయత్నమూ చేస్తారు.

3) ఈజిప్ట్: తలాక్ విధానానికి సవరణలు చేసిన తొలి దేశం ఈజిప్ట్. 1929లోనే ఈ దేశంలో దీనికి సవరణలు చేశారు. తలాక్‌కు, తలాక్‌కు మధ్య 90 రోజుల వ్యవధి ఉండాలన్న నియమం పెట్టుకున్నారు. ఒకే విడతలో మూడు సార్లు తలాక్ చెప్పినా దానిని మొదటి విడత కిందే పరిగణిస్తారు.

4) బంగ్లాదేశ్: దాదాపు 89 శాతం ముస్లిం జనాభా కలిగిన బంగ్లాదేశ్‌లో ట్రిపుల్ తలాక్ చెల్లదు.

5) టర్కీ: దాదాపు 99 శాతం ముస్లిం జనాభా కలిగిన టర్కీ 1926లోనే స్విస్ పౌర స్మృతిని అంగీకరించింది. కుటుంబ, వ్యక్తిగత వ్యవహారాల్లో మత చట్టాల



ప్రమేయాన్ని ఇది నిషేధిస్తుంది. దాని ప్రకారం ట్రిపుల్ తలాక్ విధానమూ రద్దయిపోయింది.

6) ఇరాన్: ట్రిపుల్ తలాక్ విధానానికి దాదాపు 87 శాతం ముస్లిం జనాభా ఉన్న ఇరాన్‌లో 1992లోనే సవరణలు చేశారు.

7) ట్యునీషియా: భర్త ఏకపక్షంగా తలాక్ చెప్పడం ఈ దేశంలో కుదరదు. మత పెద్దలు, న్యాయమూర్తులకు కారణం చెప్పాల్సి ఉంటుంది. రాజీకి కొంత గడువు ఇచ్చిన తరువాత కోర్టు మాత్రమే విడాకులు మంజూరు చేస్తుంది. 1956లో ఇలాంటి సవరణలు చేశారు.

8) అల్జీరియా: ఇక్కడ తలాక్ చెప్పడం కుదరదు. కోర్టు మాత్రమే విడాకులు మంజూరు చేస్తుంది.. అదీ రాజీ యత్నాలు చేసిన తరువాతే! రాజీకి మూడు నెలల సమయం ఇస్తారు.

9) శ్రీలంక: ఈ దేశంలో చేసిన సవరణల ప్రకారం... భర్త ముందుగా బంధువులు, స్థానికుల సమక్షంలో ఖాజీకి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆ జంట కలిసి ఉండేలా వారంతా ప్రయత్నిస్తారు. అది కుదరని పక్షంలో 30 రోజుల తరువాత విడాకులు ఇచ్చేందుకు అవకాశం ఇస్తారు. ఖాజీ, ఇద్దరు సాక్షుల సమక్షంలో ఈ ప్రక్రియను చేపడతారు. కాగా, సౌదీ అరేబియాలో అయితే భర్త మనసులో మూడు సార్లు తలాక్ అని అనుకున్నా సరే ఆ భర్తను వీడాల్సిందే.

ముస్లిం సంప్రదాయంలో విడాకులు నాలుగు రకాలు అవేమిటంటే...

ట్రపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు బుధవారం వెలువరించిన తీర్పు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో అసలు ముస్లిం సంప్రదాయంలో విడాకులు ఎన్ని రకాలుగా తీసుకోవచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. ఇందులో ముస్లిం సంప్రదాయంలో నాలుగు రకాల విడాకుల విధానం అమలులో ఉండగా, ఎక్కువ మంది పురుషులు తమకు ఇష్టమైన, అనువైన ట్రిపుల్ తలాక్ వైపు మొగ్గు చూపుతుండడం విశేషం. వాటి వివరాల్లోకి వెళితే...

1) ట్రిపుల్ తలాక్: భార్యకు విడాకులు ఇవ్వాలనుకున్న భర్త భార్యతో తలాక్ అంటూ మూడు సార్లు చెప్పడం. ఇదే ఎక్కువ వినియోగంలో ఉంది.

2) ఖులా: ఇది భార్యాభర్తలు ఇద్దరూ పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నప్పుడు అనుసరించే విధానం. ఈ విధానంలో ఇద్దరూ ఒక అంగీకారానికి రావాల్సి ఉంటుంది.

3) ఫస్ఖ్ ఈ నిఖా: వివాహాన్ని రద్దు చేసుకునే కార్యక్రమం. భార్యతో వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించే కార్యక్రమం.

4) తఫ్వీద్ అల్ తలాక్: ఈ విధానంలో భర్త తనకు వద్దని, భర్త నుంచి విడిపోతున్నానంటూ భార్య స్వయంగా కోరుకునే విడాకులు విధానం. ఈ నాలుగు విడాకుల విధానాలు ముస్లిం సంప్రదాయంలో ఉన్నాయి.

మేకిన్ ఇండియా: 234 నేవీ హెలికాప్టర్ల కోసం ప్రపంచ వేట: విలువ 5 బిలియన్ డాలర్లు



న్యూఢిల్లీ : మేకిన్ ఇండియాలో భాగంగా 123 నేవీ హెలికాప్టర్ల తయారీ కోసం ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా వేట ప్రారంభించింది. యాంటీ సబ్ మెరైన్ వార్ సామర్థ్యం ఉన్న నేవల్ మల్టీరోల్‌హెలికాప్టర్ల (ఎన్ఎంఆర్‌హెచ్)ను దేశీయంగా తయారు చేయాలని భావిస్తున్న ప్రభుత్వం ఇందు కోసం ముందుకు వచ్చే వారితో వ్యూహాత్మక భాగస్వామ్యం (ఎస్పీ) కుదుర్చుకునేందుకు సిద్ధమైంది. మొత్తం 123 ఎన్ఎంఆర్‌హెచ్‌లలో నౌకల డెక్‌లపై నుంచి ఆపరేషన్స్‌లో పాల్గొనే 111 నేవల్ లైట్ యుటిలిటీ చాపర్లు (ఎన్‌యుహెచ్)లు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ 5 బిలియన్ డాలర్లు. దేశీయంగా రక్షణ ఉత్పత్తుల రంగాన్ని మరింత పటిష్ఠం చేయడమే వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రూ. 70 వేల కోట్లతో ఆరు స్టెల్త్ జలాంతర్గాముల కోసం ఆరు దేశాలతో ఒప్పందం కుదుర్చుకుంది. కాగా, నేవీలో జీవిత కాలం ముగుస్తున్న సింగిల్ ఇంజన్ చేతక్ హెలికాప్టర్ల స్థానంలో సరికొత్త ఎన్‌యుహెచ్ హెలికాప్టర్లను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. అందులో భాగంగానే దేశీయంగా తయారు చేసే కంపెనీల కోసం ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా వేట ప్రారంభించింది. కాగా, వచ్చే పది పదిహేనేళ్లలో వివిధ రకాల సామర్థ్యం కలిగిన 1200 హెలికాప్టర్లను సమకూర్చుకోవాలని నేవీ లక్ష్యంగా పెట్టుకుంది.

200 మంది మిలిటెంట్లను హతమార్చిన రష్యా సిరియాలో బాంబుల మోత



డమాస్కస్ : సిరియాలోని డిర్ ఎల్ జోర్ పట్టణం బాంబుల మోతతో దద్దరిల్లింది. మోసూల్, అల్ రక్కా నగరాలను అమెరికా, రష్యా సాయంతో సంకీర్ణ సేనలు స్వాధీనం చేసుకున్నాయి. దీంతో ఉగ్రవాదులు డిర్ ఎల్‌జోర్ పట్టణానికి చేరుకున్నారు. ఆ పట్టణంలో భారీ ఎత్తున ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం అందుకున్న రష్యా వైమానిక దళం విరుచుకుపడింది. గురి చూసి లక్ష్యాలను ఛేదించింది. ఈ మెరుపు దాడిలో సుమారు 200 మంది ఉగ్రవాదులు హతమయ్యారని రష్యా ప్రకటించింది. సిరియా సేనలకు సహకారంగా డిర్ ఎల్‌జోర్ పట్టణంలో ఐసిస్ ఉగ్రవాదుల స్థావరాలను విచ్ఛిన్నం చేసి, వారిని మట్టుబెట్టినట్లు తెలిపింది. ఈ నెలలో ఇప్పటి వరకు తమ బలగాలు సిరియాలో 800 మంది ఐసిస్ ఉగ్రవాదులను మట్టుబెట్టాయని రష్యా తెలిపింది. దీంతో అంతర్యుద్ధం జరుగుతున్న ప్రాంతానికి ఉగ్రవాదులు వెళ్లకుండా అడ్డుకున్నామని రష్యా తెలిపింది.

మరో బాంబు పేల్చిన పోలీస్ అధికారి రూప



బెంగళూరు : బెంగళూరులోని పరప్పణ అగ్రహారం జైలులో రాజభోగాలు అనుభవిస్తున్న శశికళకు ముచ్చెమటలు పట్టిస్తున్న పోలీస్ అధికారి రూప మరో విషయాన్ని బయట పెట్టారు. శశికళ జైలు నుంచి హోసూరు ఎమ్మెల్యే నివాసానికి వెళుతున్నారని తెలిపారు. అంతే కాకుండా, ఇందుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని ఏసీబీకి నివేదిక ఇచ్చారు. తాను చెప్పే విషయాన్ని ధ్రువీకరించుకోవడానికి జైలులోని 1, 2 గేట్ల మధ్య అమర్చిన సీసీ కెమెరాలను పరిశీలించవచ్చని సూచించారు. జైలులో శశికళకు అందుతున్న సౌకర్యాల గురించి రూప కొన్ని నెలల క్రితం సంచలన విషయాలను బయటపెట్టిన విషయం తెలిసిందే. అధికారులకు శశికళ రూ. 2 కోట్లు లంచం ఇచ్చారని కూడా చెప్పారు. ఇందుకు సాక్ష్యంగా వీడియోను కూడా బయటపెట్టారు. ఫలితంగా ఆమెను జైళ్ల శాఖ డీఐజీ పదవి నుంచి ట్రాఫిక్ కమిషనర్‌గా బదలీ చేశారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఆధార్ తప్పనిసరి ఆదేశాలు జారీ చేసిన ఎన్ఐఓఎస్



న్యూఢిల్లీ : ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ఒకరికి బదులుగా మరొకరు హాజరయ్యే అవకాశం లేకుండా ఉండేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆధార్ కార్డ్ తప్పనిసరి చేస్తూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ లెర్నింగ్ (ఎన్ఐఓఎస్) ఆదేశాలు జారీ చేసింది. మానవ వనరుల మంత్రిత్వశాఖ ఆమోదించిన తరువాత వచ్చే పరీక్షల నుంచి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఆధార్ తప్పనిసరి చేసినట్లు ఎన్ఐఓఎస్ అధికారి తెలిపారు. గత మార్చిలో జరిగిన ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ఒకరికి బదులు మరొకరు పరీక్షలు రాయడాన్ని పర్యవేక్షకులు గుర్తించినట్లు, అలాంటి అవకతవకలను తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. పరీక్ష కేంద్రాల్లో వేలిముద్ర మెషీన్లు ఉంటాయని, పరీక్షకు హాజరైన వారి వేలిముద్రలు, తమ ఆధార్ వేలిముద్రల డేటా బేస్‌తో సరిపోలితేనే లోపలికి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈసారి పరీక్షలకు సీసీ కెమెరా సౌకర్యాలు ఉన్న పాఠశాలలను మాత్రమే పరీక్ష కేంద్రాలుగా ఎంచుకున్నట్లు ఆయన చెప్పారు.

నవాజ్ షరీఫ్‌ను వెంటాడుతున్న కష్టాలు



ఇస్లామాబాద్ : అవినీతి ఆరోపణలతో ఇటీవలే పదవికి రాజీనామా చేసిన పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను కష్టాలు వెంటాడుతున్నాయి. ఆయన భార్య కుల్సుమ్ నవాజ్‌కు గొంతు సంబంధిత క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయింది. కుల్సుమ్ ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. ఆమెకు అక్కడే శస్త్ర చికిత్స నిర్వహిస్తారని సమాచారం. కుల్సుమ్‌కు వచ్చిన క్యాన్సర్ ఇంకా తొలి దశలోనే ఉందని, దీంతో, ఆమెకు క్యాన్సర్ నయం చేసే అవకాశం ఉందని పాక్ మీడియా తెలిపింది. మరో వైపు, షరీఫ్‌పై అనర్హత వేటు పడడంతో ఆయన స్థానంలో పోటీ చేసేందుకు కుల్సుమ్ నామినేషన్ దాఖలు చేశారు. వచ్చే నెలలో ఈ ఉప ఎన్నిక జరగనుంది.

ట్రిపుల్ తలాక్ రద్దు తీర్పుపై సుదర్శన్ పట్నాయక్ రూపుదిద్దిన సైకత శిల్పం



పూరీ : సైకత శిల్పాల నిర్మాణంలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్న కళాకారుడు సుదర్శన్ పట్నాయక్ తాజాగా రద్దైన ట్రిపుల్ తలాక్‌పై సైకత శిల్పాన్ని వేసి ఆకట్టుకున్నాడు. ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పుపై పూరీ బీచ్‌లో తాను వేసిన సైకత శిల్పం అంటూ ఆయన తన ట్విట్టర్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశాడు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని తెలిపాడు. ట్రపుల్ తలాక్‌పై చరిత్రాత్మక తీర్పు అని రాసి ఉన్న ఈ సైకత శిల్పంలో ముగ్గురు ముస్లిం మహిళలు ఉన్నారు. పై వైపున భారత న్యాయవ్యవస్థ చిహ్నాలు, త్రివర్ణాలు ఉన్నాయి.

నెటిజన్‌కు మిథాలీ చురకలు



హైదరాబాద్ : భారత మహిళల కెప్టెన్ మిథాలీ రాజ్ అటు మైదానంలో ఇటు బయటా ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి సమయాల్లోను సంయమనం కోల్పోదు. ఇక సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుందో అందరికి తెలిసిందే. మిథాలీ రాజ్ ఫోటోకు వెక్కిరింతగా ట్వీట్ చేసిన ఓ నెటిజన్‌కు ఈ లేడీ సింగం తనదైన శైలిలో చురకలంటించింది. బెంగళూరులో మిథాలీ ఓ క్రికెట్ అకాడమీని ప్రారంభించింది. ఈ సందర్భంగా సహచర క్రికెటర్లు మమతా మాబెన్, నూషిన్ అల్ ఖాదిర్, వేదా కృష్ణమూర్తితో కలిసి దిగిన ఓ ఫోటోను ట్విట్టర్‌లో షేర్ చేసింది. ఈ ట్వీట్‌కు అందరి నుంచి సానుకూల స్పందన రాగా ఒకరు మాత్రం.. చెమటతో ఎబ్బెట్టుగా కనబడుతున్నావు అని ఆ ఫోటోను ఎద్దేవా చేస్తూ కామెంట్ చేశాడు. ఇందుకు మిథాలీ నేను మైదానంలో చమటోడిస్తే కానీ ఈ స్థాయికి రాలేదు. దీనికి నేను సిగ్గు పడడంలేదు. ఈ అకాడమీ ప్రారంభించడానికి కూడా నేను గ్రౌండ్‌లోనే ఉన్నా అని ఆ నెటిజన్ వ్యాఖ్యల్ని తిప్పికొట్టింది. అంతే..ఇక అతడు మళ్లీ నోరు మెదపలేదు. మిథాలీ స్పందించిన తీరును ఆమె అభిమానులు, నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

క్రికెట్‌లోకి మరో కొత్త ఫార్మాట్



- రంగంలోకి దిగనున్న సెహ్వాగ్
- టీ10 కోసం బ్యాట్ పట్టనున్న వీరూ

న్యూఢిల్లీ : భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి బ్యాట్ పట్టనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కి వీడ్కోలు చెప్పిన సెహ్వాగ్ ఇప్పుడు బ్యాట్ పట్టడం ఏంటి అని అనుకుంటున్నారా!. మీరు చదివింది నిజమే. యూఏఈలో డిసెంబరు 21 నుంచి 24 మధ్య టీ10 లీగ్ జరగనుంది. ఈ టోర్నీ కోసం సెహ్వాగ్ బ్యాట్ పట్టనున్నాడు. ఇప్పటికే టీ20 క్రికెట్ అభిమానులను ఎంత ఉర్రూతలూగిస్తోందో అందరికీ తెలిసిందే. ఈ తరహాలోనే టీ10 ఫార్మాట్‌ను నిర్వహిస్తున్నారు. ఒక్కో మ్యాచ్ నిర్వహణకు సుమారు 90 నిమిషాల సమయం కేటాయిస్తామని నిర్వాహకులు తెలిపారు. దక్షిణ ఆసియా నుంచి మాజీ, ప్రస్తుత క్రికెటర్లతో పాటు సెలబ్రెటీలు ఈ టోర్నీకి హాజరుకానున్నట్లు వారు చెప్పారు. వీరేంద్ర సెహ్వాగ్, షాహిద్ అఫ్రిది, క్రిస్‌గేల్, కుమార సంగక్కర తదితరులు ఈ టోర్నీలో బరిలో దిగనున్నారు. పంజాబీస్, మరాఠాస్, బంగ్లాస్, లంకన్స్, సింధీస్, కేరళిటీస్, పఖ్తూన్స్‌గా జట్ల పేర్లను ప్రకటించారు. పఖ్తూన్స్ జట్టుకి అఫ్రిది నాయకత్వం వహించనున్నాడు. యూఏఈలోని షార్జా క్రికెట్ మైదానంలో మ్యాచ్‌లను నిర్వహించనున్నారు.

అవార్డు బాధ్యతను మరింత పెంచింది



న్యూఢిల్లీ : క్రీడా రంగంలో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకుగాను కేంద్ర ప్రభుత్వం క్రికెటర్ చతేశ్వర పుజారాకు అర్జున అవార్డు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డు ద్వారా నాకు గొప్ప గౌరవం దక్కింది. అంతేకాదు నా బాధ్యతను మరింత పెంచింది. కష్టపడేవారికి తగిన గౌరవం దక్కుతుందని మరోసారి రుజువైంది. మరింత కష్టపడుతూ భవిష్యత్తులో రాణించే దిశగా ఈ అవార్డు నాకు ప్రేరణ కలిగించింది అని పుజారా అన్నాడు. ఇటీవల భారత్–శ్రీలంక మధ్య జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో పుజారా 309 పరుగులు సాధించిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన మాట్లాడుతూ.. గత ఏడాదిరన్నగా టెస్టుల్లో నా ప్రదర్శన పట్ల సంతృప్తికరంగా ఉంది. భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలని అనుకుంటున్నాను. 2015లో శ్రీలంకలో ఆడిన అనుభవం ఇప్పుడు కలిసి వచ్చింది. ఈ సిరీస్‌కి ముందు దేశవాళీ క్రికెట్ ఆడాను. అది కూడా ఉపయోగపడింది. ప్రస్తుత భారత టెస్టు క్రికెట్ జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఎంతో పటిష్ఠంగా ఉంది అని తెలిపారు. ఇప్పటి వరకు 51 టెస్టులాడిన పుజారా 85 ఇన్నింగ్స్‌ల్లో 4,107 పరుగులు సాధించాడు. ఇందులో 13 శతకాలు, 15 అర్ధశతకాలు ఉన్నాయి.

ఆరంభం కోసం లంక
ఆధిక్యంలో కోసం భారత్

- నేడే రెండో వన్డే మ్యాచ్
- మధ్యాహ్నం 2.30కి ప్రారంభం



పల్లెకెలె : భారత్–శ్రీలంక రెండో వన్డేకు ఇక్కడి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. ఇప్పటికే తీవ్రంగా శ్రమిస్తున్న ఇరుజట్లు మంగళవారం కూడా చాలా సేపు ప్రాక్టీస్‌లో పాల్గొన్నాయి. ప్రధానంగా తొలి మ్యాచ్‌లో చిత్తుగా ఓటమి పాలైన భారత్‌పై విజయం సాధించి గెలుపు తలుపు తెరవాలని శ్రీలంక భావిస్తుంది. మూడు మ్యాచ్‌ల టెస్టు సీరిస్‌తో పాటు వన్డే సీరిస్‌లోలో భాగంగా జరిగిన తొలి వన్డేలోనూ శ్రీలంకకు ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో సొంతగడ్డపై సొంత వాతావరణంలో ఒక్క మ్యాచ్ కూడా గెలువలేకపోవడం ఆ జట్టును తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తుండడంతో పాటు ఆ దేశ క్రికెట్ దిగ్గజాల నుంచి, మాటీ ఆటగాళ్ల నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. అయితే కనీసం నేడు ఇక్కడ జరుగనున్న రెండో వన్డేలోనైనా విజయం సాధించి ఖాతా తెరవాలని భావిస్తుంది. ఇక శ్రీలంక పర్యటన ప్రారంభమైనప్పటి నుంచి ఓటమే ఎరుగని జట్టుగా... మూడు మ్యాచ్‌ల టెస్టు సీరిస్‌ను 3–0తో కైవసం చేసుకొని శ్రీలంకను వైట్‌వాష్ చేసిన భారత్ వన్డే సీరిస్‌లోనూ తొలి మ్యాచ్‌ని 9 వికెట్ల తేడాతో విజయం సాధించి సూపర్ ఫామ్‌లో నిలిచిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో ఐదు మ్యాచ్‌ల వన్డే సీరిస్‌లోలో భాగంగా... నేడు జరుగనున్న రెండోవన్డేలో కూడా విజయం సాధించి ఆధిక్యాన్ని సంతరించుకోవాలని కోహ్లి సేన భావిస్తోంది.

భారత జట్టులో గట్టి పోటీ

ప్రస్తుతం టీమిండియాలో ఆటగాళ్ల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్ ఓ హింట్ కూడా ఇచ్చాడు. జట్టులో స్థానం నిలుపుకోవాలంటే... ఎప్పుడూ నిలకడగా ఆడుతూ ఉండాలి. లేదంటే... మన స్థానాన్ని వేరకరితో భర్తీ చేసేస్తారు. అని పేర్కొన్నాడు. సూపర్ ఫామ్‌లో భారత్ : కొన్ని నెలల ముందు వరకు భారత జట్టు ఓపెనర్ల ప్రదర్శన కోసం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానంగా ఓపెనర్‌గా ఉండే... శిఖర్ ధావన్ పరిస్థితి కొంచెం డోలాయమానంగా ఉండేది. ఐతే అతను ఛాంపియన్స్ ట్రోఫీలో అదరగొట్టాడు. తాజాగా లంకతో టెస్టు సీరిస్‌లో రెచ్చిపోయి ఆడాడు. వన్డే సిరీస్ తొలి మ్యాచ్‌లోనూ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు గత ఏడాది కాలంలో కీలక ఆటగాడిగా ఎదిగిన కేఎల్ రాహుల్‌ను కూడా పక్కన పెట్టలేని పరిస్థితి. మధ్యలో ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొన్న అతను.. లంకతో రెండో టెస్టుకు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఫామ్ చాటుకున్నాడు. దీంతో రోహిత్, ధావన్, కేఎల్ రాహుల్.. ముగ్గురి మధ్య రెండు ఓపెనింగ్ స్థానాలకు పోటీ నెలకొనడంతో పాత జోడీనే కొనసాగించి రాహుల్‌ను నాలుగో స్థానానికి మార్చాల్సిన పరిస్థితి తలెత్తింది. నిజానికి రహానె సైతం ఓపెనింగ్ స్థానానికి పోటీదారే. అతను ఇన్నింగ్స్ ఆరంభించగలడు, మిడిలార్డర్లోనూ ఆడగలడు. ఐతే బ్యాటింగ్‌లో ఆశించినంత దూకుడు లేకపోవడం వల్ల రహానె తప్పక తుది జట్టులో ఉండాల్సిన ఆటగాడు కాలేకపోతున్నాడు. ఇక మనీష్ పాండేలో టెక్నిక్, దూకుడు రెండూ ఉన్నప్పటికీ అతడింకా పూర్తిగా నిలకడ అందుకోలేదు. ఐతే అతడికి చాలినన్ని అవకాశాలు ఇవ్వలేదన్న సంగతీ వాస్తవమే. రహానె, పాండే కాచుకుని ఉన్న నేపథ్యంలో ధావన్, రోహిత్, రాహుల్‌లలో ఎవరు విఫలమైనా వారి స్థానాలు ప్రమాదంలో పడతాయి.

అగ్రస్థానంలో హారిక



హైదరాబాద్ : అబుదాబి ఓపెన్ చెస్ అంతర్జాతీయ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక మహిళల విభాగంలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. యూఏఈలోని అబుదాబిలో మంగళవారం ముగిసిన ఈ టోర్నీలో హారిక మొత్తం 5.5 పాయింట్లు స్కోరు చేసింది. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో హారిక 43 ఎత్తుల్లో డేవిడ్ ఎగెల్‌స్టన్ (ఇంగ్లాండ్)పై విజయం సాధించింది. ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో వెనుకబడ్డ హారిక 29వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ టోర్నీలో హారిక నాలుగు గేముల్లో గెలిచి, మూడు గేమ్‌లను డ్రా చేసుకొని, మరో రెండు గేముల్లో ఓడిపోయింది. ఓపెన్ విభాగంలో అమీన్ బాసిమ్ (ఈజిప్ట్) 7.5 పాయింట్లతో విజేతగా నిలువగా... నైజెల్ షార్ట్ (ఇంగ్లాండ్ 7 పాయింట్లు) రెండో స్థానంలో, ఆర్యన్ చోప్రా (భారత్ 6.5 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచారు.

యూఎస్ ఓపెన్‌కు అజరెంకా దూరం



పారిస్ : ప్రపంచ మాజీ నంబర్‌వన్, రెండుసార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ విజేత విక్టోరియా అజరెంకా సోమవారం మొదలయ్యే యూఎస్ ఓపెన్‌కు దూరం కానుంది. గతేడాది డిసెంబర్‌లో అజరెంకాకు బాబు జన్మించగా.. తాజాగా ఈ శిశువు సంరక్షణ విషయంలో తనకు ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ మధ్య వివాదం నడుస్తోంది. దీంతో కొన్ని న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకునే నేపథ్యంలో యూఎస్ ఓపెన్‌లో ఆడటం లేదని 28 ఏళ్ల ఈ బెలారస్ టెన్నిస్ స్టార్ ట్విట్టర్‌లో పేర్కొంది.

భయమే శ్రీలంకను ఓడిస్తోంది

శ్రీలంక మాజీ దిగ్గజం మహేళ జయవర్ధనే



దంబుల్లా : ఓడిపోతామేమోననే భయంతో బరిలోకి దిగుతుండడంతోనే... శ్రీలంక క్రికెట్ జట్టు వరుస వైఫల్యాలకు కారణమని ఆ దేశ మాజీ క్రికెటర్ మహేల జయవర్ధనే అన్నారు. టీమిండియాతో టెస్టుల్లో వైట్‌వాష్‌కు ముందే వన్డే సీరిస్‌లో పసికూన జింబాబ్వే చేతిలో లంకేయులు 2–3 తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. దంబుల్లా వన్డేలో భారీ స్కోరు చేసేలా కనిపించిన ఆతిథ్య బృందం 216 స్కోరు వద్దే కుప్పకూలింది. జట్టు ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది. ఓటమి భయం పెరిగింది. ఆటగాళ్లు ఆత్మస్థైర్యంతో కనిపించడం లేదు. మధ్యలోనే చాప చుట్టేస్తున్నారు. త్వరగా దీనికి పరిష్కారం కనుక్కోవాలి.టెస్టు సిరీస్ ప్రదర్శన పట్ల వారంతా నిరాశలో ఉన్నారు. నంబర్ వన్ జట్టుతో తమను తాము నిరూపించుకోవడం లంక ఆటగాళ్లకు సవాలే అని జయవర్ధనే అన్నారు.

కోహ్లి.. పాండ్యా బాగా ఆడుతున్నారు

టీమిండియా సారథి విరాట్‌కోహ్లిని జయవర్ధనే ప్రశంసించారు. కోహ్లి చురుగ్గా, దూకుడుగా ఉంటాడు. ఆటను చక్కగా ఆరంభిస్తాడు. ఎక్కువగా సొంత మైదానంలో ఆడినా అవీ గెలిచాడు. మైదానంలో, బయటా కుర్రాళ్లకు చక్కగా నాయకత్వం వహిస్తున్నాడు. అందరూ బాధ్యతలు పంచుకొనేలా కేంద్రంగా నిలిచాడు. అందుకే జట్టులో బ్యాటింగ్, బౌలింగ్ స్థానాల కోసం పోటీ ఉంది. ఇక హార్దిక్ పాండ్యా ప్రతిభ అద్భుతం. అతడు 130–140 కిలోమీటర్ల వేగంతో బంతులు వేయడం సానుకూల అంశం. బ్యాటింగ్ నైపుణ్యం కూడా అంతే. సరైన సమయంలో భారీ షాట్లు ఆడగలడు. పాండ్యా జట్టుకు సమతూకం తెస్తున్నాడు అని జయవర్ధనే అభిప్రాయ పడ్డారు.

సోషల్ మీడియాలోనూ మనమే టాప్!

బీసీసీఐ ట్విటర్ ఖాతాకు 50 లక్షల మంది ఫ్యాన్స్



న్యూఢిల్లీ : ఐసీసీ సభ్యదేశాలు మొత్తంలో బీసీసీఐనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డుగా ఇప్పటికే గుర్తింపు పొందింది. అందుకే ఐసీసీలో భారత్ ఎంత చెప్పితే అంత అనే చందంగా వ్యవహారాలు కొనసాగుతాయి. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా... ఎ మార్పులు చేర్పులు చేయాలన్నా... బీసీసీఐ పాత్ర కీలకం. అదే క్రమంలో సోషల్ మీడియాలోనూ బీసీసీఐ ఎక్కువ మంది ఫ్యాన్స్ ఉన్న బోర్డుగా గుర్తింపు పొందింది. అన్ని క్రికెట్ సంఘాలతో పోలిస్తే బీసీసీఐ ట్విటర్ ఖాతాను అనుసరిస్తున్న వారి సంఖ్యే ఎక్కువ కావడం విశేషం. ఈ మధ్యే బీసీసీఐ 50 లక్షల మంది ఫాలోవర్స్‌ను దాటేసింది. మిగతా వాటితో పోలిస్తే భారత్ అందనత ఎత్తులో ఉంది.

ట్విటర్‌లో ఎక్కువ మంది అభిమానులున్న టాప్–10 బోర్డులు ఇవే


★ భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ) – 50 లక్షలు
★ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు – 15 లక్షలు
★ దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు – 8,64,000
★ క్రికెట్ ఆస్ట్రేలియా – 8,14,000
★ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు – 7,46,000
★ ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు – 6,97,000
★ శ్రీలంక క్రికెట్ బోర్డు – 5,40,000
★ న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు – 3,52,000
★ వెస్టిండీస్ క్రికెట్ బోర్డు – 2,27,000
★ జింబాబ్వే క్రికెట్ బోర్డు – 1,61,000





దంబుల్లా : ఆటకు సంబంధించిన కిట్లను అందించడంలో నైక్ సంస్థ జాప్యం చేస్తోందని ఇటీవల క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై మేనేజ్‌మెంట్‌కి ఫిర్యాదు చేయగా వారు బీసీసీఐకి సమాచారమిచ్చారు. ఇదిలా ఉండగా ఐదు వన్డేల సీరిస్‌లో భాగంగా రెండో వన్డే కోసం ఇప్పటికే టీమిండియా పల్లెకెలె చేరుకుంది. మంగళవారం నిర్వహించిన ప్రాక్టీస్ సోషన్‌లో ఆటగాళ్లు నైక్ అందించిన కొత్త కిట్లతో ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. ధోనీ, రోహిత్, రహానె, కేదార్ జాదవ్ మనీశ్ పాండే, కుల్దీప్ యాదవ్ కొత్త కిట్లతో ప్రాక్టీస్ చేశారు. కొత్త కిట్లపై ఆటగాళ్లు తమ అభిప్రాయాలు వెల్లడించిన అనంతరం వాటిని అధికారికంగా అందుబాటులోకి తీసుకువస్తాం అని నైక్ సిబ్బంది తెలిపారు. ఈ కొత్త కిట్లను ఆటగాళ్లు శ్రీలంకలో వన్డే సీరిస్‌తో పాటు సొంతగడ్డపై సెప్టెంబరు–అక్టోబరులో ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌లో ఉపయోగిస్తారని వారు చెప్పారు. కిట్లు సరిగ్గా అందడంలేదని ఆటగాళ్లు చేసిన ఆరోపణలపై స్పందించేందుకు నైక్ నిర్వాహకులు నిరాకరించారు. 2020 వరకు టీమిండియాకు కిట్లను అందించే విధంగా నైక్‌తో బీసీసీఐ 2015లో ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే.

లక్ష్యం ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకం



భార్యకు శిక్షణ ఇస్తున్న నర్సింగ్

న్యూఢిల్లీ : ఒలింపిక్స్‌లో పతకం కొట్టాలన్న తన కోరిక ఎలాగో తీరకుండా పోయింది. అయితే ఆ కోరికను తన భార్య సాధిస్తే చూడాలని తపిస్తున్నాడు భారత స్టార్ రెజ్లర్ నర్సింగ్ యాదవ్. రియో ఒలింపిక్స్‌కు ఎంపికై నాటకీయ పరిణామాల మధ్య కుస్తీ పోటీకి కొన్ని గంటల ముందు నాలుగేళ్ల నిషేధానికి గురైన విషయం తెలిసిందే. ఒలింపిక్స్‌లో దేశానికి పతకం తేలేకపోయినా ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తన భార్య శిల్పి పసిడి కైవసం చేసుకోవాలని ప్రత్యేకంగా తానే శిక్షకుడిగా మారి శిక్షణ ఇస్తున్నాడు.

ఆవేదనతో కుంగిపోయి...

ప్యారిస్‌లో జరుగుతున్న ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో శిల్పి షెరాన్ 63 కిలోల విభాగంలో పోటీ పడుతోంది. నిషేధం తర్వాత కుంగిపోయిన నర్సింగ్‌ను ఆమె ఈ ఏడాది మార్చిలో పెళ్లి చేసుకుంది. ఆత్మస్థైర్యం కోల్పోకుండా కాపాడింది. తిరిగి రెజ్లింగ్ మ్యాట్‌పైకి మెంటార్‌గా తీసుకొచ్చింది. అతడు అద్భుతమైన కుస్తీవీరుడు కావడంతో శాయ్ కూడా అభ్యంతరం చెప్పలేదు. అతడు నేర్పే మెలకువలతో శిల్పి మరింత మెరుగవుతుందని ఆశిస్తోంది. నర్సింగ్ అనుక్షణం ఆమెతోనే ఉంటూ ఆమె ఆటను మెరుగులు దిద్దుతున్నాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో శిల్పి పసిడి తేగలదని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. శిల్పి మంచి కుస్తీనారి. 2012 ప్రపంచ ఛాంపియన్‌సిప్‌లో ఐదో స్థానంలో నిలిచింది. 2016 దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణం గెలిచింది. భారత్‌లో తన విభాగంలో తనే అత్యుత్తమం. ప్యారిస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కచ్చితంగా పతకం తెస్తుంది. కొన్ని నెలలుగా మేం కష్టపడుతున్నాం. ఆమె దృష్టి మళ్లించొద్దనే నేను ప్యారిస్ వెళ్లడం లేదు అని నర్సింగ్ యాదవ్ అన్నాడు. తన వెన్నంటే ఉంటూ తనపై కుట్ర చేసేవారు ఉంటారని హెచ్చరిస్తున్నాడు.

కోహ్లి వ్యాఖ్యలపై తోషి ఆగ్రహం



- విషయం తెలుసుకోకుండా మాట్లాడడం తగదు
- పిల్లలను ఎలా చూసుకోవాలో మాకు తెలుసు

న్యూఢిల్లీ : రెండజుల క్రితం టీమిండియా సారథి విరాట్ కోహ్లి.. సరిగ్గా చదవడంలేదని ఓ చిన్నారిపై ఆమె తల్లి ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొట్టిన వీడియోను సోషల్‌మీడియా ద్వారా పంచుకున్న సంగతి తెలిసిందే. ఈ వీడియోను శిఖర్ ధావన్, యువరాజ్ సింగ్‌తో పాటు పలువురు క్రికెటర్లు సోషల్‌మీడియాలో షేర్ చేశారు. దీనిపై తాజాగా బాలీవుడ్ గాయకుడు తోషి సబ్రి స్పందిస్తూ.. కోహ్లి వ్యాఖ్యలను ఖండించాడు. కోహ్లి షేర్ చేసిన వీడియోకి తోషి ఎందుకు స్పందించాడని అనుకుంటున్నారా... ఆ వీడియోలో ఉన్న మూడేళ్ల చిన్నారి హయా.. తోషికి మేనకోడలట.

ఓ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తోషి మాట్లాడుతూ.. కోహ్లి, ధావన్‌కి మా గురించి తెలియదు. పిల్లల్ని ఎలా చూసుకోవాలో మాకు తెలుసు. చదువుకోమని హయాకి గట్టిగా చెప్పకపోతే చదువు పట్ల నిర్లక్ష్యం వహించి ఆడుకోవడానికి వెళ్లిపోతోంది. ఆమె స్వభావం అలాంటిది. అందుకే హయాపై అరవాల్సి వచ్చింది. తాను నర్సరీ చదువుతోంది. నంబర్లు నేర్చుకోమని వాళ్ల టీచర్ ఆమెకి హోమ్ వర్క్ ఇచ్చారు. హయా గురించి భర్తకు, సోదరుడికి చూపించేందుకే ఆమె తల్లి ఈ వీడియో తీసింది. సోషల్‌మీడియాలో ఈ వీడియో ఇంత వెరల్ అవుతుందని మేము అనుకోలేదు. ఈ వీడియో చూసి ఎవరన్నా అసహనం వ్యక్తం చేస్తే ఆ చిన్నారి తల్లే కదా ముందు బాధపడేది. ఒక్కో ఇంట్లో పిల్లలు ఒక్కోలా ప్రవర్తిస్తారు. ఒక్క వీడియో చూసి తల్లి ప్రేమను ఎలా అంచనా వేయగలరు. తల్లిదండ్రులు ఇంటిని, పిల్లల్ని చూసుకుంటూ రెండు రకాల బాధ్యతలు వహించాలి. ఇవి బ్యాలెన్స్ చేసుకునే క్రమంలో చిన్న చిన్న పొరపాట్లు చోటు చేసుకుంటాయి అని తోషి వివరణ ఇచ్చాడు.

హయా అంకెలు చదివేందుకు అయిష్టం వ్యక్తం చేస్తుంది. ఈ క్రమంలో ఆమె తల్లి చిన్నారిపై చేయి చేసుకుని దూషిస్తున్నట్లు ఉంటుంది వీడియోలో. ఈ వీడియోని సోషల్‌మీడియాలో పంచుకున్న క్రికెటర్లు.. పిల్లలను కొట్టొద్దు.. దూషించొద్దు. వారి పట్ల ఎంతో ఓర్పుగా వ్యవహరించాలి. వారికి బోధించే పద్ధతి ఇది కాదు. పిల్లలికి తల్లిదండ్రులపై ప్రేమ ఏర్పడాలి కానీ భయం కాదు అని పేర్కొన్న సంగతి తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·